RNI NO. APBIL/2013/50718
LGTV
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
# లోకల్ గైడ్
ఎడిటర్: చిలకమర్రి రంరెడ్డి
ద్విభాషా దినపత్రిక
www.localguidenews.com

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com
విలేకరులు కావలెను
సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.
ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి
8977761499/9110308094

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,247 | పేజీలు -12 | శుక్రవారం - 02 - అక్టోబర్ - 2026 | వెల రూ.2/-




## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34% రిజర్వేషన్లు కల్పించే జీవోల రద్దు

- ఏపీ స్థానిక ఎన్నికలపై హైకోర్టు కీలక తీర్పు.. 34% బీసీ రిజర్వేషన్లు రద్దు!
- మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించరాదని హైకోర్టు స్పష్టీకరణ
- ఆరు వారాల్లోగా ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని ప్రభుత్వానికి ఆదేశం
- వార్డుల పునర్విభజన, ఇతర అంశాలపై దాఖలైన పిటిషన్లను కొట్టివేసిన ధర్మాసనం

# విధ్వంసమైన తెలంగాణను వికాసం వైపు నడిపిస్తున్నాం

## చేనేత కార్మికులకు, చేతివృత్తులకు ఇది ప్రధాన కేంద్రం

- వస్త్ర పరిశ్రమకు సిరిసిల్ల అడ్డా
- అగ్గిపెట్టెలో చీరను మడతపెట్టే నైపుణ్యం ఇక్కడి నేత కార్మికుల ప్రత్యేకత
- "మనిషి నాగరికత వస్త్రంతో ప్రారంభమైంది
- ప్రమాదవశాత్తు కార్మికులు ఎవరైనా మరణిస్తే వారి కుటుంబాలను ఆదుకోవడానికి రూ. 5 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించే ప్రత్యేక విధానం అమలు చేస్తున్నాం





హైదరాబాద్: ఒకవైపు సంక్షేమ పథకాలు, మరోవైపు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ విధ్వంసమైన తెలంగాణను వికాసం వైపు నడిపిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజాపాలన -- ప్రగతి బాట కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి సిరిసిల్ల పట్టణంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు. సిరిసిల్ల నేతన్నల ప్రాశస్త్యాన్ని మిగతా 2 లో

## బీసీలకు అండగా నిలిచేది కూటమి ప్రభుత్వమే

- ★ రేపల్లె ప్రజావేదిక సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టత




- ★ ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ రేపే సుప్రీంకోర్టులో అప్పీలుకు వెళ్తున్నట్లు వెల్లడి
- ★ బాపట్ల జిల్లాలో సూర్యలంక బీచ్‌ను గోవా తరహాలో అంతర్జాతీయ పర్యాటక ల్యాండ్‌మార్క్‌గా అభివృద్ధి చేస్తామని ప్రకటన

బాపట్ల జిల్లా రేపల్లె: బీసీలకు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా అండగా నిలిచింది... నిలిచేది తామేనని ముఖ్యమమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. బీసీలకు చేయూతను అందించే విషయంలో ఎక్కడా రాజీ పడబోమని తేల్చి చెప్పారు. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు తీర్పును మిగతా 2 లో

## మమతా వర్గానికి సుప్రీంలో చుక్కెదురు...
## రూ.804 కోట్ల ఖాతాలపై పిటిషన్ కొట్టివేత

ఢిల్లీ: పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ వర్గానికి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. స్తంభింపజేసిన నాలుగు బ్యాంకు ఖాతాలను వినియోగించుకునేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం గురువారం తోసిపుచ్చింది. ఈ ఖాతాల్లో సుమారు మిగతా 2 లో




## ఆపరేషన్ త్రిశూల్' ప్రదర్శన స్టాల్‌ను పరిశీలించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

- జిల్లాలో గంజాయి కట్టడికి 661 ఈగిల్ క్లబ్‌ల ఏర్పాటు, 287 కిలోల గంజాయి సీజ్ చేసినట్లు వెల్లడించిన
- జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్
- మహిళలపై నేరాలు 22.55%, పోక్సో కేసులు 50%, హెల్మెట్
- నిబంధనలతో రోడ్డు ప్రమాద మరణాలు 12% మేర తగ్గింపు
- బాపట్ల పోలీస్ శాఖ చేపట్టిన వినూత్న చర్యలు, '

# లక్షలాది యువత ఆకాంక్షలకు ప్రతీక యూపీఎస్సీ

## యూపీఎస్సీ శతాబ్ది ఉత్సవాల్లో పాల్గొన్న ప్రధాని నరేంద్ర మోదీ

- స్మారక నాణెం, పోస్టల్ స్టాంప్‌ను ఆవిష్కరించిన ప్రధాని
- లక్షలాది మంది యువత ఆశయాలకు యూపీఎస్సీ ప్రతీక అని వ్యాఖ్య
- సర్దార్ పటేల్, నేతాజీ సుభాష్ చంద్రబోస్ సేవలను స్మరించుకున్న ప్రధాని
- భారత పైలట్ స్మిత్ ధైర్యాన్ని కొనియాడిన మోదీ



ఢిల్లీ: యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) వందేళ్ల ప్రస్థానం లక్షలాది మంది యువత ఆకాంక్షలకు, దేశ ప్రజల నమ్మకానికి ప్రతీక అని ప్రధాని నరేంద్ర మోదీ కొనియాడారు. గురువారం ఢిల్లీలోని భారత్ మండపంలో మిగతా 2 లో

# మా ఆస్తులు.. మీ ఆస్తులు.. విచారణకు సిద్ధమా?

## సీఎం రేవంత్‌కు కేటీఆర్ సవాల్!

- రేవంత్‌కు కేటీఆర్ బహిరంగ సవాల్
- రెండు కుటుంబాల ఆస్తులపై విచారణకు డిమాండ్
- సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని కోరిన కేటీఆర్
- తప్పు తేలితే శిక్షకు సిద్ధమన్న కేటీఆర్
- ప్రభుత్వ హామీలపై పోరాటం కొనసాగిస్తామన్న కేటీఆర్



హైదరాబాద్: తెలంగాణ రాజకీయాల్లో ఆస్తుల వ్యవహారం మరోసారి మిగతా 2 లో




## '9/11 తరహా విషాదాన్ని అడ్డుకున్న భారతీయుడు'.. కెప్టెన్ స్మిత్‌పై మోదీ ప్రశంసలు

- స్మిత్ అసాధారణమైన ధైర్యాన్ని ప్రదర్శించారని కితాబు
- ఇప్పటికే స్మిత్‌ను 'హీరో'గా అభివర్ణించిన మోదీ
- తీవ్ర విషాదాన్ని ఆపారంటూ నెతన్యాహూ సైతం ప్రశంసలు
- ప్రస్తుతం సౌదీలో చికిత్స పొందుతున్న స్మిత్
- ఆయన పరిస్థితి నిలకడగా ఉన్నట్లు అధికారుల వెల్లడి

# సీఎం రేవంత్ పాదయాత్రకు నీరాజనం

## పాదయాత్ర కాంగ్రెస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది



- భారీగా తరలివచ్చిన యువత
- సుమారు 3 కిలోమీటర్ల మేర 40 నిమిషాల పాటు కొనసాగిన పాదయాత్ర
- దారిపొడవునా స్థానిక మహిళలు, నేత కార్మికులు
- సీఎంకు మంగళహారతులు, బోనాలతో ఘన స్వాగతం

కరీంనగర్: ముఖ్యమంత్రి హోదాలో రేవంత్‌రెడ్డి తొలిసారిగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో అడుగుపెట్టారు. భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న సిరిసిల్ల నియోజకవర్గంలో మంత్రులతో మిగతా 2 లో

## బీఆర్ఎస్‌తో బీజేపీ పొత్తు పెట్టుకోబోదని స్పష్టం చేసిన కిషన్ రెడ్డి




- ఓటమి భయంతోనే కాంగ్రెస్ ఈసీపై దాడి చేస్తోందని ఆరోపణ
- హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా సీఎం రేవంత్ వ్యాఖ్యలు
- కాంగ్రెస్ దొంగ ఓట్లను చేర్పించే ప్రయత్నం చేస్తోందని విమర్శ
- బీఆర్ఎస్‌తో పొత్తు, ఖైరతాబాద్‌లో బీజేపీ పోటీపై కిషన్ రెడ్డి ఏమన్నారంటే?

హైదరాబాద్: ఖైరతాబాద్ లో బీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకునే ప్రసక్తే లేదని కేంద్ర మంత్రి, తెలంగాణ బీజేపీ నాయకుడు జి. కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ రాజకీయాల్లో ఈ పొత్తుపై జరుగుతున్న ఊహాగానాలకు ఆయన తెరదించారు. ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో గత ఎన్నికల్లో స్వల్ప తేడాతో ఓటమి పాలయ్యామని,

# సంపాదకీయం

## పుస్తకం 'ఉత్త' భూషణం

'తల్లీ నిన్ను దలంచి పుస్తకము చేతన్ బూనితిన్' అంటూ సరస్వతీ ప్రార్థనతో ఒక చాటుపద్యం ప్రారంభమవుతుంది. 'నువ్వు నా మనసులో నిలిచి, మంచి, అందమైన మాటల్ని ధారగా ఇష్టంగా నాతో పలికించ'మని ఆ పద్యకవి ఆమెను ప్రార్థిస్తాడు. 'జగత్తునే మోహపెట్టేదిగా, విప్పారిన కన్నులూ, పూర్ణచంద్రునివంటి ముఖమూ కలిగినదిగా' ఆమెను సంబోధిస్తాడు. మరో కోణంలో ఈ పద్యం పుస్తకమెలా ఉండాలో చెబుతోంది-- అది వాగ్ధారతోనే కాక, ఆ వాక్కులు మంచివిగానూ, అందంగానూ ఉండాలంటోంది. సరస్వతికి ఉపయోగించిన విశేషణాలను పుస్తకానికి కూడా అన్వయిస్తే, అది పాఠకజగత్తును మోహపెట్టేలా, వారి చూపుల్ని విశాలపరిచేలా, పూర్ణచంద్రుడిలా ఆహ్లాదం గొలిపేలా ఉండాలి. పుస్తకమెలా ఉండాలో చెప్పడమంటే, ఎలా ఉండకూడదో చెప్పడమే. పుస్తకాన్ని దేవతతో ముడిపెట్టడమంటేనే, దానికి పవిత్రతను ఆపాదించడం!. అందం, ఆహ్లాదం, పవిత్రతా వగైరాలనలా ఉంచితే, పుస్తకంపట్ల కనీసమైన భక్తి శ్రద్ధలను, బాధ్యతను చాటుకుంటున్నామా? తొలినాటి వాగ్రూపదశ దాటి, లేఖనంతో మొదలైన తాళపత్రాలు, భూర్జపత్రాలదశలోకీ కాగితం దశలోకీ అడుగుపెట్టి అక్కడి నుంచి తాజాగా ఆడియో పుస్తకాల రూపంలో మరోసారి వాగ్రూపానికి చేరుకున్న ఇన్ని వందల, వేల సంవత్సరాల వ్యవధిలో కూడా పుస్తకరచననూ, ప్రచురణనూ ఉన్నత ప్రమాణాలు కలిగిన ఒక వ్యవస్థగా మనం పూర్తిగా అభివృద్ధి చేసుకోగలిగామా? సినిమా వంటి నిన్నమొన్నటి జనమాధ్యమాలతో పోటీపడే స్థాయిలో పుస్తకాన్ని జనసామాన్యంలోకి తీసుకెళ్ళగలిగామా? కవులు, రచయితలకిచ్చే గుర్తింపును-- నటులకు, నాయకులకు ఇచ్చే గుర్తింపులో సగానికైనా పెంచగలిగామా? ఇప్పుడు మరింత ఎక్కువమందికి అందు బాటులోకి వచ్చిన పుస్తకం ద్వారా జ్ఞాన, విజ్ఞాన, సారస్వతవ్యాప్తిలో మరింత పురోగ మనాన్ని సాధించే బదులు తిరోగమనాన్ని చిత్తగించిన దాఖలాల సంగతేమిటి?! . సరస్వతిలానే ప్రకృతి కూడా తల్లే. ఆ తల్లి జీవపరిణామ క్రమంలో మనిషికి మెదడు నిచ్చింది; ఆ మెదడు జ్ఞాన, విజ్ఞాన, సారస్వతావిష్కారాల వైపు మనిషిని నడిపించింది; మెదడుకు సమాంతరంగా ప్రకృతి ప్రసాదించిన మాట ఆ జ్ఞాన, విజ్ఞానాదులను తోటి మనిషితో పంచుకునే సౌలభ్యమిచ్చింది. అప్పటినుంచీ జ్ఞాన, విజ్ఞానవ్యాప్తిలో మనిషి మడమ తిప్పింది లేదు. వాక్కునే జ్ఞానవాహిక చేసుకుని మాటలల్లి, వాటికి ఆటపాటలు జోడించి జనంలోకి తీసుకెళ్ళి భావి కావ్యేతిహాసాలకు బీజావాపం చేసిన చరిత్ర మనిషిది. ఆదికవి నన్నయ భట్టు తన ఆంధ్రమహాభారత కృతిభర్త రాజరాజనరేంద్రుని ఆస్థానాన్ని వర్ణిస్తూ-- అపార శబ్దశాస్త్రపారగులైన వైయాకరణులు, భారతరామాయణాద్యనేక పురాణ ప్రవీణులైన పౌరాణికులు, నవ్యావధానపరంపరా విశారదులైన మహాకవులు, సమస్తశాస్త్ర సాగర గరీయ ప్రతిభులైన తార్కికులు మొదలైన విద్వజ్జనులు ఆయనను పరివేష్టించి ఉన్నారంటారు. శ్రీనాథ మహాకవి విజయనగరంలో ప్రౌఢదేవరాయల ఆస్థాన పండితు డైన గౌడడిండిమ భట్టును శాస్త్రవాదంలో ఓడించి అతని కంచుఢక్కను పగులగొట్టించడం మరో ప్రసిద్ధ ఉదాహరణ. ఏ జ్ఞానరంగంలోనైనా అపశబ్దాలు, అపరిణతులు, అతర్కాలు, కుతర్కాలు చోటు చేసుకోకుండా అనాటి గురువులతోపాటు, పండితపరిషత్తులు అంకుశంలా పనిచేస్తూ జ్ఞానస్వచ్ఛతను పరిరక్షించడానికి ప్రయత్నించాయి. ఇప్పటి పుస్తక ప్రచురణ భాషలో చెప్పాలంటే 'పరిష్కర్త' పాత్రను నిర్వహించాయి. అటువంటిది, కాగితమూ, అచ్చుయంత్రమూ అందుబాటులోకి రావడంతో పుస్తకరూపం ధరించిన జ్ఞానం పండిత పరిషత్తు లనూ, రాజాస్థానాలను దాటి వందల సంవత్సరాల క్రితమే ప్రజాస్థానంలోకి అడుగు పెట్టినా, మనదేశంలో ఇప్పటికీ పుస్తకప్రచురణ ఉన్నత ప్రమాణాలు కలిగిన వ్యవస్థగా అభివృద్ధి చెందకపోవడాన్ని ఎలా అర్థం చేసుకోవాలి? పుస్తకమూ, పుస్తక రచనా ప్రజాస్వామికమవుతూ అన్ని వర్గాలకూ అందుబాటులోకి రావడం శుభపరిణామం మను కుంటే; 'పరిష్కర్త' రూపంలో అంకుశం లోపించి నాణ్యత అడుగంటడాన్ని ఎలా చూడాలి? దానితో పుస్తకాలు అనేకం అమ్ముడే స్థాయికి చేరుకుంటూ ఉనికినా వంటి పెట్టే స్థాయిలోనే ఉండిపోతున్నాయి. దాని ప్రభావం మంచి పుస్తకాలపైనా పడుతోంది. ఇప్పటికైనా మేలుకుని ప్రచురణ రంగాన్ని ఉన్నత ప్రమాణాలతో తీర్చిదిద్దుకోకపోతే హస్తభూషణం కావలసిన పుస్తకం 'ఉత్త' భూషణంగానే ఎప్పటికీ ఉండిపోతుంది.

## '9/11 తరహా విషాదాన్ని అడ్డుకున్న భారతీయుడు'..
## కెప్టెన్ స్మిత్‌పై మోదీ ప్రశంసలు

ఢిల్లీ: ఫ్లైదుబాయ్ విమానంలో పెను ప్రమాదాన్ని అడ్డుకున్న భారత పైలట్ కెప్టెన్ స్మిత్ మచ్చార్‌పై ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసలు కురిపించారు. తీవ్రంగా గాయపడినా సమయస్ఫూర్తి, ధైర్యంతో వ్యవహరించి 9/11 తరహా విషాదాన్ని అడ్డుకున్నారని కొనియాడారు. గురువారం ఢిల్లీలో జరిగిన యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ శతాబ్ది వేడుకల్లో మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. "కెప్టెన్ స్మిత్ అసాధారణమైన సహనం, సమయస్ఫూర్తి, ధైర్యాన్ని ప్రదర్శించారు. ఇజ్రాయెల్ ప్రధాని చెప్పినట్లు.. ఒక భారతీయుడు 9/11 తరహా విషాదాన్ని అడ్డుకున్నాడు" అని మోదీ పేర్కొన్నారు. అంతకుముందు కూడా స్మిత్‌ను 'హీరో'గా అభివర్ణించిన ప్రధాని.. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. దుబాయ్ నుంచి టెల్ అవీవ్‌కు బుధవారం బయలుదేరిన ఫ్లైదుబాయ్ ఎఫ్‌జెడ్1073 విమానంలో కాక్‌పిట్‌లో ఇద్దరు పైలట్ల మధ్య ఘర్షణ జరిగిన విషయం తెలిసిందే. ఇజ్రాయెల్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. స్మిత్ మచ్చార్‌పై దాడి చేసి కో-పైలట్ విమానాన్ని అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నించాడు. అదే సమయంలో విమానం ఒక్కసారిగా భారీగా కిందకు దిగొచ్చింది. దాదాపు 17,000 అడుగుల ఎత్తు ఒక్క నిమిషంలోనే కోల్పోయినట్లు ఫ్లైట్ ట్రాకింగ్ వివరాలు వెల్లడించాయి. తీవ్రంగా గాయపడిన స్మిత్ మచ్చార్ కాక్‌పిట్ తలుపు తెరిచేందుకు ప్రయత్నించడంతో ప్రయాణికులు, సిబ్బంది లోపలికి వెళ్లగలిగారు. అనంతరం దాడికి పాల్పడిన కో-పైలట్‌ను అదుపులోకి తీసుకున్నారు. విమానాన్ని సౌదీ అరేబియాలోని తబూక్‌కు మళ్లించి సురక్షితంగా ల్యాండ్ చేశారు. విమానంలో 174 మంది ఉన్నారు. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ కూడా స్మిత్ ధైర్యాన్ని ప్రశంసించారు. ఆయన చర్యల వల్ల ప్రపంచవ్యాప్తంగా తీవ్ర విషాదానికి దారితీసే ప్రమాదం తప్పిందని పేర్కొన్నారు. స్మిత్ ప్రస్తుతం సౌదీ అరేబియాలో చికిత్స పొందుతున్నారు. ఆయన పరిస్థితి నిలకడగా ఉన్నట్లు భారత అధికారులు తెలిపారు.

## సీఎం రేవంత్ పాదయాత్రకు నీరాజనం

కరీంనగర్: ముఖ్యమంత్రి హోదాలో రేవంత్‌రెడ్డి తొలిసారిగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో అడుగుపెట్టారు. భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న సిరిసిల్ల నియోజకవర్గంలో మంత్రులతో కలిసి సీఎం నేతృత్వంలో నిర్వహించిన పాదయాత్ర కాంగ్రెస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. అంబేద్కర్ చౌక్ నుంచి బహిరంగ సభాస్థలి వరకు సుమారు 3 కిలోమీటర్ల మేర 40 నిమిషాల పాటు కొనసాగిన పాదయాత్రకు కాంగ్రెస్ కార్యకర్తలు, యువత భారీగా తరలివచ్చారు. దారిపొడవునా స్థానిక మహిళలు, నేత కార్మికులు సీఎంకు మంగళహారతులు, బోనాలతో ఘన స్వాగతం పలికారు. ఎత్తయిన భవనాలు ఎక్కి ముఖ్యమంత్రి వైపు చేతులు ఊపుతూ సంబరపడ్డారు. ర్యాలీలో యువకులు భారీగా పాల్గొన్నారు. సీఎంతో ఫొటోలు దిగడానికి పోటీపడ్డారు. కాంగ్రెస్ శ్రేణుల నినాదాలతో సిరిసిల్ల వీధులు మార్మోగాయి. రేవంత్‌రెడ్డి ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. దారిలో కొంతమంది మహిళలు వినతిపత్రాలతో నిలబడగా.. సీఎం వారి వద్దకు వెళ్లి తీసుకున్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాదయాత్రలో ఆద్యంతం ఉత్సాహంగా కనిపించారు. డ్యాన్స్ చేస్తూ.. యువతను ఉత్సాహపరుస్తూ ముందుకు సాగారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు పాదయాత్రలో పాల్గొన్నారు.

రాజన్న సిరిసిల్ల జిల్లావ్యాప్తంగా రూ.345.78 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలకు సీఎం శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. పెద్దూరులో రూ.5 కోట్లతో నిర్మించిన ఇందిరా మహిళా శక్తి భవనాన్ని ప్రారంభించారు. రూ.15.25 కోట్లతో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవో కార్యాలయాలు, తంగళ్లపల్లి, వీర్నపల్లి, రుద్రంగి, వేములవాడ మండలాల రెవెన్యూ కార్యాలయాల నిర్మాణానికి శ్రీకారం. సిరిసిల్ల పట్టణం, కోనరావుపేట మండల కేంద్రంలో రూ.16.13 కోట్లతో నిర్మించనున్న తెలంగాణ పబ్లిక్ స్కూళ్లకు శంకుస్థాపన.

సిరిసిల్లలో రూ.200 కోట్లతో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల, రాజన్న ఆలయంలో ఫేజ్-1లో రూ.99.4 కోట్లతో చేపట్టబోయే అభివృద్ధి పనులకు శ్రీకారం. రుద్రంగిలో 10 వేల టన్నుల సామర్థ్యంతో రూ.10 కోట్లతో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ నిర్మించనున్న గోదాం, సిరిసిల్లలో చేనేత, జౌళిశాఖ ఆధ్వర్యంలో నేత బజారు పనులకు శంకుస్థాపన. వేములవాడలో మహిళా పోలీస్‌స్టేషన్, వేములవాడ, సిరిసిల్లలో రెండు ట్రాఫిక్ ఠాణాలకు శంకుస్థాపన.

## ప్రజలు ఇచ్చిన అధికారాన్ని బాధ్యతగా
## తీసుకుని పనిచేస్తున్నాం: సీఎం చంద్రబాబు

రేపల్లె: పేదలకు న్యాయం చేయాలనే బాధ్యతతో పనిచేస్తున్నామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ప్రతి నెలా నాలుగు సార్లు ప్రజల ముందుకు వస్తున్నామని చెప్పారు. ఒకటో తేదీన పింఛన్ల పంపిణీ, 9న మీ భూమి-మీ హక్కు, ప్రతి మూడో శనివారం స్వచ్ఛాంధ్ర, నాలుగో శనివారం సంజీవని కార్యక్రమాల్లో పాల్గొంటున్నట్లు సీఎం తెలిపారు. గత 28 నెలలుగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో పాల్గొంటున్నట్లు వివరించారు. బాపట్ల జిల్లా రేపల్లెలో నిర్వహించిన పింఛన్ల పంపిణీలో సీఎం పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన ప్రజావేదికలో ఆయన మాట్లాడారు. "చీఫ్ మినిస్టర్ అంటే కామన్ మ్యాన్ అని నేను విశ్వసిస్తున్నా. ప్రజల కష్టాలు, సమస్యలు తెలుసుకుంటూ పనిచేస్తున్నా. గత పాలకులు సృష్టించిన భూ వివాదాలను పరిష్కరిస్తూ ముందుకు వెళ్తున్నాం. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని బాధ్యతగా తీసుకుని నిత్యం ప్రజా సేవకులుగా పనిచేస్తున్నాం. గడచిన రెండేళ్లుగా ప్రతి వ్యక్తికి, ప్రతి కుటుంబానికి సాధికారిత తీసుకువస్తున్నాం. రాష్ట్రంలో ఆ మార్పు స్పష్టంగా కనిపిస్తోంది. ఎన్నికల్లో ప్రజలు కొట్టిన దెబ్బకు గొడ్డలి పార్టీ నేతలు అలిగి అసెంబ్లీకి కూడా రాకుండా ముఖం చాటేస్తున్నారు. గత పాలకులు అన్ని వ్యవస్థల్నీ భ్రష్టు పట్టించారు. రాష్ట్రంలో విధ్వంసం సృష్టించారు. సంకల్పంతో ఒక్కో మెట్టూ ఎక్కుతూ ఒక్కో ఇటుకా పేరుస్తూ రాష్ట్ర పునర్నిర్మాణం చేస్తున్నాం. ఆర్థిక సవాళ్లు అధిగమించి సంక్షేమం అందిస్తున్నాం. పెన్షన్లకే ఇప్పటి వరకు రూ.76 వేల కోట్లు ఖర్చు చేశాం. వెంటిలేటర్ పై ఉన్న ఆర్థిక వ్యవస్థకు కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఆక్సిజన్ ఇచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తున్నాం. కేంద్రంలో, రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కారు ఉంది. బుల్లెట్ స్పీడ్‌తో సుపరిపాలన అందిస్తున్నాం. పేదరికాన్ని ఆర్థిక కోణంలో కాకుండా మానవీయ కోణంలో ఆలోచించి ప్రజల జీవన ప్రమాణాలు పెంచాలని చూస్తున్నాం. సంక్షేమంతో పాటు పీ4 కార్యక్రమం ద్వారా అట్టడుగున ఉన్న వారికి చేయూత అందించేలా చర్యలు చేపట్టాం. బంగారు కుటుంబాలను ఎంపిక చేసి వారి జీవన ప్రమాణాలను పెంచేలా చర్యలు తీసుకున్నాం." అని చంద్రబాబు అన్నారు.

# బీసీలకు అండగా నిలిచేది కూటమి ప్రభుత్వమే

బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో అప్పీలుకు వెళ్లనున్నట్లు తెలిపారు. బీసీలకు రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా అండగా నిలవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. బాపట్ల జిల్లా రేపల్లెలో పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ప్రజావేదికలో సీఎం ప్రసంగించారు. నాడు బీసీలకు రాజకీయంగా ఎన్టీఆర్ గుర్తింపు తెచ్చారని.. తాను వారికి అండగా నిలబడి ప్రోత్సహించానని సీఎం అన్నారు. 1995లో స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు తెచ్చామని ముఖ్యమంత్రి వెల్లడించారు. గొడ్డలి పార్టీ అధికారంలోకి వచ్చాక రిజర్వేషన్లను 24 శాతానికి కుదించిందన్నారు. తద్వారా 16,800 మంది పదవీ అవకాశాలు కోల్పోయారని ముఖ్యమంత్రి అన్నారు. దీనిపై సీఎం మాట్లాడుతూ.." ఇప్పుడు మళ్లీ మేం అధికారంలోకి వచ్చాక బీసీలకు 34 శాతం రిజర్వేషన్ కల్పిస్తే గొడ్డలి పార్టీ కోర్టుకు వెళ్లింది. హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేసింది. 50 శాతం కంటే రిజర్వేషన్లు పెరగకూడదని కోర్టులో వాదించారు. కోర్టు ఆ జీవోలను కొట్టేసింది. దీనిపై రేపే ఈ సుప్రీం కోర్టులో అప్పీలుకు వెళ్తున్నాం. వెనుకబడిన వర్గాలను ఆర్థికంగా, సామాజికంగా రాజకీయంగా పైకి తీసుకురావటమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది. ఒక్క టీచర్ ఉద్యోగం కూడా ఇవ్వని వ్యక్తులు.. మేం మెగా డీఎస్సీ తో ఉద్యోగాలు ఇస్తే ఆరోపణలు చేస్తున్నారు. 350 కేసులు కోర్టుల్లో వేసి నియామక ప్రక్రియను అడ్డుకునే ప్రయత్నం చేశారు. వెనుకబడిన వర్గాలపై ద్వేషంతో కోర్టులకు వెళ్లి అడ్డంకులు సృష్టించే రిజర్వేషన్లు రాకుండా అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఏది ఏమైనా బీసీలను రాజకీయంగా అండగా నిలబడే బాధ్యతను మేం తీసుకుంటాం. ఈ ప్రాంతంలో బీసీ బిడ్డ అనగాని భగవంతరావు చక్కగా పనిచేశారు. ఇప్పుడు మంత్రిగా అనగాని సత్యప్రసాద్ ప్రజల కోసం పనిచేస్తున్నారు. బీసీలుగా నాయకులు రాజకీయంగా ఎదిగే అవకాశాలు కల్పించేది కూటమి ప్రభుత్వమే." అని ముఖ్యమంత్రి అన్నారు.

**జీవన ప్రమాణాలు పెంచటమే లక్ష్యం**

"గడచిన 28 నెలలుగా ప్రతీ నెలా మొదటి తేదీన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కార్యక్రమంలో పాల్గొంటున్నాను. చీఫ్ మినిస్టర్ అంటే కామన్ మ్యాన్ అని నేను విశ్వసిస్తున్నాను. ప్రజల కష్టాలు, సమస్యలు తెలుసుకుంటూ పనిచేస్తున్నాను. పేదలకు న్యాయం చేయాలన్న బాధ్యతతో మేం పనిచేస్తున్నాం. ప్రతినెలా నాలుగు మార్లు ప్రజల ముందుకు వస్తున్నాం. ప్రతీ నెలా 1 తేదీన పేదలకు ఆర్థిక భద్రత కల్పించే పెన్షన్ల కార్యక్రమం, 9 తేదీన మీ భూమి- మీహక్కు కార్యక్రమంలో పాల్గొంటున్నాం. గత పాలకులు సృష్టించిన భూ వివాదాలను పరిష్కరిస్తూ ముందుకు వెళ్తున్నాం. ఇక ప్రతిమూడో శనివారం పర్యావరణాన్ని కాపాడే స్వచ్ఛాంధ్ర కార్యక్రమానికి , 4వ శనివారం సంజీవని కార్యక్రమానికి హాజరవుతున్నాను. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని బాధ్యతగా తీసుకుని నిత్యం ప్రజా సేవకులుగా పనిచేస్తున్నాం. గడచిన రెండేళ్లుగా ప్రతీ వ్యక్తికి, ప్రతీ కుటుంబానికి సాధికారిత తీసుకువస్తున్నాం. రాష్ట్రంలో ఆ మార్పు స్పష్టంగా కనిపిస్తోంది. గొడ్డలి పార్టీ నేతలు ప్రజలు కొట్టిన దెబ్బకు అలిగి అసెంబ్లీకి కూడా రాకుండా ముఖం చాటేస్తున్నారు. గత పాలకులు అన్ని వ్యవస్థల్నీ భ్రష్టు పట్టించారు. రాష్ట్రాన్ని విధ్వంసం సృష్టించారు. కష్టంతో సంకల్పంతో ఒక్కో మెట్టూ ఎక్కుతూ ఒక్కో ఇటుకా పేరుస్తూ రాష్ట్ర పునర్నిర్మాణం చేస్న్?న్నాం. ఆర్థిక సవాళ్లు అధిగమించి సంక్షేమం అందిస్తున్నాం. పెన్షన్లకే ఇప్పటికి రూ.76 వేల కోట్లు ఖర్చు చేశాం. వెంటిలేటర్ పై ఉన్న ఆర్థిక వ్యవస్థను కేంద్ర సహకారంతో ఆక్సిజన్ ఇచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తున్నాం. కేంద్రంలో, రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కారు, బుల్లెట్ స్పీడ్ తో సుపరిపాలన అందిస్తున్నాం. పేదరికాన్ని ఆర్థిక కోణంలో కాదు మానవీయ కోణంలో ఆలోచించి జీవన ప్రమాణాలు పెంచడానికి చూస్తున్నాం. సంక్షేమంతో పాటు పీ4 కార్యక్రమం ద్వారా అట్టడుగున 20 స్థాయి మందికి చేయూత అందించేలా చర్యలు చేపట్టాం. బంగారు కుటుంబాలను ఎంపిక చేసి వారి జీవన ప్రమాణాలు పెంచేలా చర్యలు తీసుకున్నాం." అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**పర్యాటక ల్యాండ్ మార్క్‌గా సూర్యలంక**

"వచ్చే మూడేళ్లలో రూ.35 వేల కోట్లతో 36 ప్రాజెక్టులు పూర్తి చేస్తాం. అభివృద్ధితో పాటు పర్యావరణాన్ని కూడా మనం కాపాడుకోవాల్సి ఉంది. అన్ని ప్రాంతాల్లోనూ మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలి. రాయలసీమ ప్రాంతాన్ని గ్లోబల్ హార్టీ కల్చర్ హబ్ గా మారుస్తున్నాం. రూ.1 లక్ష కోట్లతో ప్రకాశం జిల్లాతో కలిపి 10 జిల్లాలను గ్లోబల్ హార్టీ కల్చర్ హబ్ గా అభివృద్ధి చేస్తాం. ఉద్యాన పంటలతో పాటు లాజిస్టిక్స్ , పర్యాటకం ఇలా అన్ని రంగాల్లో పెట్టుబడులు వస్తాయి.బాపట్లలోని సూర్యలంక బీచ్ దీనిని గోవా తరహాలో అభివృద్ధి చేస్తాం. పర్యాటకుల్ని ఆకర్షించేలా దీనిని తీర్చిదిద్దాలని ప్రణాళికలు చేస్తున్నాం. ఆ పర్యాటకుల్ని ఆకర్షించటం ద్వారా సూర్యలంక దేశ చిత్రపటంలో ఓ ల్యాండ్ మార్క్ గా మారాలి. వాన్ పిక్ ప్రాంతాన్ని గొడ్డలి పార్టీ అధినేత సర్వనాశనం చేశారు. అభివృద్ధే రాకుండా పోయింది. ఇష్టానుసారం అవినీతి చేసి సీబీఐ, ఈడీ కేసుల్లో ఇరుక్కున్నాడు. వాన్ పిక్ ద్వారా అద్భుతమైన పారిశ్రామిక టౌన్ షిప్ తయారు కావాల్సిన ప్రాంతాన్ని నాశనం చేశారు. ప్రజలకు జవాబుదారీ పరిపాలన ఇవ్వాలన్నదే మా ప్రభుత్వ లక్ష్యం. ప్రభుత్వ ఉద్యోగులకు నైపుణ్యాలు కల్పించి మెరుగైన పౌరసేవలు అందించేలా చర్యలు చేపడుతున్నాం. ఐగాట్- మిషన్ కర్మయోగి కార్యక్రమం ద్వారా కేంద్ర ప్రభుత్వం ఈ నైపుణ్యాలను పెంచుతోంది. మన ఉద్యోగులు 2.2 కోట్ల కోర్సులు చేసి దేశంలోనే ఏపిని అగ్రస్థానంలో నిలిపారు. ఎన్టీఆర్ జిల్లాకు చెందిన ఓ ఉపాధ్యాయురాలు 4 వేల పైచికులు కోర్సులు చేసి నైపుణ్యాలు సాధించింది. ఇప్పుడు తన విద్యార్థులకు ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా విద్యను అందించేందుకు ఆ నైపుణ్యాలు ఆమెకు ఉపయోగ పడుతున్నాయి. వ్యక్తిగతంగా మనం కూడా మనమన రోజువారీ కార్యక్రమాలను మరింత మెరుగ్గా నిర్వహించుకోవాలంటే నైపుణ్యాలు పెంచుకోవాలి. సామాజిక మాధ్యమాల్లో రీల్స్ చూడటం కాకుండా నైపుణ్యాలు పెంచుకునే అంశంపై సమయం కేటాయించాలని కోరుతున్నాను." అని సీఎం సూచించారు.

**అభివృద్ధి అంశంలో రాజీలేదు**

"గత పాలకులు పట్టాదారు పాస్ పుస్తకాలు, సర్వేరాళ్లపై బొమ్మలు వేసుకోడానికి రూ.800 కోట్లు ఖర్చు పెట్టారు. రీసర్వే 2.0 ద్వారా భూవివాదాలు పరిష్కరించి రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేస్తున్నాం. శెట్టిపల్లి, కంగుమంది, అమలాపురం తదితర ప్రాంతాల్లో దశాబ్దాలుగా ఉన్న భూసమస్యల్ని పరిష్కరించాం. బ్లాక్ చెయిన్ టెక్నాలజీ ద్వారా రెవెన్యూ రికార్డులను భద్రంగా పెడుతున్నాం. ఇప్పటికే 5.5 లక్షల ఇళ్లను పూర్తి చేసి పేదలకు అందించాం. మరో 5.5 లక్షల ఇళ్లను త్వరలోనే నిర్మించి ఇస్తాం. పౌర సేవల్ని ప్రజలకు దగ్గర చేసేలా వాట్సప్ గవర్నెన్సు ద్వారా సేవలు అందిస్న్?న్నాం. డీప్ టెక్నాలజీ అందుబాటులోకి వచ్చాక రోజులు, నెలలు పట్టాల్సిన పనులు ఇప్పుడు నిముషాల్లోనే పూర్తి అవుతోంది. ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ వివిధ రంగాల్లో అభివృద్ధి సాధిస్తోంది. రాష్ట్రంగా మనం అవకాశాలను అందిపుచ్చుకోవాలి. విశాఖకు డేటా సెంటర్లు తీసుకువస్తే గొడ్డలి పార్టీ నీటి సమస్య అంటూ అడ్డుపడుతోంది. అమరావతి అంటే ఎడారి అని, శ్మశానమని, మావిగన్ అంటున్నారు. అడ్డంకులకు ఆగిపోను, అభివృద్ధి విషయంలో రాజీ పడను. నాయకుడంటే ప్రజల రేపటి భవిష్యత్ గురించి ఆలోచన చేయాలి. అందుకే 2047 స్వర్ణాంధ్ర లక్ష్యంతో పనిచేస్తున్నాను. సమాజంలో చిట్టచివరి వ్యక్తి జీవన ప్రమాణాలు పెంచేలా చర్యలు చేపట్టాం. ఆదాయం, ఆరోగ్యం, ఆనందం అనే విధానంతో ముందుకు వెళ్తున్నాం." అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ సమావేశానికి మంత్రి అనగాని సత్యప్రసాద్, ఎంపీ కృష్ణప్రసాద్, నేతలు మోపిదేవి వెంకటరమణ తదితరులు హాజరయ్యారు.

## మా ఆస్తులు.. మీ ఆస్తులు.. విచారణకు సిద్ధమా?
## సీఎం రేవంత్‌కు కేటీఆర్ సవాల్!

హైదరాబాద్: తెలంగాణ రాజకీయాల్లో ఆస్తుల వ్యవహారం మరోసారి వేడెక్కింది. సీఎం రేవంత్‌రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ సవాల్ విసిరారు. తమ కుటుంబ ఆస్తులతో పాటు రేవంత్‌రెడ్డి కుటుంబ ఆస్తులపైనా సుప్రీంకోర్టు లేదా హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని కోరారు. ఈ విచారణలో తమ తప్పు తేలితే ఎలాంటి శిక్షకైనా సిద్ధమని కేటీఆర్ ప్రకటించారు. సిరిసిల్ల పర్యటనలో సీఎం రేవంత్‌రెడ్డి తమ కుటుంబ ఆస్తులపై చేసిన ఆరోపణలకు కేటీఆర్ స్పందించారు. వ్యాపారం చేయడం తప్పా? అని ప్రశ్నించారు. తాను 2006లో హోటల్ వ్యాపారం ప్రారంభించానని చెప్పారు. ప్రస్తుతం మూడు హోటళ్లు ఉన్నాయని తెలిపారు. తన ఆస్తుల వివరాలను ఎన్నికల అఫిడవిట్లలో వెల్లడించానని పేర్కొన్నారు. సిరిసిల్లలో చేనేత కార్మికుల సమస్యలను సీఎం పట్టించుకోలేదని కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆత్మహత్య చేసుకున్న 35 మంది చేనేత కార్మికుల కుటుంబాలకు కనీసం రూ.10 లక్షల పరిహారం ప్రకటిస్తారని ఆశించామని చెప్పారు. అయితే సీఎం తన పర్యటనలో రాజకీయ విమర్శలకే పరిమితమయ్యారని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై ప్రశ్నిస్తున్నందుకే తమ కుటుంబంపై ఆరోపణలు చేస్తున్నారని కేటీఆర్ అన్నారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకే ప్రభుత్వం ఇలాంటి రాజకీయాలు చేస్తోందని విమర్శించారు. ఇక హామీలు అమలు చేసే వరకు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగిస్తామని చెప్పారు.

## లక్షలాది యువత ఆకాంక్షలకు ప్రతీక యూపీఎస్సీ

ఢిల్లీ: యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) వందేళ్ల ప్రస్థానం లక్షలాది మంది యువత ఆకాంక్షలకు, దేశ ప్రజల నమ్మకానికి ప్రతీక అని ప్రధాని నరేంద్ర మోదీ కొనియాడారు. గురువారం ఢిల్లీలోని భారత్ మండపంలో జరిగిన యూపీఎస్సీ శతాబ్ది ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూపీఎస్సీ శతాబ్ది స్మారక నాణెం, పోస్టల్ స్టాంప్‌తో పాటు '100 ల్యాండ్‌మార్క్ జడ్జిమెంట్స్' అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. నిన్న జరిగిన ఒక విమాన ప్రమాద ఘటనలో అసాధారణ ధైర్య సాహసాలు ప్రదర్శించిన భారత పైలట్, కెప్టెన్ స్మిత్ మచ్చర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. "నిన్న జరిగిన ఘటనలో భారత పైలట్ కెప్టెన్ స్మిత్ చూపిన ధైర్యం, సమయస్ఫూర్తి, నిబద్ధత ప్రశంసనీయం. ఇజ్రాయెల్ ప్రధాని చెప్పినట్లుగా, 9/11 తరహా ఘోర విషాదాన్ని ఒక భారతీయుడు అడ్డుకున్నాడు" అని మోదీ అన్నారు. స్మిత్ ఘనత మనందరికీ గర్వకారణమని, తాను ఆయన కుటుంబ సభ్యులతో మాట్లాడానని తెలిపారు. ప్రస్తుతం చికిత్స పొందుతున్న స్మిత్ సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని దేశ ప్రజలందరూ ప్రార్థించాలని పిలుపునిచ్చారు. యూపీఎస్సీ వందేళ్ల ప్రస్థానంపై మోదీ మాట్లాడుతూ.. "ఇది కేవలం ఒక సంస్థ వందేళ్లు పూర్తి చేసుకోవడం కాదు, ఇది లక్షలాది యువత ఆశయాల వేడుక. ప్రతి భారతీయుడు ఈ సంస్థపై ఉంచిన అచంచల విశ్వాసానికి ఇది నిలువుటద్దం. ఈ సంస్థను ఉన్నత శిఖరాలకు చేర్చిన ప్రతి ఒక్కరికీ నా అభినందనలు" అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సివిల్ సర్వీసుల చరిత్రను, మహనీయుల సేవలను మోదీ గుర్తుచేసుకున్నారు. "1920లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఈ పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు. ఆనాడు బ్రిటిష్ పాలన ఉన్నప్పటికీ ఆయన సంస్కృతంలో పేపర్ రాశారని ఇక్కడి గ్యాలరీలో చూశాను. అదేవిధంగా, దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశాన్ని నడపడంలో సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ కీలక పాత్ర పోషించారు. స్వతంత్ర భారతానికి అవసరమైన 'ఉక్కు చట్రాన్ని' (స్టీల్ ఫ్రేమ్) సర్దార్ పటేల్ అందించారు. ఈ సంస్థను దేశానికి ఒక ప్రధాన స్తంభంగా తీర్చిదిద్దారు" అని మోదీ వివరించారు. 1926 అక్టోబర్ 1న పబ్లిక్ సర్వీస్ కమిషన్‌గా ప్రారంభమైన ఈ సంస్థ, శతాబ్ద కాలంలో ఎన్నో మార్పులకు లోనై స్వతంత్ర రాజ్యాంగబద్ధ సంస్థగా రూపుదిద్దుకుందని ప్రధాని గుర్తుచేశారు. గతేడాది అక్టోబర్ 1న ప్రారంభమైన శతాబ్ది ఉత్సవాలు ఈ కార్యక్రమంతో ముగిశాయి. సెప్టెంబర్ 30, అక్టోబర్ 1 తేదీల్లో రెండు రోజుల పాటు జరిగిన ఈ వేడుకల్లో వివిధ రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్ల చైర్మన్లు, సభ్యులు, కేంద్ర ప్రభుత్వ సీనియర్ అధికారులు, విద్యావేత్తలు, యూపీఎస్సీ అధికారులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు
## 34% రిజర్వేషన్లు కల్పించే జీవోల రద్దు




అమరావతి: ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై నెలకొన్న ఉత్కంఠకు తెరదించుతూ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవోలు 104, 1065లను రద్దు చేసింది. మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించరాదన్న సుప్రీంకోర్టు మార్గదర్శకాలను ఈ జీవోలు ఉల్లంఘిస్తున్నాయని స్పష్టం చేసింది. ఆరు వారాల్లోగా ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, ఎన్నికల సంఘాన్ని ఆదేశిస్తూ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లిసా గిల్, జస్టిస్ చల్లా గుణరంజన్‌లతో కూడిన ధర్మాసనం తీర్పు ఇచ్చింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల ఖరారు, వార్డుల పునర్విభజన, ఎన్నికల వాయిదా తదితర అంశాలపై దాఖలైన పలు పిటిషన్లపై హైకోర్టు విచారణ చేపట్టింది. బీసీలకు 34% రిజర్వేషన్లు కల్పించడం వల్ల మొత్తం రిజర్వేషన్ల కోటా 50 శాతాన్ని దాటుతోందని, ఇది రాజ్యాంగ విరుద్ధమని పిటిషనర్లు వాదించారు. ఈ వాదనలతో ఏకీభవించిన ధర్మాసనం, రిజర్వేషన్లు 50 శాతం లోపే ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచిస్తూ సదరు జీవోలను కొట్టివేసింది. అదే సమయంలో ఎన్నికల నిర్వహణకు మార్గం సుగమం చేసింది. వార్డుల పునర్విభజన ప్రక్రియలో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. 'సర్' ప్రక్రియ పూర్తయ్యాకే ఎన్నికలు జరపాలంటూ వైసీపీ దాఖలు చేసిన పిటిషన్‌తో పాటు, బీసీ జనాభా గణన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ దాఖలైన వ్యాజ్యాలను కూడా కోర్టు కొట్టివేసింది. గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారుల నియామకాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను సైతం తోసిపుచ్చింది. మొత్తం మీద ఎన్నికల ప్రక్రియను నిలిపివేయడానికి హైకోర్టు నిరాకరించింది. కేవలం రిజర్వేషన్ల శాతాన్ని మాత్రమే సమీక్షించాలని స్పష్టం చేసింది. ఈ తీర్పుతో స్థానిక పోరుకు అడ్డంకులు తొలగిపోయాయి. అయితే, ఇప్పుడు ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల విషయంలో ఎలా ముందుకు వెళుతుంది? కోర్టు నిర్దేశించిన 50 శాతం పరిమితికి లోబడి కొత్త ఫార్ములాను ఎలా రూపొందిస్తుంది? అనేది ఆసక్తికరంగా మారింది. కోర్టు ఆదేశాల మేరకు ఆరు వారాల్లో ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉండటంతో ప్రభుత్వం, ఎన్నికల సంఘంపై ఒత్తిడి పెరిగింది.

## బీఆర్ఎస్‌తో బీజేపీ పొత్తు పెట్టుకోబోదని స్పష్టం చేసిన కిషన్ రెడ్డి

హైదరాబాద్: ఖైరతాబాద్ లో బీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకునే ప్రసక్తే లేదని కేంద్ర మంత్రి, తెలంగాణ బీజేపీ నాయకుడు జి. కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ రాజకీయాల్లో ఈ పొత్తుపై జరుగుతున్న ఊహాగానాలకు ఆయన తెరదించారు. ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో గత ఎన్నికల్లో స్వల్ప తేడాతో ఓటమి పాలయ్యామని, అయితే ఈసారి బీజేపీ విజయం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగానే ముందుకు వెళుతుందని స్పష్టం చేశారు. గురువారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలోని ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకరిస్తోందని కిషన్ రెడ్డి తెలిపారు. ముఖ్యంగా యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌కు బొగ్గు కేటాయింపులపై సానుకూల నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. అయితే, సింగరేణి బొగ్గును వినియోగించుకునేలా ఈ ప్లాంట్‌కు ఎందుకు రూపకల్పన చేయలేదో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్ ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ వైఖరిని కిషన్ రెడ్డి తీవ్రంగా ఎండగట్టారు. రాహుల్ గాంధీ రాజ్యాంగబద్ధమైన సంస్థలపై, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌పై అనుచిత విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. దేశంలో మార్పు అనేది ప్రజల నిర్ణయంపై ఆధారపడి ఉంటుందే తప్ప, రాహుల్ గాంధీ వల్ల సాధ్యం కాదన్నారు. శివుడు, రాముడిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు హిందువుల మనోభావాలను దెబ్బతీశాయని, వాటిని బీజేపీ తీవ్రంగా ఖండిస్తోందని పేర్కొన్నారు. ఓటమి భయంతోనే కాంగ్రెస్ సహా ఇతర విపక్షాలు కేంద్ర ఎన్నికల సంఘంపై, బీజేపీపై అసత్య ఆరోపణలు చేస్తున్నాయని కిషన్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ప్రాంతాల వారీగా ప్రజల మధ్య చిచ్చుపెడుతోందని, తొలగించిన ఓట్లను (మరణించిన వారు, అక్రమ చొరబాటుదారులు) తిరిగి ఓటర్ల జాబితాలో చేర్పించేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ఖైరతాబాద్‌లో బీజేపీ గెలుపు తథ్యమని, తమ పార్టీ ఓట్లను దొంగిలించదని, కేవలం ప్రజల హృదయాలను గెలుచుకుంటుందని ఆయన వ్యాఖ్యానించారు.

## లోకేశ్‌పై రాజ్‌దీప్ సర్దేశాయ్ ప్రశంసలు..
## ఇతర నేతలు ఆదర్శంగా తీసుకోవాలని సూచన

అమరావతి: సీనియర్ జర్నలిస్ట్ రాజ్‌దీప్ సర్దేశాయ్.. ఆంధ్రప్రదేశ్ మంత్రి, టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్‌పై ప్రశంసలు కురిపించారు. తాను చేసిన ఇంటర్వ్యూలో లోకేశ్ వ్యవహరించిన తీరును ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కఠినమైన ప్రశ్నలకు కూడా ఎలాంటి స్క్రిప్ట్ లేకుండా సూటిగా, స్పష్టంగా సమాధానాలు ఇచ్చారని కొనియాడారు. కొచ్చిలో జరిగిన ఇండియా టుడే సౌత్ కాంక్లేవ్‌లో రాజ్‌దీప్ సర్దేశాయ్.. మంత్రి లోకేశ్‌ను ముఖాముఖి ఇంటర్వ్యూ చేశారు. ఈ సందర్భంగా ఏపీ అభివృద్ధి, జాతీయ రాజకీయాలు, ఇతర అంశాలపై పలు ప్రశ్నలు సంధించారు. ఇంటర్వ్యూ చివరలో రాజ్‌దీప్ మాట్లాడుతూ... మీరు అడగబోయే ప్రశ్నల జాబితా ముందే ఇవ్వండి అని అడగని నాయకులను ఇంటర్వ్యూ చేయడం ఎప్పుడూ సులభంగా ఉంటుందని అన్నారు. ఈ ఇంటర్వ్యూపై లోకేశ్ సోషల్ మీడియా వేదికగా నిన్న స్పందించారు. ఈ చర్చలో దేశం గురించి, రాష్ట్రం గురించి, పాలన గురించి, భవిష్యత్ ప్రణాళికల గురించి మాట్లాడినట్టు వెల్లడించారు. ఎలాంటి స్క్రిప్ట్ అవసరం లేకుండానే రాజ్‌దీప్ అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చానని తెలిపారు. అందుకు రాజ్ దీప్ నేడు సోషల్ మీడియా ద్వారా స్పందించారు. ఇంటర్వ్యూలో అడిగే ప్రశ్నలపై గతంలో నాయకులందరూ ఇలాగే ఉండేవారని, కానీ ఇప్పుడు అది చాలా అరుదుగా మారిందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ విషయంలో ఇతర నేతలు మిమ్మల్ని ఆదర్శంగా తీసుకుంటారని భావిస్తున్నాను అంటూ రాజ్‌దీప్ మంత్రి లోకేశ్ కు కితాబిచ్చారు.

## మమతా వర్గానికి సుప్రీంలో చుక్కెదురు...
## రూ.804 కోట్ల ఖాతాలపై పిటిషన్ కొట్టివేత

ఢిల్లీ: పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ వర్గానికి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. స్తంభింపజేసిన నాలుగు బ్యాంకు ఖాతాలను వినియోగించుకునేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం గురువారం తోసిపుచ్చింది. ఈ ఖాతాల్లో సుమారు రూ. 804 కోట్ల మేర నిధులు ఉన్నట్లు సమాచారం. జస్టిస్ ఎం.ఎం. సుందరేశ్, జస్టిస్ పి.బి. వరాలేలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టింది. కలకత్తా హైకోర్టు గతంలో జారీ చేసిన ఉత్తర్వులలో జోక్యం చేసుకునేందుకు ధర్మాసనం నిరాకరించింది. పార్టీలో నెలకొన్న వర్గపోరు కారణంగా కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే పార్టీ గుర్తును స్తంభింపజేసిందని, ఈ నేపథ్యంలో సదరు నిధులు యాజమాన్య హక్కులపై స్పష్టత రావాల్సి ఉందని కోర్టు అభిప్రాయపడింది. ఈ దశలో నిధుల వినియోగంపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేమని స్పష్టం చేస్తూ, కేసు విచారణను వేగవంతం చేయాలని కలకత్తా హైకోర్టును ఆదేశించింది. ఆర్థిక అవకతవకల ఆరోపణలు, పలు ఎఫ్ఐఆర్‌ల నమోదు నేపథ్యంలో పశ్చిమ బెంగాల్ పోలీసులు ఈ నాలుగు ఖాతాలను స్తంభింపజేశారు. దీనిపై మమతా వర్గం కలకత్తా హైకోర్టును ఆశ్రయించగా, ఆగస్టు 27న వారికి ఎటువంటి మధ్యంతర ఊరట లభించలేదు. అయితే, రోజువారీ పార్టీ నిర్వహణ ఖర్చుల కోసం కోర్టు నియమించిన ప్రత్యేక అధికారి పర్యవేక్షణలో ఇతర ఖాతాలను పరిమితంగా వినియోగించుకోవడానికి హైకోర్టు అనుమతినిచ్చింది. ఖాతాల స్తంభనతో పార్టీ కార్యకలాపాలు నిలిచిపోతున్నాయని మమతా వర్గం వాదించినప్పటికీ, సుప్రీంకోర్టు మాత్రం హైకోర్టు నిర్ణయాన్నే సమర్థించింది.

## దేవుళ్ల మధ్య చిచ్చు: రేవంత్ రెడ్డిపై
## కిషన్ రెడ్డి తీవ్ర విమర్శలు

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల చేసిన వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పరమేశ్వరుడు పేదల దేవుడని, శ్రీరాముడు ధనికుల దేవుడని సీఎం చేసిన వ్యాఖ్యలు మతం పేరుతో ప్రజల మధ్య విభేదాలు సృష్టించేలా ఉన్నాయని ఆయన ఆరోపించారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ విమర్శలు చేశారు. ముఖ్యమంత్రి తన వ్యాఖ్యలతో ఏకంగా దేవుళ్లను కూడా రాజకీయాల్లోకి లాగారని కిషన్ రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. శివుడు, రాముడి పేర్లతో చేసిన ఈ వ్యాఖ్యలు యావత్ హిందూ సమాజాన్ని అవమానించేలా ఉన్నాయని, హిందువుల మధ్య అనవసర గొడవలు పెట్టే ప్రయత్నమని అన్నారు. గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం పక్కనపెట్టి, ఇలాంటి కొత్త వివాదాలను ముందుకు తెస్తోందని ఆరోపించారు. ప్రజలను విభజించడం కాంగ్రెస్ పార్టీకి ఎప్పటినుంచో ఉన్న అలవాటు అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి ఒక సవాల్ విసిరారు. "హిందూ దేవుళ్లపై మాట్లాడిన విధంగా ఇతర మతాల దేవుళ్ల గురించి మాట్లాడే ధైర్యం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉందా?" అని ఆయన ప్రశ్నించారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



# గిరిజన గర్భిణులకు వరంగా చర్ల సీహెచ్‌సీ



**చర్ల, లోకల్ గైడ్ న్యూస్ :** మారుమూల గిరిజన ప్రాంతమైన చర్లలో మాతా శిశు వైద్య సేవలు గణనీయంగా బలోపేతమవుతున్నాయి. గతంలో నెలకు 3--4 ప్రసవాలు మాత్రమే జరిగే చర్ల సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రస్తుతం నెలకు సుమారు 50 ప్రసవాలు జరిగే స్థాయికి సేవలు విస్తరించాయి. దీంతో గర్భిణులు అత్యవసర సమయంలో దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గి, స్థానికంగానే ప్రసూతి వైద్య సేవలు పొందుతున్నారు. గత సెప్టెంబర్‌లో చర్ల సీ హెచ్ సీలో మొత్తం 46 ప్రసవాలు జరగగా, అందులో 30 సాధారణ ప్రసవాలు, 16 సిజేరియన్ ప్రసవాలు ఉన్నాయి. అదేవిధంగా 8 హైరిస్క్ ప్రసూతి కేసులకు సకాలంలో వైద్య సేవలు అందించారు. వీటిలో 4 ప్రీ-ఎక్లాంప్సియా, ఒక ఎక్లాంప్సియా, ఒక అబ్రప్షియో ప్లాసెంటా, ఒక గ్రాండ్ మల్టీపారా, ఒక అబ్స్ట్రక్టెడ్ లేబర్ కేసు ఉన్నాయి. చర్ల నుంచి భద్రాచలం సుమారు 56 కిలోమీటర్ల దూరంలో ఉండటంతో అత్యవసర ప్రసూతి పరిస్థితుల్లో గోల్డెన్ అవర్స్‌లోనే వైద్యం అందించడం కీలకంగా మారింది. హైరిస్క్ కేసులను అవసరమైనప్పుడు స్థానికంగానే నిర్వహించడం, అత్యవసర సిజేరియన్ సేవలు అందుబాటులో ఉండటంతో రిఫరల్స్ తగ్గుతున్నాయి. గర్భిణులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు టీఐఎఫ్ఎఫైఏ స్కాన్, ఎ ఏ న్ సీ స్కాన్ సేవలను కూడా చర్ల సీ హెచ్ సీ లో అందుబాటులోకి తీసుకువచ్చారు. ప్రస్తుతం కాంట్రాక్ట్ ప్రాతిపదికన గైనకాలజిస్ట్, అనస్థీషియాలజిస్ట్, రెగ్యులర్ ప్రాతిపదికన పీడియాట్రిషియన్ సేవలు అందిస్తున్నారు. వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఆపరేషన్ థియేటర్ సిబ్బంది సమన్వయంతో సాధారణ ప్రసవాలు, సిజేరియన్లు, ట్యూబెక్టమీతో పాటు హైరిస్క్ కేసులకు వైద్యం అందిస్తున్నారు. చర్లలో వైద్య సేవల బలోపేతానికి జిల్లా కలెక్టర్ అంకిత్ ప్రత్యేక దృష్టి సారించారు. వైద్యులకు అదనపు ప్రోత్సాహకాలు, అవసరమైన వైద్య పరికరాలు, మౌలిక వసతులు, నర్సింగ్ సిబ్బంది తదితర అంశాలపై చర్యలు తీసుకుంటున్నారు. డీసీహెచ్ఎస్ డా. జి. రవి బాబు పర్యవేక్షణ, పీ హెచ్ సీ సూపరింటెండెంట్ డా. సాయి వర్ధన్ ఆధ్వర్యంలోని వైద్య, నర్సింగ్ సిబ్బంది సమిష్టి కృషితో ప్రసూతి సేవలు మరింత విస్తరించాయి. ఇటీవల 30 పడకల చర్ల ఆసుపత్రి భవన నిర్మాణ ప్రారంభోత్సవానికి హాజరైన రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ద్వారా చర్ల ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలను తెలుసుకుని సిబ్బందిని అభినందించారు. మారుమూల గిరిజన ప్రాంతంలో స్థానికంగానే నాణ్యమైన ప్రసూతి సేవలు అందుబాటులోకి రావడంతో ప్రజలకు ప్రభుత్వ వైద్య వ్యవస్థపై నమ్మకం పెరుగుతోంది.

## బోర్‌వెల్‌కు రీఛార్జ్.. భూగర్భ జలాలకు బూస్ట్!

### భాగ్యనగర్ తండాలో పనులను పరిశీలించిన ఎంపీడీఓ పద్మ



**సింగరేణి, అక్టోబర్ 1 (లోకల్ గైడ్ న్యూస్):** సింగరేణి మండలం భాగ్యనగర్ తండాలో వీబీజీ రామ్‌జీ పథకం ద్వారా చేపడుతున్న బోర్‌వెల్ రీఛార్జ్ నిర్మాణ పనులను ఎంపీడీఓ పద్మ పరిశీలించారు. పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని, నిర్మాణ నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ పద్మ మాట్లాడుతూ బోర్‌వెల్ రీఛార్జ్ నిర్మాణాల ద్వారా వర్షపు నీటిని భూగర్భంలోకి మళ్లించి భూగర్భ జలాలను పెంపొందించవచ్చన్నారు. తద్వారా భవిష్యత్‌లో నీటి నిల్వలు పెరిగి, కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు దోహదపడుతుందని తెలిపారు. వర్షపు నీటిని సద్వినియోగం చేసుకునేలా రీఛార్జ్ పనులకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ తండా సర్పంచ్ బానోత్ హీరాలాల్, ఈసీ సుధీర్, పంచాయతీ కార్యదర్శి అనిల్ కుమార్, టెక్నికల్ అసిస్టెంట్ రాంబాబు, వార్డు సభ్యుడు గాంధీ, ఫీల్డ్ అసిస్టెంట్ ఉమామహేశ్వరరావు, గ్రామస్తులు బాబు, పంచాయతీ సిబ్బంది రాందాస్, గణేష్, నంద, రాధా, హేంచంద్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఓదెల హైస్కూల్ విద్యార్థులు

### ఎంపికైన క్రీడాకారులను అభినందించిన సర్పంచ్ కనికిరెడ్డి సతీష్




**ఓదెల, అక్టోబర్ 1 (లోకల్ గైడ్):** ఓదెల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికై పాఠశాలకు, మండలానికి మంచి పేరు తీసుకువచ్చారు. పాఠశాలలో చదువుతున్న పేరం అక్షయ సబ్‌జూనియర్ విభాగంలో, బీరం అరవింద్ జూనియర్ విభాగంలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు. క్రీడల్లో విద్యార్థుల ప్రతిభను గుర్తించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపికైన క్రీడాకారులను ఓదెల సర్పంచ్ కనికిరెడ్డి సతీష్ ప్రత్యేకంగా అభినందించారు. క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదల, జట్టుగా పనిచేసే స్ఫూర్తిని పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రస్థాయిలోనూ ప్రతిభ కనబరిచి ఓదెలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా సమానంగా రాణించడం అభినందనీయమన్నారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని, భవిష్యత్తులో జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని పాఠశాలకు, తల్లిదండ్రులకు, మండలానికి మంచి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. పాఠశాల పీడీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు కబడ్డీలో చూపిన ప్రతిభ ఆధారంగా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. అక్టోబర్ 2, 3, 4, 5 తేదీల్లో రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో పేరం అక్షయ, బీరం అరవింద్ పాల్గొంటారని వెల్లడించారు. పోటీలకు విద్యార్థులు ఉత్సాహంతో సిద్ధమవుతున్నారని, రాష్ట్రస్థాయిలో తమ ప్రతిభను చాటేందుకు కృషి చేస్తారని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు ఎంపికైన క్రీడాకారులను అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజయంతో తిరిగి రావాలని ఆకాంక్షించారు. విద్యార్థుల ప్రతిభకు తగిన ప్రోత్సాహం అందిస్తే భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించే అవకాశం ఉందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

## చినజెట్టం గ్రామంలో టీబీ స్క్రీనింగ్ శిబిరం

### టీబీ రోగులకు ఫుడ్ బాస్కెట్ల పంపిణీ



నారాయణపేట అక్టోబర్ 1:నారాయణపేట మండలం చిన్న జెట్టం గ్రామంలో కోటకొండ పి ఎచ్ సి డాక్టర్ డాక్టర్ అధ్వ ర్యంలో ఆరోగ్య శాఖ ఆదేశాలతో గురువారం టీబీ స్క్రీనింగ్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాం పులో గ్రామ ప్రజలకు టీబీ వ్యాధి నిర్ధారణకు అవసర మైన వారికి ఎక్సరే పరీక్షలు నిర్వహించి, టీబీ లక్షణా లు, వ్యాధి నివారణ చికి త్సపై అవగాహన కల్పించా రు.ఈ సందర్భంగా ఇప్ప టికే టీబీ చికిత్స పొందు తున్న రోగులకు పోషకా హారం అందించేందుకు ఫుడ్ బాస్కెట్లను పంపిణీ చేశారు. టీబీ రోగులు వైద్యుల సూచనల మేరకు క్రమం తప్పకుండా మందు లు వాడుతూ, పోషకాహా రం తీసుకోవాలని ఆరోగ్య సిబ్బంది సూచించారు. టీబీని ముందుగానే గుర్తిం చి పూర్తి చికిత్స తీసుకో వడం ద్వారా వ్యాధిని పూర్తి గా నయం చేసుకోవచ్చని తెలిపారు. ప్రజలు టీబీ లక్షణాలు కనిపించిన పుడు సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జ్యోతి నాగేష్ ,కార్యదర్శి సుజాత, డాక్టర్ విరోజా, శ్రీధర్స్ టీవీ సూపర్వైజర్, రేణుక ఏఎన్ఎం, సావిత్ర మ్మ, నాగమణి, విజయ లక్ష్మి, అనిత, ఆశ వర్క ర్లు.వైద్య సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, సంబంధిత అధికారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఫ్యూచర్ సిటీ'ని అడ్డుకుంటే ప్రజాక్షేత్రంలో అడ్రస్ గల్లంతే ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

పదేళ్ల పాలనలో చేసింది శూన్యం..
మళ్లీ అవాకులు చెవాకులా
యాచారం రూపురేఖలు మారుస్తాం..
నిధుల వరద పారిస్తాం
నష్టపోయిన ప్రతి రైతుకూ న్యాయం..
అసైన్డ్ భూములకూ మార్కెట్ పరిహారం.
పలు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి అభివృద్ధి పనులకు శంకుస్థాపన.





**ఇబ్రహీంపట్నం/యాచారం సెప్టెంబర్ 30( లోకల్ గైడ్ ) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తలపెట్టిన 'ఫ్యూచర్ సిటీ'ని రద్దు చేస్తామనే వారికి రాజకీయంగా పుట్టగతులు ఉండవని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి తీవ్రస్థాయిలో హెచ్చరించారు. హైదరాబాద్‌కు ధీటుగా ప్రపంచ స్థాయి నగర నిర్మాణానికి ప్రణాళికలు రచిస్తుంటే, మళ్లీ పాత ఫార్మా తెస్తామంటూ కొందరు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో భూదందాలు, పరిహారాల దోపిడీ తప్ప యాచారం మండలానికి ఒరగబెట్టిందేమీ లేదని విమర్శించారు. బుధవారం యాచారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. అనంతరం యాచారం, మొండిగౌరెల్లి, తక్కళ్లపల్లి, కొత్తపల్లి, ధర్మన్నగూడ తదితర గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేపట్టారు. సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, పాఠశాలల్లో అదనపు తరగతి గదుల నిర్మాణంతో పాటు పలు ప్రగతి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. పర్యటన సందర్భంగా యాచారం, మొండిగౌరెల్లి గ్రామాల్లో మహిళలు ఆయనకు మంగళహారతులు, పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. కొత్తపల్లి గ్రామంలో స్థానికులనుద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఏళ్ల తరబడి అభివృద్ధికి నోచుకోని గ్రామాలను అన్ని రంగాల్లో తీర్చిదిద్దుతామన్నారు. భూసేకరణలో భూములు కోల్పోయిన ప్రతి ఒక్క రైతుకూ అండగా ఉంటామని, ముఖ్యంగా అసైన్డ్ భూముల రైతులకు సైతం మార్కెట్ విలువ ప్రకారం నష్టపరిహారం అందేలా చూస్తామని స్పష్టం చేశారు. అలాగే ధర్మన్నగూడలో దశాబ్దాలుగా సరైన రోడ్డు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, గత పాలకులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోలేదని గ్రామస్థులు ఎమ్మెల్యే వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై తక్షణమే స్పందించిన ఆయన, యుద్ధప్రాతిపదికన బీటీ రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రజల రవాణా కష్టాలు తీరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గురునాథ్ రెడ్డి,స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ శ్రేణులు భారీగా పాల్గొన్నారు.

# ప్రజల విశ్వాసాన్ని చూరగొనేలా విధులు నిర్వహించాలి

### రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్



**గండిపేట, సెప్టెంబర్ 30 (లోకల్ గైడ్):** పోలీసులు ప్రజల విశ్వాసాన్ని చూరగొనేలా విధులు నిర్వహించాలని రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ సూచించారు. బుధవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఆర్‌బీవీఆర్ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీ (టీజీపీఏ)లో శిక్షణ పొందుతున్న 112 మంది ప్రొబేషనరీ డీఎస్పీలతో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ యువ పోలీస్ అధికారులు నాయకత్వ లక్షణాలు, నైతిక విలువలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. విధి నిర్వహణలో శారీరక, మానసిక దృఢత్వం ఎంతో ముఖ్యమని, ప్రతిరోజూ కనీసం గంటపాటు క్రీడలు లేదా వ్యాయామానికి కేటాయించాలని సూచించారు.



#### బాస్ వేరు.. నాయకుడు వేరు

పదవిలో ఉన్నంత మాత్రాన నాయకత్వ లక్షణాలు రావని, నాయకుడికి ప్రత్యేకమైన లక్షణాలు అవసరమని డీజీపీ పేర్కొన్నారు. ధైర్యం, స్పష్టమైన దార్శనికత, సమగ్రత, విలువలు--నైతికత, బృంద స్ఫూర్తి, నిష్పక్షపాత వైఖరి, సమర్థమైన కమ్యూనికేషన్, కష్టపడి పనిచేసే తత్వం, సాంకేతిక పరిజ్ఞానం, సృజనాత్మకతతో పాటు వినయం ముఖ్యమైన నాయకత్వ లక్షణాలని వివరించారు. యువ అధికారులు నైతిక విలువలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. విధి నిర్వహణలో చేసే చిన్న పొరపాట్లు కూడా భవిష్యత్తులో వారి ప్రతిష్ఠపై ప్రభావం చూపుతాయని అన్నారు. పోలీస్ సర్వీసులో మూడు దశాబ్దాలకు పైగా సుదీర్ఘ కెరీర్ ఉండే నేపథ్యంలో ప్రతి అధికారి తన ప్రతిష్ఠను కాపాడుకోవడం అత్యంత కీలకమని చెప్పారు.

#### చట్ట పరిజ్ఞానంతో పాటు మానవీయ దృక్పథం

శిక్షణ పూర్తయిన అనంతరం క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సవాళ్లపై ప్రొబేషనరీ డీఎస్పీలు అవగాహన పెంచుకోవాలని డీజీపీ సూచించారు. ప్రజలతో వ్యవహరించడం, నేరాల దర్యాప్తు, చట్టాల అమలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పోలీసింగ్‌లో వినియోగించడం వంటి అంశాల్లో సమగ్ర నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని చెప్పారు. చట్టాలపై పరిజ్ఞానం మాత్రమే మంచి పోలీస్ అధికారిగా తీర్చిదిద్దదని, నాయకత్వం, మానవీయ దృక్పథం, దర్యాప్తు నైపుణ్యం, సాంకేతిక అవగాహన, శారీరక దృఢత్వం, ప్రజలతో సమర్థమైన కమ్యూనికేషన్ కూడా అవసరమని పేర్కొన్నారు."ప్రజలకు భద్రత కల్పించడం, వారికి సకాలంలో న్యాయం అందేలా చూడటమే పోలీసింగ్ అంతిమ లక్ష్యం" అని డీజీపీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బీవీఆర్ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్, ఐజీపీ (పిఎల్) గజరావు భూపాల్, డిప్యూటీ డైరెక్టర్లు చేతన, మురళీధర్, ఇతర సీనియర్ అధికారులు, అకాడమీ సిబ్బంది, ట్రైనీ ప్రొబేషనరీ డీఎస్పీలు పాల్గొన్నారు.

# గాంధీలు పోయారు గాడ్సేలు వచ్చారు..!!

### మహాత్ముడి అడుగుజాడల నుంచి నవభారత వాస్తవాల వైపు ఒక విశ్లేషణ

### 157వ గాంధీ జయంతి సందర్భంగా ప్రత్యేక కథనం

**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 01:(లోకల్ గైడ్ ప్రతినిధి) :** ఒక చేతిలో కర్ర.. సన్నని దేహం.. సాధారణమైన వస్త్రధారణ.. కానీ అసాధారణమైన సంకల్పం. ఆ మనిషి వేసిన ప్రతి అడుగు ఒక సామ్రాజ్యాన్ని కదిలించింది. ఆయుధం లేకుండా, రక్తపాతం లేకుండా, సత్యం--అహింస అనే ఆయుధాలతో ప్రపంచ రాజకీయ చరిత్రలోనే ఒక కొత్త అధ్యాయాన్ని రాసిన మహాత్ముడు మోహన్‌దాస్ కరంచంద్ గాంధీ.1869 అక్టోబర్ 2న జన్మించిన గాంధీజీ 2026 అక్టోబర్ 2న తన 157వ జయంతిని పురస్కరించుకోనున్నారు. సత్యం, అహింస, స్వరాజ్యం, సామాజిక సమానత్వం, సేవ వంటి విలువలుఆయనఆలోచనావిధానానికికేంద్రబిందువులుగా నిలిచాయి.గాంధీ జయంతి అంటే కేవలం ఒక మహానుభావుడి చిత్రపటానికి పూలమాల వేయడం కాదు. ఆయనను స్మరించుకోవడం అంటే మన సమాజం ఎటువైపు వెళ్తోంది? మన ప్రజాస్వామ్యం ఏ దిశలో నడుస్తోంది? మనలో మానవత్వం ఎంత మిగిలి ఉంది? అనే ప్రశ్నలను మనకు మనమే వేసుకోవడం. అందుకే ఈ గాంధీ జయంతి సందర్భంగా ఒక ప్రశ్న ముందుకు వస్తోంది...గాంధీ నడిచిన దారిలోనే మనం ఇంకా నడుస్తున్నామా?లేక గాంధీని కేవలం నోట్లపై, ఫొటోల్లో ఉంచి... ఆయనకు విరుద్ధమైన విలువలకు మన జీవితాల్లో స్థానం కల్పిస్తున్నామా?గాంధీ అడుగుజాడలు... మనం మరిచిపోతున్న విలువలు భారత స్వాతంత్ర్య పోరాటంలో గాంధీ ప్రవేశం కేవలం రాజకీయ నాయకుడి రాక కాదు. అది పోరాట పద్ధతిలోనే ఒక విప్లవాత్మక మార్పు. సత్యాగ్రహం, అహింస, ప్రజల భాగస్వామ్యం, నైతిక రాజకీయాలు ఆయన పోరాటానికి ప్రధాన ఆయుధాలుగా నిలిచాయి. బలవంతుడిని ఓడించడానికి మరింత బలాన్ని ఉపయోగించాల్సిన అవసరం లేదని, నైతిక బలం కూడా ఒక మహత్తరమైన శక్తి అని ఆయన తన ఆచరణతో చూపించారు.అందుకే అక్టోబర్ 2 కేవలం భారతదేశంలో గాంధీ జయంతిగా మాత్రమే కాదు, ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ అహింసా దినోత్సవంగా కూడా గుర్తించబడుతోంది. 2007లో ఐక్యరాజ్యసమితి అక్టోబర్ 2ను అంతర్జాతీయ అహింసా దినోత్సవంగా ప్రకటించింది.కానీ మన చుట్టూ ఉన్న వాతావరణాన్ని పరిశీలిస్తే ఒక విరుద్ధమైన దృశ్యం కనిపిస్తోంది.శాంతి స్థానంలో అసహనం...అహింస స్థానంలోహింస...చర్చస్థానంలోదూషణ...భిన్నాభిప్రాయం స్థానంలో ద్వేషం...సత్యం స్థానంలో ప్రచారం...ఇలాంటి పరిణామాలు పెరుగుతున్నాయన్న ఆందోళన సమాజం లోని అనేక వర్గాల్లో వ్యక్తమవుతోంది.అధికారం కోసం విభజన... రాజకీయాల్లో పెరుగుతున్న అంతరంగాంధీజీ కలలుగన్న స్వరాజ్యం అంటే కేవలం బ్రిటిష్ పాలన నుంచివిముక్తికాదు.ప్రజలభాగస్వామ్యం, గ్రామస్థాయి స్వయం పాలన, బాధ్యతాయుతమైన ప్రజాస్వామ్యం, సామాజిక సమానత్వం వంటి విలువలు కూడా అందులో భాగమే.అయితే నేటి రాజకీయ పరిణామాలను చూస్తే, సిద్ధాంతపరమైన చర్చల స్థానంలో వ్యక్తిగత విమర్శలు, పరస్పర ఆరోపణలు, రాజకీయ విభజనలు ఎక్కువగా కనిపిస్తున్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి.కులం, మతం, ప్రాంతం, భాష వంటి అంశాలు రాజకీయ చర్చల్లో ప్రాధాన్యం పొందుతున్నాయన్న అభిప్రాయాలు ఉన్నాయి. ప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రాయాలు సహజమే. కానీ భిన్నాభిప్రాయాన్ని శత్రుత్వంగా చూడటం ప్రజాస్వామ్య సంస్కృతికి సవాలుగా మారుతుంది.పార్లమెంట్, శాసనసభలు ప్రజా సమస్యలపై చర్చించాల్సిన వేదికలు. అక్కడ వాదనలు ఉండాలి.. ప్రతివాదనలు ఉండాలి.. కానీ చివరికి ప్రజా ప్రయోజనానికి దారి తీసే పరిష్కారం కనిపించాలి.వ్యక్తి మీద పోరాటం కాకుండా విధానంపై పోరాటం ఉండాలి.వ్యక్తిని ఓడించడం కాదు.. తప్పు విధానాన్ని ఓడించడం ప్రజాస్వామ్య లక్ష్యం కావాలి.గాంధీ చూపిన సత్యాగ్రహం కూడా ఇదే విషయాన్ని గుర్తుచేస్తుంది---ప్రతిఘటన ఉండాలి కానీ మానవత్వం కోల్పోకూడదు.

అసహనం పెరిగితే... గాడ్సే ఆలోచనలకు స్థానం దొరుకుతుందా?

"గాడ్సే" అనే పేరు భారత చరిత్రలో నాథూరామ్ గాడ్సే చేసిన మహాత్మా గాంధీ హత్యతో ముడిపడి ఉంది. అందువల్ల ఈ వ్యాసంలో





"గాడ్సే" అనే పదాన్ని ఒక వ్యక్తిని మాత్రమే సూచించడానికి కాకుండా హింస, ద్వేషం, అసహనం, భిన్నాభిప్రాయాన్ని అణచివేయాలనే మనస్తత్వానికి ప్రతీకగా ఉపయోగించవచ్చు.ఇది అత్యంత ఆలోచించాల్సిన అంశం.ఎదుటివాడు మన అభిప్రాయంతో ఏకీభవించకపోతే అతడిని శత్రువుగా చూడటం మొదలైతే, ప్రజాస్వామ్యానికి ప్రమాదం అక్కడే మొదలవుతుంది.సోషల్ మీడియా వేదికల్లో ఒక వ్యాఖ్యకు మరో వ్యాఖ్యతో సమాధానం ఇవ్వడం సహజం. కానీ విమర్శవ్యక్తిగతదూషణగామారినప్పుడు, అభిప్రాయ భేదం ద్వేషంగా మారినప్పుడు, వాదన బెదిరింపుగా మారినప్పుడు సమాజం ఆలోచించాల్సిన అవసరం ఏర్పడుతుంది.భిన్నత్వంలో ఏకత్వం భారతదేశ ప్రత్యేకతగా చెప్పుకుంటాం. అయితే భిన్నత్వాన్ని గౌరవించే సంస్కృతి బలహీనపడితే ఏకత్వం కూడా ప్రమాదంలో పడుతుంది.ఒక మనిషిని చంపడం మాత్రమే హింస కాదు.అతని మాటను వినకుండా చేయడం కూడా ఒక రకమైన హింసే.అతని ఆలోచనను అణచివేయడం కూడా ప్రజాస్వామ్యానికి నష్టం.అతని ఉనికినే నిరాకరించాలనుకోవడం మరింత ప్రమాదకరం.

సోషల్ మీడియా యుగంలో కొత్త సవాలు

గాంధీజీ కాలంలో సమాచార ప్రసారం కోసం పత్రికలు, సభలు, ప్రజా సమావేశాలే ప్రధాన వేదికలు. నేడు ఒక్క స్మార్ట్‌ఫోన్‌తో ప్రపంచాన్ని చేరుకోవచ్చు.ఇది ఒక గొప్ప అవకాశమే.కానీ అదే సమయంలో తప్పుడు సమాచారం, ద్వేషపూరిత ప్రచారం, అసత్యమైన కథనాలు కూడా వేగంగా వ్యాపించే పరిస్థితి ఏర్పడింది. ఒక వార్త నిజమా కాదా అని తెలుసుకునేలోపే అది వేల మందికి చేరుతోంది. ఒక ఫొటోకు వేరే సందర్భాన్ని జతచేసి ప్రచారం చేయవచ్చు. ఒక వీడియోను కత్తిరించి వేరే అర్థం వచ్చేలా చూపించవచ్చు. అందుకే నేటి కాలంలో "సత్యాగ్రహం"కు మరో రూపం అవసరం---సత్యాన్ని తెలుసుకునే బాధ్యత.ఏది కనిపించినా నమ్మకూడదు.ఏది నచ్చినా షేర్ చేయకూడదు.ఏది కోపం తెప్పించినా వెంటనే స్పందించకూడదు.ఆలోచించి స్పందించడం కూడా ఒక సామాజిక బాధ్యతే.

యువత... మౌనం వీడాల్సిన సమయం

భారతదేశ భవిష్యత్తు గురించి మాట్లాడేటప్పుడు యువతను విస్మరించలేం. ప్రభుత్వ గణాంకాల ప్రకారం దేశ జనాభాలో దాదాపు 65 శాతం మంది 35 ఏళ్లలోపు వయస్సు కలిగినవారు. అదే సమయంలో 15--29 ఏళ్ల వయస్సు గల యువత దేశ జనాభాలో సుమారు 27 శాతం ఉన్నట్లు యువజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ పేర్కొంటోంది.అంటే భారత భవిష్యత్తును మలిచే అతిపెద్ద శక్తి యువత చేతుల్లోనే ఉంది.అయితే యువత అంటే కేవలం ఉద్యోగం కోసం పోరాడే వర్గం కాదు. సమాజాన్ని ప్రశ్నించే శక్తి కూడా యువతదే. నిరుద్యోగం గురించి ప్రశ్నించాలి.విద్య గురించి ప్రశ్నించాలి.ప్రజా ఆరోగ్యం గురించి ప్రశ్నించాలి. పర్యావరణం గురించి ప్రశ్నించాలి.అవినీతి గురించి ప్రశ్నించాలి.సామాజిక అసమానతల గురించి ప్రశ్నించాలి.కానీ ప్రశ్నించడం అంటే ద్వేషించడం కాదు. ప్రశ్నించే ధైర్యం గాంధేయ మార్గం.ద్వేషించే ధోరణి ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తుంది."లైక్"తో బాధ్యత ముగిసిపోదునేటి యువత చేతిలో ఉన్న మొబైల్ ఒక శక్తివంతమైన సాధనం. అదే మొబైల్ జ్ఞానానికి వేదిక కావచ్చు. ఉద్యమానికి వేదిక కావచ్చు.ఒకఅన్యాయాన్ని వెలుగులోకి తీసుకురావచ్చు.అయితే ఒక "లైక్", ఒక "షేర్", ఒక కామెంట్‌తోసామాజికబాధ్యతపూర్తయిందని భావించడం సరైంది కాదు.సమాజంలో మార్పు రావాలంటే వాస్తవ జీవితంలో కూడా భాగస్వామ్యం అవసరం.ఒక చెట్టు నాటడం నుంచి ఓటు హక్కును బాధ్యతగా వినియోగించడం వరకు...ఒక అన్యాయాన్ని ప్రశ్నించడం నుంచి పక్కింటి సమస్యకు స్పందించడం వరకు...ప్రజా ఆస్తిని కాపాడటం నుంచి పర్యావరణాన్ని పరిరక్షించడం వరకు...చిన్నచిన్న చర్యలే పెద్ద సామాజిక మార్పుకు పునాది వేస్తాయి.గాంధీ ఫొటోలో కాదు... ఆచరణలో ఉండాలిమన దేశంలో ప్రతి రోజు కోట్లాది రూపాయల కరెన్సీ నోట్లు చేతులు మారుతున్నాయి. వాటిపై గాంధీజీ చిత్రం కనిపిస్తుంది.కానీ అసలు ప్రశ్న ఏమిటంటే---మన చేతుల్లో ఉన్న నోటుపై గాంధీ ఉన్నాడా?మన మనసులో ఉన్న విలువల్లో కూడా గాంధీ ఉన్నాడా?ఈ ప్రశ్నకు సమాధానం మన ప్రతి ఒక్కరి వ్యక్తిగత జీవితంలోనే ఉంది.గాంధీని స్మరించుకోవడం అంటే ఆయనలా దుస్తులు ధరించడం కాదు. ఆయన పేరుతో నినాదాలు చేయడం మాత్రమే కాదు. ఆయన ఆలోచనలను మన ప్రవర్తనలోకి తీసుకురావడం.ఎదుటివాడి మాట వినడం...తప్పును అంగీకరించడం...బలహీనుడికి అండగా నిలవడం... అసత్యాన్నితిరస్కరించడం...హింసకుదూరంగాఉండడం...ప్రజా ప్రయోజనాన్ని వ్యక్తిగత ప్రయోజనం కంటే ముందుంచడం...ఇవే గాంధేయ విలువలకు నిజమైన అర్థాలు.గాంధీ వర్సెస్ గాడ్సే... ఇది ఇద్దరు వ్యక్తుల కథ కాదుఈ వ్యాసం చివరికి "గాంధీ లేదా గాడ్సే" అనే వ్యక్తుల మధ్య ఎంపికగా చూడాల్సిన అవసరం లేదు. ఇది రెండు ఆలోచనా విధానాల మధ్య మన సమాజం ఎటువైపు నిలుస్తుందనే ప్రశ్న.సత్యమా? అసత్యమా? అహింసా? హింసా?చర్చా? ద్వేషమా?సహనం? అసహనమా?ప్రజాస్వామ్యమా? బలప్రయోగమా? ఈ ప్రశ్నలకు సమాధానం ప్రతి పౌరుడి చేతుల్లో ఉంది.గాంధీజీ ఒకసారి నడిచిన దారిని మళ్లీ అదే విధంగా నడవాల్సిన అవసరం లేదు. కానీ ఆయన చూపించిన విలువలనుఆధునికసమాజానికిఅన్వయించుకోవాల్సిన అవసరం మాత్రంఉంది.నేటిప్రపంచంమారిపోయింది. సాంకేతికత మారింది. రాజకీయాలు మారాయి. ఆర్థిక వ్యవస్థ మారింది. సమాచార [illegible] మారింది.కానీసత్యం,శాంతి,సహనం,మానవత్వంవంటివిలువలకు కాలం చెల్లదు.యువతరం ముందుకు రావాలిఈ గాంధీ జయంతి సందర్భంగా దేశ యువతకు ఒక పిలుపు అవసరం.మీ చేతిలో ఉన్న స్మార్ట్‌ఫోన్‌ను కేవలం వినోదానికి మాత్రమే కాకుండా విజ్ఞానానికి ఉపయోగించండి.మీ ఓటును కేవలం ఒక హక్కుగా కాకుండా బాధ్యతగా చూడండి.మీ భిన్నాభిప్రాయాన్ని ద్వేషంగామార్చకండి.మీనిరసననుహింసగామార్చకండి.మీ ప్రశ్నను వ్యక్తిగత దూషణగా మార్చకండి.మీ స్వేచ్ఛను మరొకరి స్వేచ్ఛను హరించే ఆయుధంగా మార్చకండి.ఎందుకంటే ప్రజాస్వామ్యం మనకు ఇచ్చిన గొప్ప స్వేచ్ఛ---మనకు నచ్చని మాటను కూడా వినగలిగే స్వేచ్ఛ.

గాంధేయ వెలుగు మళ్లీ అవసరం

157వ గాంధీ జయంతి సందర్భంగా దేశం గాంధీజీకి నివాళులు అర్పిస్తుంది. రాజ్‌ఘాట్‌లో ప్రార్థనలు జరుగుతాయి. పాఠశాలల్లోకార్యక్రమాలుజరుగుతాయి. సభలు జరుగుతాయి. ప్రసంగాలు వినిపిస్తాయి. కానీ ఆ రోజు ముగిసిన తర్వాత?మన జీవితాల్లో ఏమైనా మార్పు వస్తుందా?అదే అసలు ప్రశ్న. గాంధీజీని నిజంగా స్మరించాలంటే ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఆగిపోకుండా, ఆయన విలువలను మన జీవితాల్లోకి తీసుకురావాలి.ద్వేషానికి బదులు ప్రేమను,హింసకు బదులు అహింసను,అసత్యానికి బదులు సత్యాన్ని,అసహనానికి బదులు సహనాన్ని, విభజనకు బదులు ఐక్యతను,మౌనానికి బదులు బాధ్యతాయుతమైన ప్రశ్నను ఎంచుకోవాలి.

గాంధీని చంపగలిగారు... కానీ గాంధేయ ఆలోచనను చంపలేకపోయారు.అదే ఆలోచన నేటి భారతదేశంలో మరింత బలంగా నిలవాలంటే యువతరం తన పాత్రను గుర్తించాలి.నవభారత పయనంలో హింస, ద్వేషం, అసహనం అనే చీకట్లను చీల్చుకుంటూ... సత్యం, శాంతి, సహనం, మానవత్వం అనే గాంధేయ వెలుగును నింపే శక్తిగా యువతరం ముందుకు కదలాలి.అదే మహాత్ముడికి మనం అందించే నిజమైన నివాళి.జైహింద్!భారత్ మాతాకీ జై!-- డా. కె.సుధారాణి

ఫ్రీలాన్స్ జర్నలిస్ట్

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి



## 'ప్రాజెక్ట్ వీర్ గాథా--6.0'లో అన్ని పాఠశాలలు పాల్గొ నాలి

డి ర్ ఓ గోవింద్ రాజ్

**నారాయణపేట అక్టోబర్ 1:** భారత ప్రభుత్వం నిర్వహించే ప్రాజెక్ట్ వీర్ గాథా 6.0లో అన్ని పాఠశాలలు పాల్గొనాలని జిల్లా విద్యాధికారి గోవింద్ రాజ్ ఆదేశించారు. ఈ సందర్భంగా 3 నుంచి 12వ తరగతి విద్యార్థులకు అవకాశం ఉందనీ పాఠశాల స్థాయిలో వెంటనే పోటీలు నిర్వహించాలనీ తెలిపారు. భారత ప్రభుత్వ రక్షణ మంత్రిత్వ శాఖ, విద్యా మంత్రిత్వ శాఖ సంయు క్తంగా నిర్వహిస్తున్న 'ప్రాజెక్ట్ వీర్ గాథా--6.0 (2026-- 27)' కార్యక్రమం లో నారాయణపేట జిల్లాలోని అన్ని యాజమాన్యాల పాఠశాలలు తప్పనిసరిగా చురుకుగా పాల్గొనాలని జిల్లా విద్యాశాఖాధికారి తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రభుత్వ, ప్రభుత్వ సహాయ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలలు సహా అన్ని పాఠశాలల్లో చదువు తున్న 3వ తరగతి నుంచి 12వ తరగతి వరకు విద్యా ర్థులు పాల్గొనే అవకాశం ఉందనీ తెలిపారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన వీరులు, గ్యాలంట్రీ అవార్డు గ్రహీతలు, భారతీయ యోధుల ధైర్యసాహసాలు, త్యాగం, దేశభక్తి, వారి జీవితాల నుంచి నేర్చుకోవా ల్సిన విలువలను విద్యార్థు లకు పరిచయం చేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని డీఈఓ తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు నగదుబహుమతిని,సర్టిఫికెట్లు ప్రధానం చేస్తారని తెలిపారు.

## ఆసియా ఒలంపిక్స్ లో స్వర్ణ పథకాల పట్ల నామా జీ హర్షం



**నారాయణపేట అక్టోబర్ 1:** ఆసియా ఒలంపిక్స్ లో భారత్ క్రీడాకారులు ఒకే రోజు నాలుగు స్వర్ణ పథకా లను సాధించడం పట్ల కేంద్ర ప్రభుత్వ అదనపు న్యాయ వాది నందు నామాజీ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. మిక్సుడ్ షూటింగ్ లో రెండు బంగారు పతకా లు,పురుషుల జట్టు సైతం బంగారు పతకం సాధించ డం భారత క్రీడాకారులు పతకాల జాబితాలో దూసు కు పోతుండడం హర్షణీయ మన్నారు. పతకాలు సాధిం చిన క్రీడాకారులకు అభినం దనలు తెలిపారు. ప్రధాని నరేంద్రమోడీ క్రీడాకారులకు మంచి ప్రోత్సాహం అందిస్తు న్నారని దాంతో క్రీడాకారు ల్లో ఉత్సాహం పెరిగిందన్నా రు. క్రీడాకారులకు యావత్ దేశ ప్రజలు మద్దతు పలికి ఒలంపిక్స్ లో అగ్రస్థానంలో నిలుపాలని కోరారు.

## పాలేరు నియోజకవర్గ విద్యుత్ డివిజనల్ ఇంజనీర్ మరియు రెవెన్యూ కార్యాలయాలు ప్రారంభం





**ఖమ్మం, అక్టోబర్,1: లోకల్ గైడ్ :** రెవెన్యూ , సమాచార శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాలేరు నియోజకవర్గ విద్యుత్ వినియోగదారుల సౌకర్యార్థం నూతనంగా నిర్మించిన డివిజనల్ ఇంజనీర్ ఎలక్ట్రికల్ మరియు విద్యుత్ రెవెన్యూ కార్యాలయాలను ఏదులాపురం క్రాస్ రోడ్ లో తరుణి హాట్ ప్రాంతంలో ప్రారంభించారు. ఇప్పటివరకు ఈ కార్యాలయాలు ఖమ్మం టౌన్ లో ఇల్లందు క్రాస్ రోడ్ లో ఉండటం వల్ల పాలేరు ప్రాంత వినియోగదారులకు కొంత అసౌకర్యంగా ఉండేది. ఇప్పుడు అందరికీ అందుబాటులో, దగ్గరగా వరంగల్ క్రాస్ రోడ్డు ప్రాంతానికి కార్యాలయాలు తరలిరావడం వల్ల ఇక్కడి వినియోగదారులకు ఏ విద్యుత్ సమస్యకైనా నేరుగా కలిసే అవకాశం కలుగుతుంది. సిబ్బంది కూడా విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడినప్పుడు, సంబంధిత ప్రాంతానికి త్వరగా చేరుకొని అవకాశం కలుగుతుంది... పాలేరు నియోజకవర్గం విద్యుత్తు సరఫరా పనులకు సమస్యల పరిష్కారం కొరకు 24/7 ఇక్కడ సిబ్బంది అందుబాటులో ఉంటారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ గారు, టీజీ ఎన్ పీడీసీఎల్ డైరెక్టర్ ఆపరేషన్ మధుసూదన్ సూపర్ ఇంటెండింగ్ ఇంజనీర్ ఇనుగుర్తి శ్రీనివాసాచారి , డివిజనల్ ఇంజనీర్ నాగేశ్వరరావు , అకౌంట్స్ ఆఫీసర్ శ్రీధర్ , ఏదులాపురం మార్కెట్ కమిటీ ఛైర్మన్ శ్రీ బైరు హరినాథ్ బాబు , శ్రీ మౌలానా తుంబురు దయాకర్ రెడ్డి , ఏదులాపురం మున్సిపల్ కార్పొరేషన్ వైస్ ఛైర్మన్ నవీన్ గారు, స్థానిక 30 వ వార్డు నెంబర్ దండి శ్రీజ .. విద్యుత్ సిబ్బంది, అనేకమంది వినియోగదారులు పాల్గొన్నారు

## గురుకులంలో జోనల్ అధికారి ఆకస్మిక తనిఖీ

### విద్యార్థినులతో నేరుగా మాట్లాడిన భద్రాద్రి జోన్ జోనల్ అధికారి పి.అపర్ణ



**కారేపల్లి, అక్టోబర్ 1 (లోకల్ గైడ్ న్యూస్):** కారేపల్లిలోని శ్రీకవిత ఇంజనీరింగ్ కళాశాల భవనంలో నిర్వహిస్తున్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల--కళాశాలను భద్రాద్రి జోన్ జోనల్ అధికారి పి.అపర్ణ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో నేరుగా మాట్లాడి విద్యాబోధన, వసతి, భోజనం, ఆరోగ్యం, మౌలిక సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందుతున్నట్లు విద్యార్థినులు తెలిపారు. అనంతరం ప్రథమ సమ్మేటివ్ పరీక్షల నిర్వహణను పరిశీలించిన జోనల్ అధికారి, పరీక్షలు సక్రమంగా జరుగుతున్న తీరును పరిశీలించారు. డైనింగ్ హాల్, వంటగది పరిసరాలను తనిఖీ చేసి పరిశు భ్రత, పారిశుద్ధ్యానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సిబ్బందికి సూచించారు. క్యాంపస్ పరిసరాల్లో పెరిగిన గడ్డిని తొలగించి పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. విద్యార్థినులకు సురక్షితమైన, పరిశుభ్రమైన వాతావరణాన్ని నిరంతరం కల్పించాలని పి.అపర్ణ స్పష్టం చేశారు.

## పట్టభద్రుల ఓటు హక్కుకు నమోదు తప్పనిసరి!

# గుడిపూడి తిరుమల రావు

ఫారం--18 ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవాలి

-- కాంగ్రెస్ నాయకులు తిరుమల రావు



**కారేపల్లి (సింగరేణి), అక్టోబర్ 1 (లోకల్ గైడ్ న్యూస్):** గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడిపూడి తిరుమల రావు కోరారు. అర్హులైన పట్టభద్రులు ఫారం--18 ద్వారా తమ పేర్లను సంబంధిత గ్రాడ్యుయేట్ నియోజకవర్గ ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని సూచించారు. ఎన్నికల సంఘం ఓటర్ సర్వీస్ పోర్టల్ ద్వారా ఫారం--18ను సమర్పించవచ్చని తెలిపారు. దరఖాస్తు సమయంలో వ్యక్తిగత వివరాలు, చిరునామా, విద్యార్హతలకు సంబంధించిన వివరాలను తప్పులు లేకుండా నమోదు చేయడంతో పాటు అవసరమైన ధ్రువపత్రాలను స్పష్టంగా సమర్పించాలని సూచించారు. దరఖాస్తును సమర్పించే ముందు నమోదు చేసిన వివరాలను మరోసారి పరిశీలించుకోవాలని పేర్కొన్నారు. దరఖాస్తు అనంతరం లభించే అంగీకార సంఖ్యను భద్రపరుచుకుని, దరఖాస్తు స్థితిని ఎప్పటికప్పుడు పరిశీలించుకోవాలని తెలిపారు. అర్హత ఉన్నప్పటికీ గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు చేసుకోని వారు నిర్లక్ష్యం చేయకుండా నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని గుడిపూడి తిరుమల రావు కోరారు. ప్రజాస్వామ్య ప్రక్రియలో ఓటు హక్కు కీలకమని, అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకుని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# "వృద్ధులు మన కుటుం బానికి మూలస్తంభాలు

వింధ్య నాయక్

నారాయణపేట అక్టోబర్ 1:వృద్ధులు మన కుటుంబాలకు మూల స్తంబాలని వారి అనుభవం మనకు మార్గదర్శకం అని నారాయణపేట సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్ అన్నారు. నారాయణపేట పట్టణం, మండలం లోని రెవెన్యూ డివిజనల్ కార్యా లయంలో జిల్లా న్యాయ సేవ సంస్థ లీగల్ సర్వీసెస్ సంస్థ సెక్రటరీ వింధ్య నాయక్ సీనియర్ సివిల్ జడ్జి ఆధ్యక్షన గురువారం అంతర్జా తీయ వృద్ధుల దినోత్సవం - (వృద్ధులకు న్యాయ సేవలు) పథకం, 2016 అమలు తీరుపై సమీక్ష ఘనంగా నిర్వహిచా రు. ఈ కార్యక్రమంలో న్యామూర్తి మాట్లాడుతూ అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం ప్రతి సంవ త్సరం అక్టోబర్ 1వ తేదీన జరుపుకుంటారన్నారు. వృద్ధుల గొప్పతనాన్ని, వారి అనుభవాలను గౌరవిస్తూ నారాయణపేట జిల్లా న్యాయ సేవా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో అంది స్తున్న సంక్షేమ పథకాలు, న్యాయ సేవా కార్యక్రమా లపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని కోరారు. డి ఎల్ ఎస్ ఏ ద్వారా అందించే ఉచిత న్యాయ సహాయం పేదలు, మహిళలు, ఎస్సీ/ఎస్టీలు, బాలలు, వికలాంగులు,





బాధితులకు ఉచితంగా న్యాయవాదిని ఏర్పాటు చేస్తారు. కోర్టు ఫీజు కూడా ప్రభుత్వమే భరిస్తుంది. లోక్ అదాలత్: రాజీకి వీలున్న కేసులను లోక్ అదాలత్ ద్వారా త్వరగా, ఎటువంటి ఖర్చు లేకుండా పరిష్కరించడం జరుగు తుందన్నారు. కార్యాలయం, రెండవ అంతస్తు, న్యాయ సేవా సదన్, జిల్లా కోర్టు, నారాయణపేటలో సంప్ర దించవచ్చునని తెలిపారు. ప్రతి ఒక్కరూ న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నారాయణపేటలోని డివిజనల్ అధికారి ఆఫీస్ ఆవరణలో గల లీగల్ ఎయిడ్ క్లినిక్ సీనియర్ సిటిజన్స్ (60 ఏళ్ల పైబడిన వృద్ధులు) న్యాయ సహా యాన్ని సంరక్షణ సేవలను అందిస్తోందన్నారు. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా నడిచే ఈ క్లినిక్ వల్ల కలిగే ప్రయోజనాలు,దీనిని ఎలా వాడుకోవాలో తెలి పారు. సీనియర్ సిటిజన్స్‌కు లభించే ముఖ్య ప్రయోజ నాల గురించి వివరించారు. నారాయణపేటలోని ఆఫీస్ లీగల్ క్లినిక్ కు నేరుగా వెళ్లి అక్కడ అందుబాటులో ఉండే ప్యానెల్ లాయర్ లేదా పారా లీగల్ వాలంటీర్ ని కలిసి మీ సమస్యను వివరించవచ్చు, లిఖితపూర్వక దరఖాస్తు మీ సమస్యను పిల్లల వేధింపులు, ఆస్తి తగాదాలు, భరణం కావాలనే విషయం ఒక తెల్ల కాగితంపై దరఖాస్తుగా రాసి, మీ వయస్సు ధృవీకరణ పత్రం (ఆధార్ కార్డ్) జతచేసి అక్కడ అందజేయాలనీ తెలిపారు. తదుపరి వృద్ధుల కోసం న్యాయ అవగాహన శిబిరం ఆరోగ్య/వైద్య పరీక్షల నిర్వ హించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా సంక్షేమ అధికారి రాజేందర్ , రెవెన్యూ డివిజనల్ అధికారి రమేష్, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కె. లక్ష్మిపతి గౌడ్, క్రాంతి అడ్వకేట్, జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి సిద్దప్ప, డాక్టర్స్, సీనియర్ సిటిజన్స్, అంగన్వాడీ టీచర్స్, ఆశవర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులు, మహిళల అభివృద్ధికి కృషి చేయాలి

జిల్లా కలెక్టర్ ప్రియాంక.



**నారాయణపేట అక్టోబర్ 1:** వృద్ధుల మహిళా స్వయం సహాయక సంఘాలు ఆరోగ్యం, ఆర్థికాభివృద్ధితో పాటు నిరంతర విద్యపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక అన్నారు. అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా గురువారం జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు దారి వద్ద గల వృత్తి నైపుణ్య అభివృద్ధి కేంద్రంలో సెర్ఫ్ ఆధ్వర్యంలో వృద్ధుల మహిళా స్వయం సహాయక సంఘాల కార్యక్రమం నిర్వహించారు. వృద్ధులకు ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. వృద్ధుల మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు పొదుపు అలవాటును కొనసాగిస్తూ, సంఘాల ద్వారా ఆర్థికాభివృద్ధితో పాటు ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధి, నిరంతర విద్యపై కూడా దృష్టి సారించాలని సూచించారు. మహిళా స్వయం సహాయక సంఘాలు రాష్ట్రంలో ఎన్నో సంవత్సరాలుగా విజయవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. మహిళలు ఒక్కొక్క రూపాయి పొదుపు చేసుకుంటూ, బ్యాంకు లావాదేవీలు నిర్వహించి, సంఘాలుగా ఏర్పడి తమ అవసరాలకు అనుగుణంగా ఆర్థిక సహాయం పొందుతూ స్వావలంబన దిశగా ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాల విధానం దేశంలోని పలు రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోందని కలెక్టర్ తెలిపారు. ఇతర రాష్ట్రాల మహిళా సంఘాల ప్రతినిధులు తెలంగాణలోని స్వయం సహాయక సంఘాల పనితీరును అధ్యయనం చేసి, వాటి విధానాలను అనుసరిస్తున్నారని వివరించారు. వృద్ధుల మహిళా స్వయం సహాయక సంఘాలు కేవలం పొదుపు, రుణ కార్యకలాపాలకే పరిమితం కాకుండా మహిళలకు పరస్పర సహకారం, ఆత్మీయత, ఆరోగ్యం తదితర అంశాలపై చర్చించుకునే వేదికగా కూడా ఉపయోగపడాలని కలెక్టర్ సూచించారు. సభ్యులు ఆరోగ్యం, పోషకాహారం, జీవన విధానంపై పరస్పరం అవగాహన కల్పించుకోవడంతో పాటు, తమకు తెలిసిన కుట్టు, అల్లికలు తదితర నైపుణ్యాలను మరింత అభివృద్ధి చేసుకుని అదనపు ఆదాయ మార్గాలను అన్వేషించాలని కోరారు. స్వయం సహాయక సంఘాల సమావేశాలను క్రమం తప్పకుండా, చురుకుగా నిర్వహించేలా సెర్ఫ్, డీపీఎం, డీఆర్డీఏ పీడీ, ఏపీఎంలు తదితర అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ ఆదేశించారు. సంఘాల సభ్యులు సమావేశాల్లో చురుకుగా పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా మొదటి ఆరు నెలల్లో సభ్యుల క్రియాశీల భాగస్వామ్యాన్ని పెంచితే సంఘాల కార్యకలాపాలు మరింత బలోపేతం అవుతాయని తెలిపారు. వయస్సు పెరిగిన తర్వాత చదువు అవసరం లేదనే భావనను విడనాడాలని జిల్లా కలెక్టర్ సూచించారు. కొత్త విషయాలను నేర్చుకోవడానికి వయస్సు ఎప్పుడూ అడ్డంకి కాదని, ప్రతి ఒక్కరూ జీవితాంతం విద్యార్థులుగా ఉండాలని అన్నారు. నిరంతరం కొత్త విషయాలను నేర్చుకోవడం ద్వారా మానసిక చురుకుదనం, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని తెలిపారు. వృద్ధుల మహిళలు ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించే పరీక్షల్లో చురుకుగా పాల్గొనాలని కలెక్టర్ కోరారు. పరీక్షలంటే భయపడాల్సిన అవసరం లేదని, సాధారణ స్థాయిలో నిర్వహించే ఈ పరీక్షల్లో ప్రతి ఒక్కరూ ధైర్యంగా పాల్గొని తమ అభ్యసన సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. మహిళలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ, కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతూ, స్వయం సహాయక సంఘాల సమావేశాల్లో చురుకుగా పాల్గొని సంఘాలను మరింత బలోపేతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. అనంతరం కలెక్టర్ స్వయంగా వృద్ధుల దగ్గరకు వెళ్లి వారిని ఎంతో అప్యాయంగా పలకరించి, యోగ క్షేమాల గురించి అడిగి తెలుసుకున్నారు. వారందరికీ పింఛన్ వస్తుందా లేదా అని వాకబు చేశారు.

ఈ కార్యక్రమంలో డీఆర్డీవో వెంకట్ రాములు, డిప్యూటీ డీ ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ సిద్ధప్ప, సెర్ఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ బాలస్వామి, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అరుంధతి, కోశాధికారి అంజమ్మ, జోగిని వ్యవస్థ నిర్మూలన సంస్థ సభ్యురాలు హాజమ్మ, డీపీ ఎం లు గోవింద్, మాసన్న, ఆరోగ్య శిబిరం వైద్యులు డాక్టర్ నరసింహ రావు సగరి, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఐ ఆర్ రద్దు చేయాలి.

### తొలగించిన ఓట్లను పునరుద్ధరణ చేయాలి.

### వామపక్ష పార్టీ ల డిమాండ్

**నారాయణపేట అక్టోబర్ 1:** ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను దేశవ్యాప్తంగా వెంటనే నిలిపివేయాలనీ డిమాండ్ చేస్తూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నారాయణ పేట్ జిల్లా కేంద్రంలో గురువారం నిరసన కార్యక్ర మం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వెంకట్రాం రెడ్డి, సిపిఐ(ఎమ్ ఎల్ )మాస్ లైన్ జిల్లా నాయకులు కె. కాశినాథ్ మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్ పేరుతో దేశంలో ఓట్ల తొలగింపు జరుగుతున్నది. ఈ ఓట్ల తొలగింపు ప్రక్రియ బిజెపి వ్యతిరేక ఓట్లు, నిజమైన పౌరులపై జరుగుతున్నది. ఎన్నికలు జరిగే రాష్ట్రాలలో ఎస్ ఐ ఆర్ ప్రారంభించి బిజెపి వ్యతిరేక ఓట్లను తొలగిస్తూ ఓటర్ లిస్టులను ప్రచురి స్తున్నారు. ఇలా చేయడం వల్ల ఎన్నికలు జరిగినా ప్రతి రాష్ట్రంలో బిజెపి అధికారం లోకి వస్తున్నది దేశవ్యా ప్తంగా 500 ఓట్లతో ఎమ్మె ల్యేలు 200 మంది బిజెపి ఎమ్మెల్యేలు గెలిచారు అక్కడ తొలగించిన ఓట్లన్నీ బిజెపి వ్యతిరేక ఓట్లే అందు వల్ల వాళ్ళు గెలిచారు అనేది అనేక సర్వేలలో మీడియాలో వస్తున్నది. ఈ విషయంలో ఎన్నికల కమిషనర్ ఏకపక్షంగా వ్యవహరిస్తూ కమిషన్ లోని మిగతా సభ్యులను సంప్రదించకుండా జ్ఞానేష్ కుమార్ గారు ఏకపక్షంగా వ్యవహరిస్తూ ఓట్ల తొలగిం పును ప్రారంభించారు తెలంగాణలో లక్షలాది మంది ఓటర్లకు నోటీసులు జారీ చేస్తున్నారని, నారా యణ పేట్ జిల్లాలో కూడా భారీ సంఖ్యలో నోటీసులు ఇచ్చారని పేర్కొన్నారు. ఓటర్ల జాబితా సవరణ విషయంలో రాజకీయ పార్టీల అభిప్రాయాలను కనీసం తీసుకోకుండా ఎన్నికల ప్రక్రియలో పార దర్శకత పాటించకుండ జ్ఞానేష్ కుమార్ వ్యవహా రిస్తున్నారని అన్నారు. ఎన్నికల కమిషన్‌పై వచ్చిన ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాలనీ డిమాండ్ చేశారు. సర్ ప్రక్రియను నిలిపివేసి, తొలగించిన అర్హులైన ఓటర్ల పేర్లను తిరిగి చేర్చాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వా మ్యవాదులు, లౌకిక శక్తులు, వామపక్ష పార్టీలు కలిసి ఈ అంశంపై దేశవ్యా ప్తంగా ఉద్యమాన్ని ఉధృ తం





చేస్తాయని హెచ్చరిం చారు. ఎన్నికల వ్యవస్థలో ప్రజల విశ్వాసాన్ని కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎమ్ ఎల్ ) జిల్లా నాయకులు బోయిన్ పల్లి రాము, బి నర్సింహా, సీఐటీయూ జిల్లా కార్యదర్శి బల్ రామ్, సిపిఐ జిల్లా నాయకులు నర్సిములు మాట్లాడారు. మాస్ లైన్ నాయకులు అంజనేయు లు, హాజీ, కెంచి నారాయ ణ, రఫీ, సీఐటీయూ నాయకులు నరహరి తదితరులు పాల్గొన్నారు.

## గురవయ్యకు సుడా ఛైర్మన్ నివాళి

### విశ్వనాథపల్లిలో పెద్దకర్మ కార్యక్రమానికి హాజరైన పువ్వాళ్ల దుర్గ ప్రసాద్



**కారేపల్లి, అక్టోబర్ 1 (లోకల్ గైడ్ న్యూస్):** కారేపల్లి మండలం విశ్వనాథపల్లి గ్రామానికి చెందిన వల్లభనేని గురవయ్య పెద్దకర్మ కార్యక్రమానికి ఖమ్మం సుడా ఛైర్మన్ పువ్వాళ్ల దుర్గ ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గురవయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి గురవయ్య మృతికి సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. గురవయ్యతో తనకున్న పరిచయాన్ని, ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, పుచ్చకాయల వీరభద్రం, నల్లమోతు రవి, వడ్లమూడి గోపాల్‌రావు తదితరులు పాల్గొని గురవయ్య చిత్రపటానికి నివాళులర్పించారు.

## కాంగ్రెస్ నేత గోపిశెట్టి వెంకటేశ్వర్లును పరామర్శించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి..



**తల్లాడ: లోకల్ గైడ్ :** పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గోపిశెట్టి వెంకటేశ్వర్లును రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఇండస్ట్రియల్ ఛైర్మన్ మువ్వా విజయబాబు పరామర్శించారు. గత కొన్ని రోజులుగా అనారో గ్యంతో బాధపడుతున్న ఆయనను మంత్రి పొంగులేటి పరామర్శించి ధైర్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గోపిశెట్టి కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించి యోగా క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ తల్లాడ పట్టణ అధ్యక్షులు, నీలాద్రి ఆలయ డైరెక్టర్ దగ్గుల నాగిరెడ్డిని పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొర్రా రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు గొడుగునూరు లక్ష్మారెడ్డి, తుమ్మలపల్లి రమేష్, ఎర్రి నరసింహారావు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక



## క్లినికల్ శిక్షణ కొరకు అక్టోబర్ 15లోగా దరఖాస్తు చేసుకోవాలి...

# జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవిబాబు

**ఖమ్మం, అక్టోబర్– 01: లోకల్ గైడ్ :** ఇంటర్మీడియట్ ఎం.ఎల్.టి. ఒకేషనల్ కోర్సులో మార్చి 2024 సంవత్సరం నుండి ఉత్తీర్ణులైన విద్యార్థిని, విద్యార్థులకు క్లినికల్ శిక్షణ ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో అందించనున్నట్లు, శిక్షణకు ఎంపికైన వారు వెయ్యి రూపాయలు డి.డి. రూపంలో చెల్లించాలని, గతంలో దరఖాస్తు చేసుకోని, ఎంపిక కాని వారు కూడా తాజాగా దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కే. రవి బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల విద్యార్థినీ, విద్యార్థులు తమ బయోడేటా ఫారంతో పాటు పది రూపాయల పోస్టల్ స్టాంప్ అతికించిన స్వంత చిరునామా కవర్, సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలను జతపరిచి సమీకృత జిల్లా కలెక్టర్ లోని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయంలో అక్టోబర్ 15లోగా అందజేయాలని రవిబాబు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# దూర్వా శ్రీనివాస్కు నివాళులు



**అదిలాబాద్ లోకల్ గైడ్ అక్టోబర్ 1 :** దుర్వ శ్రీనివాస్ ౖాణ దీపార్పణ కార్యక్రమంలో నివాళులు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన వ్యాయామ ఉపాధ్యాయులు మాతో కలిసి పనిచేసిన మిత్రుడు, దివంగత దుర్వ శ్రీనివాస్ గారు, ౖాణ అకాల మరణం పట్ల వ్యాయామ ఉపాధ్యాయులు తీవ్ర దిగ్భ్రాంతి మరియు సంతాపం వ్యక్తం చేశారు. దీపార్పణ కార్యక్రమంలో శ్రీనివాస్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, కుటుంబానికి తమ వంతుగా ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయులు మాట్లాడుతూ "మాతో కలిసి పనిచేసిన మిత్రుడు శ్రీనివాస్ గారి అకాల మరణం మా అందరికీ తీరని లోటు. వారి కుటుంబానికి ఈ కష్ట సమయంలో మా వంతుగా తోడుగా నిలుస్తాం. వారి పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో స్థిరపడేందుకు, కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలిచేందుకు మా వంతు సాయ సహకారాలు అందిస్తామని" తెలిపారు. శ్రీనివాస్ గారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని కోరారు. దివంగత శ్రీనివాస్ గారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ ఆఫీసర్ మాడవి శేకు, నోడల్ ఆఫీసర్ మీనా రెడ్డి, బిక్కు, చొక్కారావు, జి. లక్ష్మణ్, వెంకటేశ్వర్ రావు, కృష్ణమూర్తి, మంగవతి, రాజేందర్, ఈశ్వర్, శుభాష్, శ్రీనివాస్ లక్ష్మణ్, నాగోరావు, జల్పత్. యోగేష్,తదితర వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొని నివాళులు అర్పించారు.

# నిరుపేదలకు నిత్యం అన్నదానం చేస్తున్న

**హర్ష కేతన్ స్వచ్ఛంద సేవ ఫౌండేషన్ ప్రజా సేవకుడు**

**కూరపాటి సురేష్ చమార్**



**మధిర, అక్టోబర్ 1: లోకల్ గైడ్ :** ఆకలి తో ఎవరు బాధ పడకూడదు.. అన్ని దానాలు కన్న "అన్నదానం "మిన్న మానవసేవే –మాధవసేవ అన్నట్లు ఇటీవల మధిర లో నూతన ము గా హర్ష కేతాన్ సేవా ఫౌండేషన్ ఏర్పాటు చేసిన నూతన సామాజిక సేవకుడు మధిర కు చెందిన కూరపాటి సురేష్ చమర్ ఈరోజు వినాయకుడి గుడి నుండి శివాలయం వీధుల్లో ఉన్న నిరుపేదలకు భోజనం అందించాము ఈరోజు 50 మందికి నిరుపేదలకు భోజనం అందించడం జరిగినది ఆధ్వర్యంలో తానే స్వయంగా భోజనం తయారు చేసి వీధి వీధి తిరిగి నిరుపేదలకు భోజనం అందించాం మధిర పట్టణ ప్రాంతం లో వివిధ ప్రాంతల్లో వున్నా అనాధ లు చంచరా జాతులు, నిరు పేద లుకు తన వంతు గా అన్న దానం చేసి మానవత్వం చాటుకున్నారు అంతే కాకుండా మీ అందించే సహాయ సహకారాలతో మా సంస్థ ద్వారా మరి ఇంక ఎంతోమంది కి ఆకలి తీర్చేందుకు ముందుకు రావాలని కోరుతున్నాం నిత్యం అన్నదానం కార్యక్రమంలో భాగంగా నిరుపేదలకి నాతో పాటు భోజనం పంపిణీ కి సహాయం చేసిన వారు చింతిరాల పవన్ గారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాం .

ప్రజా సేవకుడు కూరపాటి సురేష్ చమార్ 9493766918 ,9059133918

# ఎమ్మెల్యే రాందాస్ నాయక్కు మంత్రి పదవి..

# ప్రజల ఆకాంక్ష :ఎన్ఆర్ఐ తిరుమలరావు

**మంత్రి పదవికి తగిన నాయకత్వ లక్షణాలు మెండుగా ఉన్నాయి: ఎన్ఆర్ఐ గుడిపూడి తిరుమలరావు**



**కారేపల్లి (సింగరేణి ), అక్టోబర్ 1 (లోకల్ గైడ్ న్యూస్):** వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్కు రాబోయే మంత్రివర్గ విస్తరణలో మంత్రి పదవి కేటాయించాలని సింగరేణి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎన్ఆర్ఐ గుడిపూడి తిరుమలరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సింగరేణి మండలంతో పాటు వైరా నియోజకవర్గ ప్రజల ఆకాంక్షను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. తిరుమలరావు మాట్లాడుతూ.. రాందాస్ నాయక్కు మంత్రి పదవికి తగిన నాయకత్వ లక్షణాలు మెండుగా ఉన్నాయని అన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ పేదలు, గిరిజనులు, రైతులు, మహిళలు, యువత సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రజలతో మమేకమై పనిచేస్తూ నియోజకవర్గంలో తనదైన శైలిలో ప్రజా సమస్యలపై స్పందిస్తున్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన అనంతరం వైరా నియోజకవర్గంలో రహదారులు, తాగునీరు, విద్య, వైద్యం, విద్యుత్, వ్యవసాయం, గిరిజన ప్రాంతాల మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన సౌకర్యాల కల్పన కోసం సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేస్తూ అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళు తున్నారని తెలిపారు. ముఖ్యంగా గిరిజనులు, వెనుకబడిన వర్గాల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో ఎమ్మెల్యే చొరవ చూపుతున్నారని తిరుమలరావు అన్నారు. నియోజకవర్గ ప్రజల అవసరాలు, స్థానిక సమస్యలపై అవగాహన కలిగిన రాందాస్ నాయక్కు మంత్రివర్గంలో అవకాశం కల్పిస్తే వైరా నియోజకవర్గానికి మరింత ప్రాధాన్యం లభిస్తుందని పేర్కొన్నారు. సింగరేణి మండలంతో పాటు వైరా నియోజకవర్గ ప్రజల ఆకాంక్షను ప్రభుత్వం గౌరవించి మాలోత్ రాందాస్ నాయక్కు మంత్రి పదవి కేటాయించాలని గుడిపూడి తిరుమలరావు కోరారు.

# జ్ఞాపకాల్లో 'కలం యోధుడు' టీకే రమేష్

**కన్నీటి పర్యంతమైన కుటుంబ సభ్యులు, పాత్రికేయ మిత్రులు**




**పెద్దపల్లి జిల్లా అక్టోబర్ 01 (లోకల్ గైడ్) :** సుల్తానాబాద్కు చెందిన సీనియర్ జర్నలిస్టు టీకే రమేష్ అకాల మరణం జర్నలిజం రంగానికి, సుల్తానాబాద్ ప్రజలకు తీరని లోటని పలువురు ప్రముఖులు, పాత్రికేయ మిత్రులు పేర్కొన్నారు. రమేష్ 9వ రోజు కార్యక్రమాన్ని సుల్తానాబాద్లో కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఏసీపీ, డీఎస్పీ గట్ల మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, రమేష్ చిత్రపటానికి పూలమాల వేసి దీప ప్రజ్వలనతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమేష్తో ఉన్న ఆత్మీయ అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ కుటుంబ సభ్యులు, సన్నిహితులు, తోటి జర్నలిస్టులు కన్నీటి పర్యంతమయ్యారు. రమేష్ భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన మచ్చలేని జ్ఞాపకాలు, చూపించిన ప్రేమానురాగాలు ఎప్పటికీ మాతోనే ఉంటాయి అంటూ తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. వార్త కోసం కాదు వాస్తవం కోసం నిలిచిన కలం జర్నలిజం రంగంలో టీకే రమేష్ అందించిన సేవలను ఈ సందర్భంగా పలువురు స్మరించుకున్నారు. గ్రామీణ ప్రాంతాల సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో, ప్రజల గొంతుకగా నిలవడంలో ఆయన చూపిన చొరవను గుర్తుచేశారు. వృత్తిపట్ల అంకితభావంతో పనిచేసిన రమేష్ అకాల మరణం జర్నలిజం రంగానికి, సన్నిహితులకు తీరని లోటని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులు, జర్నలిస్టు మిత్రులు, బంధువులు రమేష్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. మనిషి దూరమైనా మంచి మనసుతో చేసిన సేవలు, మిగిల్చిన జ్ఞాపకాలు మాత్రం ఎప్పటికీ నిలిచిపోతాయని పలువురు పేర్కొన్నారు.

# పాలేరు నియోజకవర్గంలో విద్యుత్ రంగ అభివృద్ధికి రూ. 205 కోట్లు...

**రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**32 నెలల్లో విద్యుత్ రంగ మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి**

**సబ్‌స్టేషన్లు, హైటెన్షన్ వైర్ల మార్పిడి, కొత్త విద్యుత్ లైన్లు, స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుకు నిధులు**

**70 శాతం పనులు పూర్తి... మిగిలిన పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి**

**ఏదులాపురం మున్సిపాలిటీలో డివిజన్ ఈఆర్ఓ కార్యాలయం ప్రారంభించిన మంత్రి పొంగులేటి**



**ఖమ్మం/ఏదులాపురం, అక్టోబర్ -1: లోకల్ గైడ్ :** పాలేరు నియోజకవర్గంలో విద్యుత్ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు గత 34 నెలల్లో రూ. 205 కోట్ల నిధులు మంజూరు చేసి వివిధ అభివృద్ధి పనులు చేపట్టినట్లు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. గురువారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని తరుణి హాట్లో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, సిపి సునీల్ దత్ లతో కలిసి డివిజన్ ఈఆర్ఓ కార్యాలయాన్ని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ పాలేరు నియోజక వర్గంలో విద్యుత్ సబ్‌స్టేషన్ల నిర్మాణం, హైటెన్షన్ విద్యుత్ వైర్ల మార్పిడి, కొత్త విద్యుత్ లైన్లు, విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు వంటి పనులకు రూ. 205 కోట్ల నిధులు కేటాయించినట్లు తెలిపారు. చేపట్టిన పనుల్లో ఇప్పటికే 70 శాతం పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులను కూడా వేగవంతంగా పూర్తి చేస్తున్నామని అన్నారు. ప్రజలకు ఉచిత విద్యుత్ అందించడం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రత్యేకత అని మంత్రి అన్నారు. రైతులకు ఉచిత విద్యుత్ అందించే కార్యక్రమాన్ని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రారంభించారని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కష్టాలను అర్థం చేసుకుని ఉచిత విద్యుత్ పథకాన్ని కొనసాగిస్తోందని తెలిపారు. ప్రస్తుతం గృహ వినియోగదారులకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని విద్యుత్ శాఖకు ప్రభుత్వం మరిన్ని నిధులు కేటాయిస్తోందని, విద్యుత్ రంగంలో మౌలిక వసతులను మరింత బలోపేతం చేస్తున్నామని తెలిపారు. ప్రతిపక్ష నాయకులు విద్యుత్ రంగంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి అన్నారు. భద్రాద్రి, యాదాద్రి విద్యుత్ ప్రాజెక్టులు గత ప్రభుత్వ హయాంలో పూర్తి కాలేదని, తమ ప్రభుత్వం వాటిని పూర్తి చేసి విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించిందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఒక మెగావాట్ విద్యుత్ ఉత్పత్తికి అధిక వ్యయం జరిగిన అంశాలను సరిదిద్దుతూ విద్యుత్ రంగంలో సంస్కరణలు చేపడుతున్నామని చెప్పారు. తెలంగాణ విద్యుత్ రంగాన్ని దేశంలోనే అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి తెలిపారు. భవిష్యత్ విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని గ్రీన్ పవర్ ఉత్పత్తికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ప్రజలకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ అందించడంతో పాటు, విద్యుత్ రంగంలో మౌలిక వసతుల అభివృద్ధి, ఉత్పత్తి సామర్థ్యం పెంపు, గ్రీన్ పవర్కు ప్రాధాన్యత కల్పించడం ద్వారా తెలంగాణ ను విద్యుత్ రంగంలో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాసా చారి, ఆర్ అండ్ బి ఎస్ఇ యుగంధర్ రావు, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, ఏదులాపురం మునిసిపల్ కమీషనర్ ఏ. శ్రీనివాస రెడ్డి, మునిసిపల్ వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయానికే వన్నెతెచ్చిన మహోన్నత వ్యక్తి బిరుదు

**బడుగు బలహీన వర్గాల నేత**

**ఘనంగా స్వర్గీయ బిరుదు 76 జయంతి వేడుకలు**

**ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు**





**పెద్దపల్లి జిల్లా అక్టోబర్ 01 (లోకల్ గైడ్) :** సుల్తానాబాద్ మండల కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ముందు మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు చౌరస్తా వద్ద రాజమల్లు జయంతిని పురస్కరించుకొని వారి కుటుంబ సభ్యులతో కలిసి వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం కేక్ కట్ చేసి 76వ జన్మదిన వేడుకలను నిర్వహించి స్వీట్లు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ సుల్తానాబాద్ మండల కేంద్రంలో జన్మించిన రాజమల్లు తన రాజకీయ ప్రస్థానాన్ని కారబోరుగా ప్రారంభించి సర్పంచ్ ఎంపీపీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులుగా అనేక పదవులను అనుభవించి రాజకీయాలలో తనదైన ముద్రను వేసి నియోజకవర్గ వ్యాప్తంగా అనుచర గణంతోపాటు అభిమానులను సంపాదించుకున్న మహోన్నత వ్యక్తి బిరుదు రాజమల్లు అని కొనియాడారు. నేడు రాజమల్లు తో రాజకీయ ప్రస్థానం చేసిన అనేకమంది వివిధ పదవులలో ఉన్నారని గుర్తు చేశారు. తాను రాజ మల్లన్న కు ప్రేయ శిష్యుడిని అని అన్నారు. అవినీతికి తావు లేకుండా పాలనను అందించిన వ్యక్తి అని కొనియాడారు. నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా సేవలందించిన వ్యక్తిని గుర్తు చేశారు. వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. అనంతరం గత పది సంవత్సరాలుగా రాజమల్లు జయంతిని పురస్కరించుకొని నిరుపేదలకు అందిస్తున్న చీరేలు మున్సిపల్ కార్యాలయ సిబ్బందికి అందించారు. ఈ కార్యక్రమంలో బిరుదు రాజమల్లు సతీమణి సుశీల తో పాటు మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో అనుచర గణం అభిమానులు వివిధ గ్రామాల సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, లు, మార్కెట్ కమిటీ చైర్మన్ మినపాల ప్రకాష్ రావు, లు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భరతమాత సేవలో నిరంతరం ఏ బి వి పి

**జిల్లా కన్వీనర్ సంతోష్**



**నారాయణపేట అక్టోబర్ 1:** భరతమాత సేవలో నిరంతరం ఏ బి వి పి నిరంతరం పనిచేస్తుందని జిల్లా కన్వీనర్ సంతోష్ అన్నారు. గురువారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నారాయణపేట నగర శాఖ ఆధ్వర్యంలో నూతన నగర కమిటీని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో జిల్లా కన్వీనర్ సతీష్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. నూతన నగర కార్యదర్శిగా అరుణ్ కుమార్,మిగతా నగర బాధ్యతలను కూడా కార్యకర్తలను ఎన్నుకోవడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా కన్వీన ర్ సతీష్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఇంకెన్నో విద్యార్థుల సమస్యల పైన నిరంతరం పోరాడుతూ విద్యార్థుల సమస్యలను తీరుస్తూ యొక్క నారాయ ణపేట పట్టణాన్ని ఏబీవీపీ ముందుండి నడిపించాలని అన్నారు. ఈ యొక్క నూత న కమిటీ అభివృద్ధి దిశపై విద్యార్థులు నడిపించాలని దేశ పురోగతికి దేశ అభివృ ద్ధికి నిరంతరం సేవలు చేస్తూ ఉండాలని ఎప్పుడూ సదా భరతమాత సేవలో ఏబీవీపీ కార్యకర్తలు ఉంటా మని అర్ధరాత్రి అయినా సరే అన్నా ఆపద అంటే మేమున్నామంటూ ముందుకు వచ్చే ఏకైక సంస్థ ఏదైనా ఉందంటే అది అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ అని తెలిపారు. భారతదేశంలోని అతి పెద్ద ఆర్గనైజేషన్ ఏదైనా ఉందం టే అది ఏబీవీపీ అని తెలిపారు.రాబోవు రోజుల్లో కూడా విద్యార్థులకు అండ గా ఉంటాం వారి సమస్యల ను నిరంతరం తీర్చే దిశగా ముందుండి నడిపిస్తుందని తెలియజేశారు. అలాగే ఎబివిపి అంటే ధర్నాలు రాస్తారోకోలు కాదు సేవా కార్యక్రమాలు కూడా చేస్తుందన్నారు.రక్తదాన శిబిరాలు, విద్యార్థులకు ఆటలు,పాటలు, ఎస్ ఎఫ్ ఎస్ అనే వింగ్ ద్వారా కూడా చెట్లు నాటే కార్య క్రమం,పేద విద్యార్థులను చదివించడం, స్వచ్ఛభారత్ లాంటి కార్యక్రమాలు చేపట్టడం, వరద ముంపు ప్రమాదాలు సంభవించిన పుడు కూడా ఏబీవీపీ ముందుండి మరి ఆ యొక్క పేద ప్రజలకు నిరం తరం అండగా ఉంటుందని తెలియజేశారు.అలాగే నేడు ఎన్నుకున్నటువంటి నూతన కమిటీ ఇలాంటి ఎన్నో సేవా కార్యక్రమా లను, విద్యార్థులు ఎబివిపి పైన పెట్టిన నమ్మకాన్ని, విశ్వాసాన్ని అలానే కొనసాగిస్తూ ఎప్పుడు విద్యార్థులకు అండగా ఉండాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో పూర్వ జిల్లా నరేష్, ఇంతియాజ్, తరుణ్, జశ్వంత్, అక్షర, అభి, రోహిత్, విష్ణు, వైష్ణవి, మొదలగు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# 92వ్వ రోజుకు చేరిన లయన్స్ క్లబ్ 'అన్న దానం'




**నారాయణపేట అక్టోబర్ 1 :** మానవ సేవే మాధవ సేవ అనే లక్ష్యంతో లయ న్స్ క్లబ్ ఆఫ్ నారాయ ణపేట్ల ఆధ్వర్యంలో ఏడాది పాటు నిర్వహిస్తున్న విల్స్ అండ్ మిల్స్ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న అన్నదానము కార్యక్రమ ము గురువారం వారం నాటికి 92 వ రోజు కు చేరుకుంది. లైన్స్ క్లబ్ అధ్యక్షులు రవి కుమార్ గౌడ్ ఆధ్వర్యం లో కొనసాగింతోంది.లయన్ శ్రీ కిషన్ లాహోటి అన్నదానం స్పాన్సర్ చేశారు. ఈఅన్న దాన కార్యక్రమం చౌరస్తా లో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంబించా రు.ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రవికుమార్ గౌడ్ మాట్లాడుతూ సమా జంలో అవసర మైన వారికి అండగా నిలవడం, సామా జిక బాధ్యత గా భావి స్తూ,లయన్స్ క్లబ్ ద్వారా సేవా కార్య క్రమాలు కొన సాగిస్తున్నామని తెలి పారు.ఈ కార్యక్ర మంలో లయన్స్ క్లబ్ శ్రీనివాస్ లాహోటి,కన్నా జగదీష్, పుత్పాక్ రమేష్, డాక్టర్ సచిన్ , కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# వయో వృద్ధుల సంక్షేమానికి లైన్స్ క్లబ్ అండా



**నారాయణపేట అక్టోబర్ 1:** వయోవృద్ధుల సంక్షేమం కోసం నారాయణపేట లైన్స్ క్లబ్ అండగా ఉంటుందని క్లబ్ అధ్యక్షుడు రవికుమార్ గౌడ్ స్పష్టం చేశారు. గురు వారం స్థానిక ఆర్డీఓ కార్యా లయం లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రవికుమార్ గౌడ్ వృద్ధులను సన్మా నించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వయో వృద్ధుల సంక్షేమానికి లైన్స్ క్లబ్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు లైన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## గ్రామ పాలన అధికారుల కృతజ్ఞత

## సభకు హాజరు కావలసిందిగా జగ్గారెడ్డికి ఆహ్వానం



**లోకల్ గైడ్ /సంగారెడ్డి :** గ్రామ పాలన అధికా రులుగా నియామకం జరిగి సంవ త్సరం పూర్తవు తున్న సందర్భంగా శుక్రవారం సంగారెడ్డి లో నిర్వహిస్తున్న కృతజ్ఞత సభ కు హాజరు కావాలని జిపివో ల సంఘం నాయకులు జగ్గారెడ్డి ని అహ్వానిం చారు.గురు వారం ఐబీ గెస్ట్ హౌస్ లో కలిసి ఈ మేరకు ఆహ్వానం పలికారు. గత ప్రభుత్వం లో విఆర్వో వ్యవస్థ ను చిన్నా భిన్నం చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం లో తిరిగి తమ స్వంత శాఖలకు వచ్చామని జగ్గారెడ్డి కి వివరించారు. ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వానికి కృతజ్ఞత తెలియజేస్తూ సభ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిపివో ల కు జగ్గారెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిపివో ల సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, సహాయ కార్యదర్శి , సుజాత లు , నాయకులు బొంగుల రవి, కూన సంతోష్ , మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ హఫీజ్, టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కిరణ్ గౌడ్ లు పాల్గొన్నారు.

## తెలంగాణ కీర్తిని ప్రపంచ పుటల్లో నిలిపిన పెద్దపల్లి జిల్లా క్రీడాకారిణి





**పెద్దపల్లి జిల్లా అక్టోబర్ 01 (లోకల్ గైడ్) :** పెద్దపల్లి ఎలిగేడు మండలం సుల్తానాపూర్ గ్రామానికి చెందిన తనిపార్తి చికిత రావు ఆర్చరీ క్రీడలో స్వర్ణ పతకం సాధించి తెలంగాణ కీర్తి నీ ప్రపంచ పుటల్లో నిలిపింది. ఆసియా క్రీడల్లో తెలుగు తేజం మరోసారి సత్తా చాటింది. 2026 ఆసియా క్రీడల్లో ఆర్చరీలో రెండు స్వర్ణ పతకాలు సాధించి తెలంగాణకు గౌరవం తెచ్చింది. పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం సుల్తానాపూర్కు చెందిన తానిపర్తి చికిత ఈ ఘనత సాధించింది. ఆర్చరీ మహిళల కాంపౌండ్ టీమ్ ఈవెంట్లో తానిపర్తి చికిత, జ్యోతి సురేఖ వెన్నం, ప్రీతికా ప్రదీప్‌లతో కూడిన భారత బృందం చైనాపై 238–234 తేడాతో విజయం సాధించి స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది. ఈ క్రమంలో ప్రపంచ రికార్డును కూడా సమం చేసింది. కాంపౌండ్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్లో చికిత, సాహిల్ జాదవ్ జోడీ షూట్ ఆఫ్‌లో దక్షిణ కొరియాపై విజయం సాధించి బంగారు పతకం సొంతం చేసుకుంది. దీంతో పాటు లాస్ ఏంజిల్స్ 2028 ఒలింపిక్స్ కోటాను కూడా దక్కించుకుంది. ఆసియా క్రీడల్లో రెండు స్వర్ణాలు సాధించిన చికితను జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు అభినందిస్తున్నారు. చికిత 2025లో జరిగిన ప్రపంచ యువ ఆర్చరీ ఛాంపియన్‌షిప్ అండర్–21 మహిళల వ్యక్తిగత కాంపౌండ్ విభాగంలో స్వర్ణ పతకం సాధించింది. ఈ టైటిల్ గెలుచుకున్న తొలి భారతీయ మహిళా ఆర్చర్‌గా రికార్డు సృష్టించింది. 2023లో జరిగిన జాతీయ క్రీడల్లో తెలంగాణ తరపున పాల్గొని మహిళల విభాగంలో స్వర్ణ పతకం సాధించింది.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి




# గీతంలో జాతీయ ఫార్మసీ వారోత్సవాలు.. ఏఎంఆర్ పై అవగాహన కార్యక్రమాలు

రుద్రారం జెడ్పీహెచ్ఎస్ లో గీతం ఎన్ సిసి ఆధ్వర్యంలో స్వచ్ఛతా కార్యక్రమం




**పఠాన్ చేరు, అక్టోబర్ 1 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ లో గురువారం (అక్టోబర్ 1, 2026) రెండు కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలో ప్రపంచ ఫార్మసిస్ట్ దినోత్సవం, జాతీయ ఫార్మసీ వారోత్సవాలు-2026 ను యాంటీమైక్రోబయల్ నిరోధకతను ఎదుర్కోవడం' (ఏఎంఆర్) అనే ఇతివృత్తంతో నిర్వహించారు. ఇందులో భాగంగా ఫార్మా క్విజ్, సైంటిఫిక్ పోస్టర్ ప్రజెంటేషన్, డిజిటల్ రీల్స్ మేకింగ్, నుక్కడ్ నాటక్ (వీధి నాటకం), సైటూన్స్ (సైన్స్ కార్టూన్లు), కరపత్రాల రూపకల్పన పోటీలు నిర్వహించారు. విద్యార్థుల సృజనాత్మకత, శాస్త్రీయ పరిజ్ఞానాన్ని ప్రదర్శించేలా ఈ పోటీలు ఉపయోగపడ్డాయి. ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. శివకుమార్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేశారు. "రుద్రారం జెడ్పీహెచ్ఎస్ లో" గీతం ఎన్ సి సి క్యాడెట్లు, సిబ్బంది రుద్రారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఒక గంట, అంతా కలిసి' సామూహిక పరిశుభ్రతా కార్యక్రమం నిర్వహించారు. పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన, సుస్థిర పర్యావరణం, పౌర బాధ్యతపై అవగాహన కల్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు క్యాడెట్లను స్వాగతించి అభినందించారు. ఈ కార్యక్రమాన్ని క్రీడా విభాగం కోచ్ లు, సిబ్బంది సహకారంతో గీతం హైదరాబాద్ ఎన్ సి సి యూనిట్ సమన్వయకర్త లెఫ్టినెంట్ అజయ్ కుమార్ సమన్వయం చేసి పర్యవేక్షించారు.

# సుల్తానాబాద్ రూరల్ మండల దళిత మోర్చా అధ్యక్షుడిగా వరికిల్ల నాగభూషణం



**పెద్దపల్లి జిల్లా అక్టోబర్ 01 (లోకల్ గైడ్) :** భారతీయ జనతా పార్టీ సుల్తానాబాద్ రూరల్ మండల దళిత మోర్చా అధ్యక్షుడిగా చిన్నబొంకూర్ గ్రామానికి చెందిన వరికిల్ల నాగభూషణంను నియమించినట్లు బీజేపీ సుల్తానాబాద్ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన దళిత మోర్చా మండల అధ్యక్షులు వరికిల్ల నాగభూషణం మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యత అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తన నియామకానికి కృషి చేసిన బీజేపీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి, దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కాంతి కిరణ్, దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు మచ్చ విశ్వాస్, బీజేపీ సుల్తానాబాద్ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్తో పాటు పార్టీ నాయకులు,కార్యకర్తలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.పార్టీ తనపై ఉంచిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ, దళిత సమాజ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని నాగభూషణం పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తానని తెలిపారు.

# చెడు అలవాట్లకు చెక్.. కారేపల్లి మాంటిస్సోరి స్కూల్ విద్యార్థుల సందేశం

విద్యార్థులకు మంచి అలవాట్లపై అవగాహన కల్పించిన : ప్రిన్సిపాల్ మినీ జోజో






**కారేపల్లి, అక్టోబర్ 1 (లోకల్ గైడ్ న్యూస్):** కారేపల్లి మాంటిస్సోరి స్కూల్లో ప్రిన్సిపాల్ మినీ జోజో ఆధ్వర్యంలో విద్యార్థులకు మాదకద్రవ్యాలు, ధూమపానం, ఇతర చెడు అలవాట్లపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని చిన్ననాటి నుంచే మంచి అలవాట్లను అలవరచుకోవాల్సిన అవసరాన్ని ఆమె వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడిన మినీ జోజో.. మాదకద్రవ్యాలు, ధూమపానం వంటి అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. ఆరోగ్యకరమైన జీవన విధానం, మంచి విద్య, క్రమశిక్షణ, మంచి స్నేహాలను అలవరచుకుంటే జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని తెలిపారు. అవగాహనలో భాగంగా విద్యార్థులు "మాదకద్రవ్యాలకు నో చెప్పండి.. కలలను నాశనం చేసుకోకండి", "ధూమపానానికి దూరంగా ఉండండి.. సురక్షితంగా ఉండండి", "ఆరోగ్యాన్ని కాపాడుకోండి.. దృఢంగా ఉండండి", "మంచి విద్యతో ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోండి" వంటి సందేశాలతో ప్లకార్డులు ప్రదర్శించారు. విద్యార్థులు చెడు అలవాట్లకు ఆకర్షితులు కాకుండా, ఆరోగ్యం--విద్య--క్రమశిక్షణకు ప్రాధాన్యం ఇచ్చేలా నిరంతరం అవగాహన కల్పిస్తామని ప్రిన్సిపాల్ మినీ జోజో తెలిపారు. విద్యార్థుల్లో సామాజిక బాధ్యత, ఆరోగ్యంపై చైతన్యం పెంపొందించడమే కార్యక్రమం లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పి.ఎం. సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

మూడు రోజులు ప్రత్యేక సేవా శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.

డి ఈ రాజు



**(లోకల్ గైడ్ న్యూస్): నారాయణపేట అక్టోబర్ 1:** నారాయణపేట జిల్లా కేంద్రంలో ని విద్యుత్తు సర్కిల్ కార్యాలయం ఆవరణలో అక్టోబర్ 2 నుండి 4 వరకు మూడు రోజులు పి.ఎం. సూర్య ఘర్ మూఫ్త్ బిజ్లీ యోజన పథకానికి అర్హులైన లబ్ధిదా రులు ఈ పథకంలో భాగ స్వాములయ్యేందుకు నారాయణపేట జిల్లా కేంద్రంలో మూడు రోజులు సేవా సేతు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు స్థానిక టేక్నికల్ డి.ఈ. రాజు నాయక్ ఓ ప్రకటనలో తెలిపారు. అర్హులైన లబ్ధిదా రులకు ఈ శిబిరంలో ఆన్లై న్లోనే దరఖాస్తు చేసుకునే వేసులుబాటు కల్పించను న్నారు. నారాయణపేట జిల్లా ప్రజలు , వివిధ మండలాల్లో అర్హులైన లబ్ధిదారులు ఈ శిబిరానికి వచ్చి ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల ని డి. ఈ. రాజు నాయక్ కోరారు. ఈ శిబిరంలో సంబంధిత బ్యాంకు అధికా రులు సైతం అందుబాటు లో ఉంటారని చెప్పారు. టి.జీ. రేడ్కో తో పాటు భారత ప్రభుత్వ నూతన మరియు పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ ( ఎంఎన్ఆర్ఇ) ఆదేశాల మేరకు ఈ కార్యక్రమంలో టీజీ రేడ్కో జిల్లా యంత్రాం గం,పరిపాలన విభాగాల అధికారులు , బ్యాంకు అధికారులు ఎంప్యానేల్డ్ వెండర్లతో సమన్వయం చేసుకొని డివిజన్ స్థాయి లో నిర్వహించే సేవా సేతు శిబిరంలో పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన కోసం అర్హులైన లబ్ధిదాలను ఎంపిక చేసేందుకు ఈ కార్యక్రమం మూడు రోజు లు కొనసాగుతుందని డి.ఈ. రాజు నాయక్ తెలిపారు.అర్హులైన లబ్ధిదా రులు ఈ శిబిరానికి వచ్చి ఇట్టి అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

జర్నలిస్టులపై దాడులు, బెదిరింపులు, అక్రమ కేసులు ఆపాలి

టీజేఎంయూ మహాసభను జయప్రదం చేయాలి

.సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి



**లోకల్ గైడ్ : అశ్వారావుపేట :** ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభంగా కీలక పాత్ర పోషిస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని మూకమామిడి సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి కోరారు. జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు, బెదిరింపులు, అక్రమ కేసులు, వేధింపులను అరికట్టేందుకు ప్రభుత్వం సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ (టీజేఎంయూ) ఆధ్వర్యంలో అక్టోబర్ 8న అశ్వారావుపేటలో జరగనున్న నియోజకవర్గ ప్రథమ మహాసభను విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. గురువారం మూకమామిడిలో టీజేఎంయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి ఉదయ రాఘవేంద్ర అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో యూనియన్ కరపత్రాన్ని ఆవిష్కరించి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి మాట్లాడుతూ.. ఎండనక, వాననక అహోరాత్రులు శ్రమిస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే జర్నలిస్టుల సేవలు అభినందనీయమన్నారు. సమాజం కోసం పనిచేస్తున్న జర్నలిస్టులకు వృత్తిపరమైన భద్రత, ఆరోగ్య భద్రత, ఇళ్ల స్థలాలు వంటి కనీస సౌకర్యాలు అందకపోవడం బాధాకరమన్నారు. ప్రజా సమస్యలను నిర్భయంగా రాస్తున్న జర్నలిస్టులపై బెదిరింపులు, దాడులు, అక్రమ కేసులు, వేధింపులు జరగకుండా ప్రభుత్వం ప్రత్యేక రక్షణ చర్యలు చేపట్టాలని ఆమె అన్నారు. వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. టీజేఎంయూ రాష్ట్ర అధ్యక్షులు ఇనపనూరి ప్రభాకర్ నాయకత్వంలో జర్నలిస్టుల హక్కుల కోసం కొనసాగుతున్న ఉద్యమానికి తమ తరఫున పూర్తి మద్దతు ఉంటుందని కోర్సా ఆదిలక్ష్మి తెలిపారు. 10 ప్రధాన డిమాండ్ల సాధన కోసం మహాసభ అక్టోబర్ 8న అశ్వారావుపేటలోని కెమిలాయిడ్స్ గెస్ట్ హౌస్ వేదికగా టీజేఎంయూ అశ్వారావుపేట నియోజకవర్గ ప్రథమ మహాసభ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. నియోజకవర్గంలోని ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా రంగాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులు ఐక్యంగా తరలివచ్చి మహాసభను విజయవంతం చేయాలని సర్పంచ్ కోరారు. వర్కింగ్ జర్నలిస్టుల హక్కులు, వృత్తి భద్రత తదితర అంశాలతో కూడిన 10 ప్రధాన డిమాండ్ల సాధన కోసం నిర్వహిస్తున్న ఈ మహాసభను విజయవంతం చేయడం ద్వారా జర్నలిస్టుల ఐక్యతను చాటాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీజేఎంయూ నాయకులు, నియోజకవర్గ పాత్రికేయులు ఎన్. సుబ్బారావు, రాములు, పి సత్యనారాయణ, ఎన్. హనుమంత్, మండల నాయకులు, పాత్రికేయులు గంట వెంకటేశ్వర్లు, ఈసం విజయ్, గడ్డం వెంకటేష్, శేషు, రవిచంద్, రాము, నరసింహారావు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు ప్రత్యేక శిక్షణ

జిల్లా ఎస్పీ వినీత్

**నారాయణపేట అక్టోబర్ 1:** నారాయణపేట జిల్లాలోని నిరుద్యోగ యువతకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీస్ కానిస్టేబుల్, ఎస్సై ఉద్యోగాల ప్రవేశ పరీక్షలకు సిద్ధం చేసేందుకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వ హిస్తున్నట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ జి. వినీత్ పత్రిక సమావేశంలో తెలిపారు. పోలీస్ శాఖలో ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో ఉన్న బీద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన ప్రతిభావంతులైన యువ తకు నాణ్యమైన శిక్షణ, సరైన మార్గదర్శకత్వం అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభి స్తున్నట్లు ఎస్పీ వెల్లడిం చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఈ నెల 11వ తేదీన చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ డిగ్రీ కళా శాలలో ఎంట్రన్స్ ఎలిజి బిలిటీ టెస్ట్ నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఈ పరీక్షలో ప్రతిభ కనబరిచిన అభ్యర్థులను ఎంపిక చేసి వారికి పోలీస్ ఉద్యోగాల సాధనకు అవసరమైన ప్రత్యేక శిక్షణ అందిస్తామని చెప్పారు.




## ప్రత్యేక శిక్షణలో భాగంగా...

ఎంపికైన అభ్యర్థులకు కింది అంశాల్లో ప్రత్యేక శిక్షణ అందించనున్నట్లు ఎస్పీ తెలిపారు.పోలీస్ ఉద్యో గాల ఫిజికల్ ఫిట్నెస్ టెస్ట్కు ప్రత్యేక శిక్షణ,రాత పరీక్షకు ప్రత్యేక కోచింగ్,పర్సనాలిటీ డెవలప్మెంట్ తరగతులు,పోటీ పరీక్షలకు అవసరమై న మార్గదర్శకత్వం,పరీక్షల విధానం, సిలబస్పై అవగా హన,మాక్ టెస్టులు, ప్రాక్టీస్ సెషన్లు,అభ్యర్థుల సామ ర్థ్యాన్ని పెంపొందించే విధంగా ప్రత్యేక శిక్షణ,అదేవిధంగా ఎంపికైన అభ్యర్థులకు హైదరాబాద్ లోని ప్రముఖ కోచింగ్ సంస్థ ల నుంచి అవసరమైన స్టడీ మెటీరియల్ను కూడా అందించనున్నట్లు ఎస్పీ తెలిపారు.

## కోడ్, గూగుల్ లింక్ ద్వారా నమోదు చేసుకోవాలి

ఈ ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో పాల్గొనాలనుకునే యువత ముందుగా ఞ= కోడ్ను స్కాన్ చేసి లేదా అందు బాటులో ఉన్న గూగుల్ లింక్ ద్వారా తమ పేర్లు నమోదు చేసుకోవాలని, క్యూఆర్ కోడ్ చివరి తేదీ ఈ నెల 8వ తేదీన ఉముగుస్తుందని ఎస్పీ సూచించారు.అభ్యర్థులు తమ బయోడేటా, విద్యా ర్హతలు తదితర వివరాలను నమోదు చేసుకోవాలని తెలిపారు.

## పోలీస్ ఉద్యోగమే లక్ష్యంగా కష్టపడి సిద్ధం కావాలి

గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన యువతకు సరైన మార్గదర్శకత్వం, శిక్షణ అందిస్తే వారు పోటీ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించగలరని ఎస్పీ అన్నారు.ఆర్థిక ఇబ్బందుల కారణంగా నాణ్యమైన కోచింగ్కు దూరమవుతున్న బీద, మధ్యతరగతి కుటుం బాల యువతకు ఈ కార్య క్రమం ఎంతో ఉపయోగప డుతుందని తెలిపారు.పోలీస్ శాఖలో ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో ఉన్న ప్రతి యువతి, యువకుడు ఈ అవకా శాన్ని సద్వినియోగం చేసు కోవాలని ఎస్పీ పిలుపు నిచ్చారు.యువత క్రమ శిక్షణతో శిక్షణ పొందుతూ, నిరంతరం కష్టపడి తమ లక్ష్యాన్ని సాధించాలి. ప్రతిభ ఉన్న యువతకు అవసరమైన ప్రోత్సాహం, మార్గదర్శకత్వం అందిం చడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం అన్నారు. నారాయణపేట జిల్లా యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అత్యధిక సంఖ్యలో పోలీస్ ఉద్యోగాలు సాధించి తమ కుటుంబాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావా అని ఎస్పీ ఆకాంక్షిం చారు. ఈ సమావేశంలో డీఎస్పీ లు మహేష్, నల్లపు లింగయ్య తది తరులు పాల్గొన్నారు.

# విద్యా సంస్కరణలు ముందస్తు అధ్యయనం లేకుండానే ఎందుకు

విధానం ప్రకటించడం.. అభ్యంతరాలు రావడం..

మళ్లీ పైలట్కు పరిమితం చేయడం

విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన నిర్ణయాల్లో సంప్రదింపులే కీలకంసంపాదకీయ విశ్లేషణ




విద్యా రంగంలో ప్రతి మార్పు వెనుక ఒక మంచి లక్ష్యం ఉండొచ్చు. విద్యార్థుల వాస్తవ సామర్థ్యాన్ని అంచనా వేయడం, మూల్యాంకనంలో పారదర్శకత పెంచడం, పాఠశాలల మధ్య మార్కుల వ్యత్యాసాలను తగ్గించడం వంటి లక్ష్యాలు సహజంగానే సమర్థించదగినవే. తెలంగాణలో సమ్మేటివ్ అసెస్మెంట్ పరీక్షల జవాబు పత్రాలను ఇతర పాఠశాలల ఉపాధ్యాయులతో మూల్యాంకనం చేయించే నిర్ణయం కూడా ఇలాంటి లక్ష్యాలతోనే తీసుకున్నట్లు విద్యాశాఖ వివరిస్తోంది.కానీ మంచి లక్ష్యం ఉన్న ప్రతి విధానం స్వయంచాలకంగా మంచి విధానంగా మారదు.ఇక్కడే అసలు ప్రశ్న మొదలవుతుంది.మొదట లకు బాహ్య మూల్యాంకన విధానాన్ని విస్తృతంగా అమలు చేయాలని నిర్ణయించారు. అయితే ఉపాధ్యాయ సంఘాల నుంచి తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. అనంతరం విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులతో సమావేశమై చర్చించారు. ఇప్పుడు 9వ తరగతికి రాష్ట్రవ్యాప్తంగా, 6వ తరగతికి తొమ్మిది జిల్లాల్లో మాత్రమే పైలట్గా విధానం అమలు చేస్తున్నారు.అంటే విధానం పూర్తిగా వెనక్కి తీసుకున్నట్లు కాదు. కానీ విధానం రూపకల్పన నుంచి అమలు వరకు ఒక ప్రశ్న మాత్రం మిగిలింది---ఇలాంటి కీలక మార్పును ముందుగా పైలట్ చేసి, ఫలితాలు అధ్యయనం చేసి, ఆ తరువాత విస్తరించాల్సిందాముందుగా అధ్యయనం.. తర్వాత అమలువిద్యార్థుల మూల్యాంకన విధానం చిన్న పరిపాలనా మార్పు కాదు. ఒక పరీక్షలో వచ్చిన మార్కులు విద్యార్థి తదుపరి తరగతి, తల్లిదండ్రుల నిర్ణయాలు, ఉపాధ్యాయుల అంచనాలు, పాఠశాల పనితీరు వంటి అనేక అంశాలపై ప్రభావం చూపుతాయి.అందుకే కొత్త మూల్యాంకన విధానం తీసుకొచ్చే ముందు కనీసం కొన్ని అంశాలపై అధ్యయనం అవసరం. బాహ్య మూల్యాంకనం వల్ల మార్కుల విశ్వసనీయత ఎంత పెరుగుతుంది? మూల్యాంకనంలో సమయం ఎంత పడుతుంది? ఇతర పాఠశాలల ఉపాధ్యాయుల ప్రయాణం, జవాబు పత్రాల రవాణా ఎలా? ఒకే ప్రమాణంతో అన్ని పాఠశాలల్లో మూల్యాంకనం జరుగుతుందా? గ్రామీణ, పట్టణ పాఠశాలల మధ్య పరిస్థితుల తేడా ఏమిటి? ఉపాధ్యాయుల బోధనా సమయంపై ప్రభావం ఎంత?ఫలితాలను గత సంవత్సరాల ఫలితాలతో ఎలా పోల్చాలి?ఇలాంటి ప్రశ్నలకు ముందుగానే సమాధానాలు సిద్ధం చేసి ఉంటే విధానంపై వచ్చే అనుమానాలు కూడా తగ్గేవి.ఉపాధ్యాయులను భాగస్వాములుగా చూడాలా.. అమలుదారులుగా మాత్రమేనా?విద్యా విధానాన్ని తరగతి గదిలో అమలు చేసేది ఉపాధ్యాయుడే. అందువల్ల విధానం రూపొందించే సమయంలో వారి అనుభవం కీలకం.ఇక్కడ ఉపాధ్యాయ సంఘాలు అభ్యంతరాలు వ్యక్తం చేసిన తర్వాత విద్యాశాఖ అధికారులతో సమావేశం కావడం జరిగింది. ప్రభుత్వం కూడా వారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని విధానాన్ని పైలట్కు పరిమితం చేసింది.ఇది ఒక ముఖ్యమైన సందేశాన్ని ఇస్తోంది:విధానం ప్రకటించిన తర్వాత సంప్రదింపులు జరపడం కంటే.. విధానం ప్రకటించే ముందే సంప్రదింపులు జరపడం మెరుగైన పరిపాలనా పద్ధతి కాదా విద్యావేత్తలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థి ప్రతినిధులు, ాజజు=ౌ నిపుణులు, జిల్లా స్థాయి అధికారులు---వీరి అభిప్రాయాలను ముందుగానే సేకరించి ఉంటే విధానానికి మరింత ఆమోదం లభించే అవకాశం ఉండేది.పైలట్ విధానం సరైన మార్గమా?ప్రస్తుతం ప్రభుత్వం దీన్ని పైలట్గా పరిమితం చేయడం వల్ల ఒక అవకాశముంది.ముందుగా చిన్న స్థాయిలో అమలు చేయాలి.ఫలితాలను కొలవాలి.లోపాలను గుర్తించాలి.ఉపాధ్యాయులు, విద్యావేత్తల అభిప్రాయాలు తీసుకోవాలి.తర్వాతే రాష్ట్రవ్యాప్త విస్తరణపై నిర్ణయం తీసుకోవాలి.పైలట్ ఫలితాలను కూడా ప్రజలకు అందుబాటులో ఉంచాలి. ఎంతమంది విద్యార్థుల జవాబు పత్రాలు మూల్యాంకనం చేశారు? గత విధానంతో పోలిస్తే మార్కుల పంపిణీలో ఏ మార్పు వచ్చింది? మూల్యాంకన సమయం ఎంత పెరిగింది? ఉపాధ్యాయులపై అదనపు పని భారం ఎంత? ఎలాంటి ఫిర్యాదులు వచ్చాయి? ఎన్ని పరిష్కరించారు ఈ గణాంకాలు బయటకు వస్తే సంస్కరణపై చర్చ రాజకీయ లేదా ఉద్యోగ సంఘాల వాదనల స్థాయి నుంచి ఆధారాల స్థాయికి వస్తుంది. విద్యా సంస్కరణకు వేగం కంటే నాణ్యత ముఖ్యంవిద్యా రంగంలో మార్పులు అవసరం. కానీ ప్రతి మార్పును "సంస్కరణ" అని పిలవడం సరిపోదు.విధానం అధ్యయనం సంప్రదింపులు పైలట్ మూల్యాంకనం సవరణ విస్తరణఈ క్రమం బలపడాలి.లేకపోతే ఒక సంవత్సరం తీసుకున్న నిర్ణయాన్ని మరుసటి సంవత్సరం మార్చాల్సిన పరిస్థితి రావచ్చు. గతంలోనూ తెలంగాణ విద్యా వ్యవస్థలో కొన్ని పరీక్షా విధానాలపై నిర్ణయాలు మార్చిన సందర్భాలు ఉన్నాయి. ఉదాహరణకు 2025లో ాూజ మూల్యాంకన విధానానికి సంబంధించిన ఒక మార్పును ప్రభుత్వం పరిశీలించి, అప్పటి వరకు ఉన్న 80:20 బాహ్య-అంతర్గత మూల్యాంకన విధానాన్ని కొనసాగించేందుకు అనుమతించింది. అందుకే అసలు ప్రశ్న "బాహ్య మూల్యాంకనం మంచిదా? చెడ్డదా?" కాదు.అసలు ప్రశ్న---"విద్యార్థులపై ప్రభావం చూపే విధానాన్ని ప్రభుత్వం ఎంత శాస్త్రీయంగా పరీక్షించింది?" మరో ప్రశ్న "తరగతి గదిలో ప్రతిరోజూ పనిచేసే ఉపాధ్యాయుడి అనుభవాన్ని విధాన రూపకల్పనలో ఎంతవరకు భాగస్వామ్యం చేసింది?" ఈ రెండు ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాలు వచ్చినప్పుడే విద్యా సంస్కరణకు విశ్వసనీయత పెరుగుతుంది. విద్యార్థులు ప్రయోగాలకు వస్తువులు కాదు. ఉపాధ్యాయులు కేవలం ఆదేశాలు అమలు చేసే యంత్రాంగం కాదు. విద్యా సంస్కరణ అంటే కేవలం కొత్త ఉత్తర్వు కాదు.. మెరుగైన ఫలితానికి దారితీసే నిరూపితమైన ప్రక్రియ. తెలంగాణ విద్యా వ్యవస్థకు ఇప్పుడు అవసరమైనది నిర్ణయాల వేగం మాత్రమే కాదు---ఆ నిర్ణయాల వెనుక ఉన్న అధ్యయనం, ఆధారాలు, సంప్రదింపులు, జవాబుదారీతనం. వనం రామకృష్ణ,9440724576మేడ్చల్ జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్ దినపత్రిక మరియు మీడియా.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక



## నిరుపేద యువతి పెళ్లికి లయన్స్ క్లబ్ చేయూత



**నారాయణపేట అక్టోబర్ 1:** నారాయణపేట పట్టణంలోని బహార్‌పేట వీధికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన ఓ యువతి వివాహానికి నారాయణపేట పట్టణ లయన్స్ క్లబ్ అధ్య క్షులు రవికుమార్ గౌడ్ తన వంతు సహాయం అందించారు. బహార్‌పేటకు చెందిన అబ్దుల్ ఖాదర్ మృతి చెందడంతో ఆయన కుటుంబం ఆర్థిక ఇబ్బం దులను ఎదుర్కొంటోంది. ఆయనకు ముగ్గురు కుమార్తెలు కాగా, పెద్ద కుమార్తెకు ఇప్పటికే వివా హం జరిగింది. ప్రస్తుతం రెండో కుమార్తె వివాహం నిశ్చయమైంది. అయితే కుటుంబ ఆర్థిక పరిస్థితి కారణంగా వివాహ ఏర్పా ట్లలో ఇబ్బందులు ఎదు రవుతున్న విషయం బంధు వుల ద్వారా లయన్స్ క్లబ్ అధ్యక్షులు రవికుమార్ గౌడ్ దృష్టికి వెళ్లింది. దీంతో స్పందించిన లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రవికుమార్ కుటుంబానికి అవసరమైన రూ.10 వేల విలువైన గృహోపకరణాలను అంద జేశారు. కుల మతాలకు అతీతంగా సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు అండగా నిలవాలనే ఉద్దేశంతో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు కొన సాగుతున్నాయని ఈ సందర్భంగా రవికుమార్ గౌడ్ తెలిపారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మహ మ్మద్ సలీం, జిల్లా నాయ కులు పల్ల అనిల్ పాల్గొన్నారు.

## యువతకు ఉద్యోగాలు.. గ్రామీణులకు ఆర్థిక సేవలు

**జాబ్ డ్రైవ్‌తో ఉపాధి అవకాశాలు.. బీసీ సఖీలతో బ్యాంకింగ్ సేవలపై చర్చ**

**సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యం**





**లోకల్ గైడ్ ఆమనగల్లు, అక్టోబర్ 1, 2026:** నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు గ్రామీణ ప్రాంత ప్రజలకు బ్యాంకింగ్ సేవలను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో, సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో పలు కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. తుక్కుగూడలోని ప్రముఖ ఎలక్ట్రానిక్ కంపెనీలో గురువారం నిర్వహించిన ఉద్యోగ ఎంపిక కార్యక్రమానికి కల్వకుర్తి నియోజకవర్గంలోని వెల్దండ, ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల్ మండలాలకు చెందిన మొత్తం 21 మంది నిరుద్యోగ యువత హాజరై ఇంటర్వ్యూలకు పాల్గొన్నారు. ఇందులో వెల్దండ నుంచి ఇద్దరు, ఆమనగల్లు నుంచి 11 మంది, మాడ్గుల నుంచి ఐదు గురు, తలకొండపల్లి నుంచి ఇద్దరు, కడ్తాల్ నుంచి ఒకరు ఉన్నారు. అదేవిధంగా సిద్దిపేట ఐటీ టవర్‌లోని తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ కేంద్రంలో నిర్వహించిన బ్యాంకింగ్ కరస్పాండెంట్ సఖీ కార్యక్రమంలో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పాల్గొని బీసీ సఖీలతో సమావేశమయ్యారు. గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవల పరిస్థితి, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, ఆర్థిక సేవలపై అవగాహన, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను ప్రజలకు చేరవేసే అంశాలపై చర్చించారు. బ్యాంకింగ్ సేవలు పూర్తిస్థాయిలో అందుబాటులో లేని ప్రాంతాలకు సేవలను విస్తరించడంతో పాటు స్థానికంగా వ్యాపారాలు ప్రారంభించాలనుకునే ఔత్సాహికులను ప్రోత్సహించడం, స్వయం ఉపాధి అవకాశాలను పెంచడం, ప్రజల్లో ఆర్థిక అవగాహన కల్పించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవలను ప్రజలకు చేరువ చేయడంలో బీసీ సఖీలు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం, నిరుపేద విద్యార్థుల ఉన్నత చదువులకు భరోసా ఇవ్వడం, ఉచిత శిక్షణ కేంద్రాల ద్వారా విద్యా, ఉపాధి అవకాశాలను పెంచడం వంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. యువత అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని వారు సూచించారు. కార్యక్రమాల్లో కంపెనీ ప్రతినిధి శ్రీనివాస్, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు జైపాల్ రెడ్డి, చంద్రశేఖర్, బీసీ సఖీలు, బ్యాంకు అధికారులు, టాస్క్ కేంద్రం ప్రతినిధులు, సంబంధిత అధికారులు, సిబ్బంది, నిరుద్యోగ యువత పాల్గొన్నారు.

## ఓబీసీ నాగర్‌కర్నూల్ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా అకిటి మల్లేష్

**ఓబీసీ వర్గాల హక్కుల సాధనకు కృషి చేయాలి**



**నాగర్‌కర్నూల్, అక్టోబర్ 1:** కొనాపూర్ గ్రామానికి చెందిన అకిటి మల్లేష్ ముదిరాజ్ ఓబీసీ నాగర్‌కర్నూల్ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికైన సందర్భంగా గురువారం ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఓబీసీ వర్గాల సమస్యల పరిష్కారానికి, వారి హక్కుల సాధనకు మల్లేష్ కృషి చేయాలని నాయకులు ఆకాంక్షించారు. వెనుకబడిన వర్గాల సంక్షేమం కోసం ఐక్యంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెండ్యాల శివకృష్ణ, గుండెమోని శివకుమార్, జాజల కుమార్, మాశమోని ఎదమయ్య, బొద్దుపల్లి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆమనగల్లు అభివృద్ధి కోసం ఆచారి ఆమరణ నిరాహార దీక్ష

**చిరు వ్యాపారుల హక్కుల పరిరక్షణతో పాటు మౌలిక వసతుల కల్పనే ప్రధాన డిమాండ్లు**



**లోకల్ గైడ్ ఆమనగల్లు, అక్టోబర్ 1:** ఆమనగల్లు పట్టణ సమగ్ర అభివృద్ధి, చిరు వ్యాపారుల జీవనోపాధి పరిరక్షణ లక్ష్యంగా మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధమయ్యారు. అక్టోబర్ 5, 6, 7 తేదీల్లో ఆమనగల్లు గాంధీ చౌక్ చౌరస్తా వేదికగా దీక్ష చేపట్టనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. చిరు వ్యాపారుల హక్కుల పరిరక్షణ, వారి ఉపాధి అవకాశాలను కాపాడటం, పట్టణంలో మౌలిక వసతుల కల్పనతో పాటు అభివృద్ధి పనులను వేగవంతం చేయడమే దీక్ష ప్రధాన ఉద్దేశమని తెలిపారు. దీక్షకు సంబంధించిన ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ పోరాటంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. చిరు వ్యాపారులు, వివిధ వ్యాపార సంఘాల ప్రతినిధులు దీక్షకు సంపూర్ణ మద్దతు తెలిపి, సమస్యల పరిష్కారం కోసం తమ గళాన్ని వినిపించాలని కోరారు. పట్టణాభివృద్ధి విషయంలో పాలకుల నిర్లక్ష్యాన్ని ఎత్తిచూపుతూ శాంతియుత మార్గంలో ప్రజా పోరాటం కొనసాగిస్తామని నిర్వాహకులు తెలిపారు. "మన ఊరు--మన బాధ్యత" అనే నినాదంతో ఆమనగల్లు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు ప్రజలంతా స్వచ్ఛందంగా ముందుకు రావాలని వారు విజ్ఞప్తి చేశారు.

## దళితుల,అభ్యున్నతి,సామాజిక రాజకీయ ,చైతన్యం కాంగ్రెస్ తోనే సాధ్యం....

**షాద్ నగర్ నియోజక వర్గంలో ఎస్సీ, ఎస్టీలకు సముచిత స్థానం ...**

**షాద్ నగర్ నియోజక వర్గం ఎస్సీ సెల్ చైర్మన్ గా ,జంగారి రవి.. నియామకం..**

**ఫరూఖ్ నగర్,కొందుర్గ్,కొత్తూరు కేశంపేట్.నందిగామ,కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుల ఎంపిక పూర్తి..**

**ఎమ్మెల్యే శంకరన్న ఆశీస్సులతో పార్టీకి ప్రజలకు అంకిత భావంతో పనిచేస్తాం**













**లోకల్ గైడ్ న్యూస్ 01 కొందుర్గ్ :** నియోజక వర్గం లోని కాంగ్రెస్ పార్టీ. అధిష్టానం,సమన్వయ కర్తలు ఆరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నియోజక వర్గం బహుజన నేత ,బాధేపల్లి సిద్దార్థ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో దళితుల అభ్యున్నతికి ప్రత్యేక భాగమైన కాంగ్రెస్ ఎస్సీ సెల్ కు సమర్ధవంతమైన నాయకుల ఎంపికను నేడు పూర్తి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా తాలూకా సమన్వయ కమిటీ కన్వీనర్ పి రఘు నాయక్, మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాయ్ కల్ శ్రీనివాస్,కొగురి పురుషోత్తం రెడ్డి, జాకరం చంద్ర శేఖర్, అన్మగల్ల రమేష్ , కుమార స్వామి గౌడ్, ఏళ్లరం శేఖర్ రెడ్డి ,టౌన్ అధ్యక్షుడు నల్లమోని శ్రీధర్, జాండగూడెం సుదర్శన్ గౌడ్,తదితరులు హాజయ్యారు మొదటిగా ఎస్సీ సెల్ తాలూకా మాజీ అధ్యక్షుడు కరోళ్ళ సురేందర్ ఎస్సీ సెల్ నాయకుడు జాంగారి రవి పేరును ప్రతిపాదించారు ఇందుకు ఆరు మండలాల ఎస్సీ సెల్ నాయకులు జాంగారి రవి కి మద్దతు తెలిపారు ఈ సందర్భంగా అందరి ఏకభిప్రాయం తో షాద్ నగర్ తాలూకా కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షుడు గా ఫరూక్ నగర్ మండలం వెల్ జర్ల గ్రామనికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు జాంగారి రవి ఎన్నికయ్యారు అలాగే ఎస్సీ సెల్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుల ను ప్రకటించారు ఫరూఖ్ నగర్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడుగా చిన్నచినొల్ల శివ కుమార్,కేశంపేట్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులుగా గొపని భిమయ్య కొత్తూరు మండలం ఎస్సీ సెల్ అధ్యక్షుడుగా పెంటనోళ్ళ ఆంజనేయులు కోందుర్గ్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు గా మల్లని యాదయ్యచెరుకుపల్లి సర్పంచ్, నందిగామ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడుగా గునుగుర్తి రాజశేఖర్ ఎంపిక అయ్యారు ఈ సందర్భంగా జాంగారి రవి మాట్లాడుతూ షాద్ నగర్ నియోజక వర్గం లో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభా గాన్ని పటిష్ఠం గా తయారు చేస్తానని అన్నారు,నాపైన నమ్మకం ఉంచి ,నాకు చిన్న వయస్సులో కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ తాలూకా అధ్యక్షులు అవకాశం కల్పించిన స్థానిక ఎమ్మెల్యే ఈర్లపల్లి శంకరన్న కు, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కు ఎస్సీ విభాగం జిల్లా చైర్మెన్ శ్రీధర్ తాలూకా సమన్వయ కమిటీ కన్వీనర్ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులులకు, సింగిల్ విండో చైర్మెన్లకు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుకు, ప్రజా ప్రతినిధులకు, ఎస్సీ విభాగం నాయకులకు, ఎస్సీ సెల్ మండల మాజీ అధ్యక్షులు కు,కార్యకర్తలకు, జాంగారి రవి కృతజ్ఞతలు తెలిపారుఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోగురి పురుషోత్తం రెడ్డి,రాయ్ కల్ శ్రీనివాస్, జాకారం చంద్ర శేఖర్, టౌన్ అధ్యక్షు లు నల్లమోని శ్రీధర్, ఎస్సీ సెల్ సీనియర్ నేత బాధేపల్లి సిద్దార్థ, ఎస్సీ సెల్ తాలూకా అధ్యక్షుడు కరోల్ల సురేందర్,పెంజర్ల గ్రామ సర్పంచ్ ఎరోళ్ళ జగన్, అప్పారెడ్డి గూడ గ్రామ సర్పంచ్ చిన్నంతగారి మల్లేష్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు శివ కుమార్, గోపాని భీమయ్య, మల్లని యాదయ్య, గునుగుర్తి రాజశేఖర్, పెంట నోళ్ళ ఆంజనేయులు, ఎస్సీ సెల్ టౌన్ మాజీ అధ్యక్షుడు సింగాపాగ అనిల్ కుమార్, నేతలు కరోల్ల యాదయ్య, జాంగారి జంగయ్య,నల్ల నర్సింహులు, గడ్డం జంగయ్య, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు గుండె రాణి, అప్పరెడ్డి గూడ కృష్ణ,ఎస్సీ సెల్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## విద్యార్థులకు సరిపడా బస్సు సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు





**గండిపేట్, అక్టోబర్ 01 (లోకల్ గైడ్):** విద్యార్థులు, సామాన్య ప్రజలకు సరిపడా ఆర్టీసీ బస్సు సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు హరీష్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని 123వ డివిజన్ సన్‌సిటీ పరిసర ప్రాంతాల్లో రోజురోజుకూ జనాభా పెరుగుతుండటంతో పాటు ట్రాఫిక్ రద్దీ కూడా అధికమవుతోందని ఆయన తెలిపారు. ముఖ్యంగా ప్రతి రోజు ఉదయం పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు బస్సుల కొరత కారణంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. సన్‌సిటీ ప్రాంతం నుంచి టీఎస్‌ఆర్టీసీ బస్సుల్లో కళాశాలలకు వెళ్లే విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా బస్సులు లేకపోవడంతో కిక్కిరిసిన బస్సుల్లో ప్రయాణించాల్సి వస్తోందన్నారు. కొందరు విద్యార్థులు ప్రమాదకర పరిస్థితుల్లో ప్రయాణించాల్సి వస్తోందని, దీనివల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఉదయం వేళల్లో అదనపు బస్సులను ఏర్పాటు చేయాలని ఆర్టీసీ యాజమాన్యాన్ని హరీష్ గౌడ్ కోరారు. ప్రమాదాలు సంభవించిన తర్వాత చర్యలు తీసుకోవడం కంటే ముందుగానే తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. అలాగే సన్ సిటీ చౌరస్తా పరిసర ప్రాంతాల్లో వాహనాల రద్దీ కారణంగా తరచూ ట్రాఫిక్ జామ్ ఏర్పడుతోందని, ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## ఫతుల్లాగూడ జంతు సంరక్షణ కేంద్రంలో కమిషనర్ పరిశీలన

**ఏబీసీ, యాంటీ రేబిస్ వ్యాక్సినేషన్ కార్యక్రమాలపై సమీక్ష**



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, లోకల్ గైడ్, అక్టోబర్ 01:** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసీ) పరిధిలోని ఫతుల్లాగూడ జంతు సంరక్షణ కేంద్రాన్ని మున్సిపల్ కమిషనర్ సందర్శించారు. వెటర్నరీ అధికారులు, ఫీల్డ్ సిబ్బంది, జంతు సంక్షేమ సంస్థల ప్రతినిధులతో కలిసి కేంద్రంలో కొనసాగుతున్న యానిమల్ బర్త్ కంట్రోల్ (ఏబీసీ), యాంటీ రేబిస్ వ్యాక్సినేషన్ (ఏఆర్‌వీ) కార్యక్రమాలను సమీక్షించారు. ఈ సందర్భంగా కుక్కల కెనల్స్, ఆపరేషన్ థియేటర్, కుక్కలకు ఆహారం సిద్ధం చేసే ప్రాంతాన్ని కమిషనర్ పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న నూతన జంతు ఆశ్రయాన్ని కూడా సందర్శించారు. జంతు సంక్షేమ సంస్థల ప్రతినిధులు, జంతు ప్రేమికులతో మాట్లాడి వారి సూచనలను తెలుసుకున్నారు. శస్త్రచికిత్స చేసిన కుక్కల గుర్తింపు, ధ్రువీకరణ ప్రక్రియను మరింత పటిష్టం చేయడంతో పాటు శస్త్రచికిత్స అనంతర సంరక్షణను సమర్థంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. కెనల్స్, కుక్కలను తరలించే వాహనాల్లో పారిశుద్ధ్య ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. అలాగే ప్రతి కేసుకు సంబంధించిన కేస్‌షీట్లు, శస్త్రచికిత్స అనంతర సంరక్షణ వివరాలను క్రమబద్ధంగా నమోదు చేయాలని, ఏఆర్‌వీ కార్యక్రమంలో ఎస్‌ఓపీ ప్రకారం టీకాలు అందిస్తూ కోల్డ్‌చైన్ నిర్వహణను నిర్ధారించాలని సూచించారు. శస్త్రచికిత్సకు ముందు అవసరమైన పరీక్షలు నిర్వహించేందుకు డయాగ్నస్టిక్ సదుపాయాలను ఏర్పాటు చేసే అంశంపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎంఎంసీ పరిధిలో అందుబాటులో ఉన్న వనరులు, సాధ్యాసాధ్యాలను పరిగణనలోకి తీసుకుని సుమారు 3,000 జంతువుల సామర్థ్యంతో జంతు ఆశ్రయాలను అభివృద్ధి చేసే ప్రతిపాదనపై కూడా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. జంతు సంరక్షణను బలోపేతం చేయడం, ఏబీసీ--ఏఆర్‌వీ కార్యక్రమాలను బాధ్యతాయుతంగా నిర్వహించడం, మెరుగైన జంతు సంక్షేమ సదుపాయాలను కల్పించడం లక్ష్యంగా చర్యలు కొనసాగించాలని కమిషనర్ స్పష్టం చేశారు.

## నేడు కిసాన్ ఫ్యాషన్ మాల్ పునఃప్రారంభం

**నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ చేతుల మీదుగా...**




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 2లోకల్ గైడ్ :** కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఆధునిక హంగులతో పునరుద్ధరించిన కిసాన్ ఫ్యాషన్ మాల్ అక్టోబర్ 2న పునఃప్రారంభం కానుంది. నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరై ఫ్యాషన్ మాల్‌ను ప్రారంభించనున్నారు. జిల్లా కేంద్రంగా కామారెడ్డి అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో పట్టణంలో వాణిజ్య కార్యకలాపాలు కూడా విస్తరిస్తున్నాయి. ఈ క్రమంలో కిసాన్ ఫ్యాషన్ మాల్‌ను ఆధునిక వసతులు, అధునాతన వస్త్రాల విభాగాలతో పునరుద్ధరించినట్లు నిర్వాహకులు తెలిపారు. కామారెడ్డి జిల్లా కేంద్రంగా ఏర్పడిన అనంతరం వివిధ మండలాల నుంచి ప్రజల రాకపోకలు పెరిగాయి. జిల్లా కేంద్రంలో ప్రధాన వాణిజ్య సంస్థలు అందుబాటులోకి రావడంతో కొనుగోళ్ల కోసం చుట్టుపక్కల మండలాల ప్రజలు కామారెడ్డికి వస్తున్నారు. ఈ నేపథ్యంలో కిసాన్ ఫ్యాషన్ మాల్ పునఃప్రారంభం కావడం పట్టణ వాణిజ్య రంగానికి మరింత ఊతమివ్వనుందని నిర్వాహకులు పేర్కొన్నారు. అధునాతన వస్త్రాలు, ఆధునిక షాపింగ్ వసతులతో కిసాన్ ఫ్యాషన్ మాల్‌ను అందుబాటులోకి తీసుకువస్తున్నామని తెలిపారు. పునఃప్రారంభ కార్యక్రమానికి ప్రజలు, వ్యాపారవర్గాలు, స్థానికులు హాజరై విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

## బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్, అక్టోబర్ 01 :** నిజామాబాద్ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం బాధ్యతలు స్వీకరించారు. దాదాపు రెండు నెలల పాటు కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రసూతి సెలవులో ఉండగా, నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ఇంచార్జి కలెక్టర్ గా విధులు నిర్వర్తించారు. సెలవు ముగిసిన మీదట కలెక్టర్ ఇలా త్రిపాఠి తిరిగి నిజామాబాద్ జిల్లా పాలనాధికారిగా బాధ్యతలు చేపట్టారు.

## 2న కామారెడ్డిలో చెన్నై షాపింగ్ మాల్ ప్రారంభం...

**సీరియల్ యాంకరింగ్ శ్రీముఖి చేతుల మీద గొప్ప ప్రారంభం**




**లోకల్ గైడ్ అక్టోబర్ 2కామారెడ్డి ప్రతినిధి :** కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఆధునిక హంగులతో పునరుద్ధరించిన చెన్నై షాపింగ్ మాల్ అక్టోబర్ 2న టీవీ సీరియల్ యాంకరింగ్ శ్రీముఖి చేతుల మీదుగా ప్రారంభం కానుంది. ముఖ్యఅతిథిగా హాజరై చెన్నై షాపింగ్ మాల్‌ను ప్రారంభించనున్నారు. జిల్లా కేంద్రంగా కామారెడ్డి అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో పట్టణంలో వాణిజ్య కార్యకలాపాలు కూడా విస్తరిస్తున్నాయి. ఈ క్రమంలో చెన్నై షాపింగ్ మాల్ ను ఆధునిక వసతులు, అధునాతన వస్త్రాల విభాగాలతో గొప్ప ప్రారంభం కానున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కామారెడ్డి జిల్లా కేంద్రంగా ఏర్పడిన అనంతరం వివిధ మండలాల నుంచి ప్రజల రాకపోకలు పెరిగాయి. జిల్లా కేంద్రంలో ప్రధాన వాణిజ్య సంస్థలు అందుబాటులోకి రావడంతో కొనుగోళ్ల కోసం చుట్టుపక్కల మండలాల ప్రజలు కామారెడ్డికి వస్తున్నారు. ఈ నేపథ్యంలో చెన్నై షాపింగ్ మాల్ గొప్ప ప్రారంభం కావడం పట్టణ వాణిజ్య రంగానికి మరింత ఊతమివ్వనుందని నిర్వాహకులు పేర్కొన్నారు. అధునాతన వస్త్రాలు, ఆధునిక షాపింగ్ వసతులతో చెన్నై షాపింగ్ మాల్‌ను అందుబాటులోకి తీసుకువస్తున్నామని తెలిపారు. ప్రారంభ కార్యక్రమానికి ప్రజలు, వ్యాపారవర్గాలు, స్థానికులు హాజరై విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

## పేద కుటుంబాలకు ప్రభుత్వ పథకాల అండ

**కళ్యాణలక్ష్మి, సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల పంపిణీ**




**మిడ్జిల్ అక్టోబర్ 1(లోకల్ గైడ్ ) :** ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అండగా నిలుస్తున్నాయని మార్కెట్ చైర్‌పర్సన్ జ్యోతి అల్వాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గౌస్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో వారి ఆధ్వర్యంలో వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులతో కలిసి 35 కళ్యాణలక్ష్మి, 17 సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా కళ్యాణలక్ష్మి పథకం పేద కుటుంబాల ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పిస్తోందన్నారు. అనారోగ్యంతో వైద్య ఖర్చులు భరించలేని నిరుపేదలకు సీఎం రిలీఫ్‌ఫండ్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. అర్హత ఉన్నవారు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేస్తామని జ్యోతి అల్వాల్ రెడ్డి, గౌస్ తెలిపారు. లబ్ధిదారులకు చెక్కులు అందజేయడం సంతోషంగా ఉందని, ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మణ్ రాథోడ్, తహసీల్దార్ రాఘవేందర్ రెడ్డి, నాయకులు సాయిలు, ప్రశాంత్ రెడ్డి, నాగరాజు గౌడ్, మల్లికార్జున్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, శ్రీను నాయక్, విజయ్ కుమార్, శివప్రసాద్, సత్యం గౌడ్, కృష్ణయ్య గౌడ్, ధర్మ నాయక్, చందు నాయక్, రాజు నాయక్, బాలయ్య మల్లేష్ శ్రీశైలం యాదవ్ రాములు ఆంజనేయులు కోట్ల పర్వతాలు గోదా కృష్ణ యాదవ్ ఆయా గ్రామాల ఉపసర్పంచులు వార్డ్ మెంబర్లు నాయకులు కార్యకర్తల తో పాటు ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక


# ఎన్కతల లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

## అర్హులైన ప్రతి ఒక్కరికీ కార్డులు అందిస్తాం: సర్పంచ్ శ్రీకాంత్ గౌడ్



**మోమిన్‌పేట్, సెప్టెంబర్ 01 ( లోకల్ గైడ్ వికారాబాద్ జిల్లా బ్యూరో :** మండల పరిధిలోని ఎన్కతల గ్రామంలో అర్హులైన పేదలందరికీ త్వరలోనే స్మార్ట్ రేషన్ కార్డులు అందజేస్తామని, కార్డులు రాలేదని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని గ్రామ సర్పంచ్ పటేల్ గారి శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. గురువారం గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై పలువురు లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ... అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందాలనేదే తమ ప్రధాన ధ్యేయమన్నారు. సాంకేతికంగా నేడు పంపిణీ ప్రక్రియను ప్రారంభించామని, విడతల వారీగా గ్రామంలోని లబ్ధిదారులందరికీ త్వరలోనే కార్డులు అందజేస్తామని హామీ ఇచ్చారు. అర్హత ఉండి కార్డులు రాని వారు ధైర్యంగా ఉండాలని, ప్రణాళికాబద్ధంగా ప్రతి ఒక్కరికీ పంపిణీ పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరసింహులు, జిపిఓ మహేష్ గౌడ్ రేషన్ డీలర్లు మ్యాతరి రాములు, ఔసలి నాగరాజు ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది మరియు కార్ బార్ నాగరాజ్,గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గాంధీ జయంతి వేడుకలకు తరలిరావాలి

## పార్టీలకు, కులమతాలకు అతీతంగా సామూహిక నివాళి కార్యక్రమం




**మిడ్జిల్ అక్టోబర్ 1(లోకల్ గైడ్ ): :** జాతిపిత మహాత్మా గాంధీజీ జయంతిని పురస్కరించుకుని అక్టోబర్ 2న మిడ్జిల్ మండల కేంద్రంలోని గాంధీజీ విగ్రహం వద్ద ఘనంగా నివాళులర్పించనున్నట్లు ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు ఎన్నం సత్యనారాయణ గుప్తా ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9:30 గంటలకు నిర్వహించే ఈ కార్యక్రమానికి పార్టీలకు, కులమతాలకు అతీతంగా ప్రజలందరూ హాజరై గాంధీజీకి నివాళులర్పించాలని కోరారు. ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు, వ్యాపార ప్రముఖులు, యువత, మేధావులు, మహిళలు, మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సత్యనారాయణ గుప్తా విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, పాత్రికేయ మిత్రులు కార్యక్రమానికి హాజరై తమ సహకారం అందించాలని కోరారు. “సత్యం--అహింస--శాంతి--ఐక్యత” అనే గాంధీజీ ఆశయాలను స్మరించుకుంటూ సామూహికంగా నివాళులర్పించనున్నట్లు ఆయన తెలిపారు.

# ఇందిరమ్మ భరోసాతో నిరుపేద కుటుంబానికి అండ

## రూ.5 లక్షల ఆర్థిక సాయం మంజూరు.. సర్పంచ్ ధర్మనాయక్



**మిడ్జిల్ అక్టోబర్ 1(లోకల్ గైడ్ ) :** మిడ్జిల్ మ ండల పరిధిలోనిఈదులబాయి తండా కుటుంబ లో కుటుంబ పెద్దను కోల్పోయి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ భరోసా పథకం ద్వారా ప్రభుత్వం అండగా నిలిచిందని ఈదులబాయి తండా సర్పంచ్ ధర్మనాయక్ అన్నారు. తండాకు చెందిన రాత్లావత్ తిరుపతి మూడు నెలల క్రితం బ్రెయిన్ ట్యూమర్‌తో బాధపడుతూ ఆసుపత్రిలో మృతి చెందారు. దీంతో ఆయన భార్య రాత్లావత్ రేణుక, కుటుంబ సభ్యులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వ సహకారంతో, జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి కృషితో రేణుక బ్యాంకు ఖాతాలో రూ.5 లక్షల ఆర్థిక సాయం జమ అయినట్లు సర్పంచ్ తెలిపారు. కష్టకాలంలో ఉన్న కుటుంబానికి ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయం ఎంతో భరోసానిచ్చిందన్నారు. పేద, నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తూ, గిరిజన కుటుంబాలకు అవసరమైన సమయంలో సహాయం అందించడం అభినందనీయమని పేర్కొన్నారు.ఆర్థిక సాయం అందించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డికి రేణుక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుడు బిచ్చ నాయక్‌తో పాటు తండా ప్రజలు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల హక్కుల కోసం నేడు నిరసనలు

## డిమాండ్ల దినోత్సవంను విజయవంతం చేయాలి

## జిల్లా అధ్యక్షుడు నారాయణరెడ్డి



**నారాయణపేట అక్టోబర్ 1 :** జర్నలిస్టుల హక్కులు, భద్రత, సామాజిక, ఆర్థిక సంక్షేమం కోసం ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయూ) ఇచ్చిన పిలుపు మేరకు అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా నిర్వహించే ‘డిమాండ్ల దినోత్సవం’ను విజయ వంతం చేయాలని టీయూ డబ్ల్యూజే--ఐజేయూ నేషనల్ కౌన్సిల్ సభ్యుడు నక్క శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు కోయిలకొండ నారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి శివశంకర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ తెలంగాణలోని అన్ని జిల్లా కేంద్రాల్లో గాంధీ విగ్రహాల వద్ద జర్నలిస్టులు నిరసన కార్యక్రమాలు నిర్వహించి, అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాలను కలెక్టర్లు, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలకు అందజే యాలని కోరారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో నిర్వహించే కార్యక్రమానికి జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

నూతన మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలి

మీడియా రంగంలో చోటుచేసుకుంటున్న మార్పులకు అనుగుణంగా నూతన మీడియా కమిషన్‌ను ఏర్పాటు చేయాలని, జర్నలిస్టుల భద్రతకు ప్రత్యేక జాతీయ చట్టాన్ని తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. జర్నలిస్టులు, జర్నలిస్టేతర మీడియా సిబ్బందికి ప్రస్తుత జీవన వ్యయానికి అనుగుణంగా వేతనాలు కల్పించేందుకు కొత్త వేతన బోర్డును ఏర్పాటు చేయాలని కోరారు.

జర్నలిస్టులకు ఇళ్లు.. ఆరోగ్య కార్డులు ఇవ్వాలి

తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల తరహాలో జర్నలిస్టులకు ఆరోగ్య కార్డులు అందజేసి నగదు రహిత వైద్య చికిత్స సౌకర్యం కల్పించాలని కోరారు. అక్రిడిటేషన్, గుర్తింపు కార్డుల జారీతో పాటు జర్నలిస్టులు విధి నిర్వహణలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి, అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాజేష్, సంజీవ్ ప్రకాష్, సురేష్, హన్మంతు, తఖీ, శ్రీనివాస్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడకు బయలు దేరిన జూనియర్ సబ్ జూనియర్ బాలబాలికల జట్లు




**నారాయణపేట అక్టోబర్ 1:** తెలంగాణ రాష్ట్ర స్థాయి లో జరుగు కబడ్డీ టోర్నమెం ట్ కు నారాయణపేట జూని యర్ బాలురు, సబ్ జూనియర్ బాలికల జట్లు వేములవాడ సిరిసిల్ల జిల్లాకు బయలుదేరినట్లు జిల్లా కబడ్డీ ప్రధాన కార్య దర్శి చెన్నారం వెంకటప్ప తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు గోటూరు నాగే శ్వర్ రెడ్డి క్రీడాకారులకు క్రీడా దుస్తులు పంపిణీ చేసి రాష్ట్రస్థాయిలో విజేతలుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్య లు సాయినాథ్,వ్యాయామ ఉపాధ్యాయులు భీమ్ రెడ్డీ మీనా కుమారి,రేణుక యాదమ్మ క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఎస్.ఐ.ఆర్ నోటీసులకు ఆన్లైన్ ద్వారా ధృవీకరణ పత్రాలు అందించవచ్చు

## కలెక్టర్ ఇలా త్రిపాఠి వెల్లడి






**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్, అక్టోబర్ 01 :** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో భాగంగా నోటీసులు అందుకున్న ఓటర్లు వ్యక్తిగతంగా బీ.ఎల్.ఓలను నేరుగా కలువకుండా, ఆన్లైన్ లో ఈ-మెయిల్, వాట్సప్ ల ద్వారా కూడా సంబంధిత ధృవీకరణ పత్రాలను పంపవచ్చని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ పురోగతి గురించి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్ష జరిపారు. ఫారం-6, ఫారం-7, ఫారం-8 దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. మ్యాపింగ్ జరగని వారికి, పేరు, ఇతర వివరాలలో వ్యత్యాసం కలిగి ఉన్న వారికి ఎస్ఐఆర్ లో భాగంగా జారీ చేసిన నోటీసులకు సంబంధించి విచారణ పక్కాగా జరపాలన్నారు. అనర్హులుగా ఉన్నట్లు నిర్ధారణ అయితే, అలాంటి వారికి స్పీకింగ్ ఆర్డర్స్ ద్వారా తెలియజేయాలని అన్నారు. ఇంకనూ ఎవరికైనా నోటీసులు జారీ కాకపోతే వెంటనే నోటీసులు అందజేయాలన్నారు. ఎస్.ఐ.ఆర్ పురోగతి గురించి ఎప్పటికప్పుడు రాజకీయ పార్టీలకు సమాచారం అందించాలని సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, జిల్లాలో ఇంకనూ 6106 మందికి నోటీసులు అందించాల్సి ఉందన్నారు. నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో ఎక్కువ సంఖ్యలో 3865 నోటీసులు పెండింగ్ లో ఉన్నాయని, ఆర్మూర్ లో 1631, బోధన్ లో 16, బాన్సువాడ సెగ్మెంట్ లో 437, బాల్కొండ నియోజకవర్గంలో 157 నోటీసులు ఇంకనూ అందించాల్సి ఉందని తెలిపారు. వీరిలో అత్యధిక మంది ఇతర ప్రాంతాలకు వలస వెళ్ళడం, ఓటరు జాబితాలో పొందుపరచిన చిరునామాలలో ఉండకపోవడం వంటి కారణాల వల్ల నోటీసులు పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. బీ.ఎల్.ఓలను క్షేత్రస్థాయిలో వారి ఇళ్ళకు పదేపదే పంపిస్తూ నోటీసులు అందించే ప్రయత్నం చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ పురోగతి గురించి ఎప్పటికప్పుడు రాజకీయ పార్టీలకు సమాచారం తెలియజేస్తున్నామని, ఈ.ఆర్.ఓ, ఏ.ఈ.ఆర్.ఓల కార్యాలయాల నోటీసు బోర్డులలో కూడా సమాచారాన్ని ప్రదర్శించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. కాగా, ఇప్పటికే నోటీసులు అందుకున్న ఓటర్లు బీ.ఎల్.ఓలను నేరుగా కలిసే అవకాశం లేనట్లైతే ఆన్లైన్ ద్వారా వాట్సప్, ఈ-మెయిల్ ద్వారా సంప్రదించి ధృవీకరణ పత్రాలు పంపవచ్చని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తు.చ తప్పక పాటించాలని, హియరింగ్ ను పారదర్శకంగా నిర్వహిస్తూ, నిర్ణీత గడువు లోపు ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఈ.ఆర్.ఓలను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ భుజంగరావు, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఆర్డీఓ రాజేంద్ర కుమార్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన

## జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 1 లోకల్ గైడ్ :** కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని మౌలిక వసతులను అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా కొనుగోలు కేంద్రాల వద్ద షెడ్లు, తాగునీరు, తాత్కాలిక మరుగుదొడ్లు వంటి సౌకర్యాలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. రైతులకు ధాన్యం కొనుగోలు ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించేలా కొనుగోలు కేంద్రాల వద్ద సన్న రకం ధాన్యం నాణ్యతా ప్రమాణాలు, కొనుగోలు విధానం, ఫిర్యాదుల పరిష్కారం కోసం సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లతో కూడిన ఫ్లెక్సీలను స్పష్టంగా ప్రదర్శించాలని తెలిపారు. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసిన అనంతరం 48 గంటల్లోపు రైతుల బ్యాంకు ఖాతాల్లో చెల్లింపులు జరిగేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా, పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విధులు నిర్వహించే సిబ్బందికి ఇప్పటికే అవసరమైన శిక్షణ అందించామని అధికారులు జిల్లా కలెక్టర్‌కు వివరించారు. కొనుగోలు ప్రక్రియ, నాణ్యతా ప్రమాణాలు, ఆన్‌లైన్ నమోదు తదితర అంశాలపై సిబ్బందికి పూర్తి అవగాహన కల్పించినట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన మౌలిక వసతులు, పరికరాలు, ఇతర ఏర్పాట్లను ముందుగానే సిద్ధం చేసుకుని రైతులకు సక్రమమైన, పారదర్శకమైన కొనుగోలు సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వ నిర్దేశిత నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా శుభ్రపరిచి, తేమ లేకుండా ఆరబెట్టి, సంబంధిత ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వ కొనుగోలు సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా యంత్రాంగం కోరింది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్, జిల్లా సహకార అధికారి రామ్మోహన్, పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, ప్రత్యేక అధికారి శ్రీధర్ రెడ్డి, తహసీల్దార్ హిమబిందు, ఎంపీడీవో హెప్సిబా రాణి, కామారెడ్డి సింగరేణి చైర్మన్ గూడెం శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ చింతల దివ్య తదితరులు పాల్గొన్నారు.

# రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో విద్యార్థుల భద్రత, ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదు.

.. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

విద్య, వసతి, భోజనం, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

వార్డెన్ హాస్టల్‌లో ఉంటే 90 శాతం సమస్యలు పరిష్కారం

హాస్టళ్లలో విద్యార్థులతో పారిశుధ్య పనులు చేయిస్తే కఠిన చర్యలు

పాము, ఎలుక కాట్లు, ఫుడ్ పాయిజనింగ్

ఘటనలకు పూర్తి స్థాయిలో అడ్డుకట్ట వేయాలి

నెలకోసారి స్థానిక సంస్థల ఆధ్వర్యంలో

ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ నిర్వహించాలి

కాంపౌండ్ వాల్ లేని హాస్టళ్లు ప్రతిపాదనలు సమర్పించాలి

విద్యార్థుల ఆరోగ్యం, మానసిక స్థితిపై నిరంతర పర్యవేక్షణ ఉండాలి

గురుకుల పాఠశాల నిర్వహణపై సమీక్షించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం, అక్టోబర్-01: లోకల్ గైడ్ :** రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో విద్యార్థుల భద్రత, ఆరోగ్యం విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం సహించబోమని, విద్య, వసతి, భోజనం, ఇతర మౌలిక వసతుల విషయంలో అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి జిల్లా కలెక్టర్ గురువారం కలెక్టరేట్ లో సంబంధిత శాఖల అధికారులు, రెసిడెన్షియల్ విద్యాసంస్థల అధికారులతో విద్యాసంస్థల నిర్వహణ, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, భోజనం, పారిశుద్ధ్యం, భద్రత తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ రెసిడెన్షియల్ విద్యా సంస్థలకు సంబంధించిన అంశాలపై ప్రభుత్వం అత్యంత సున్నితంగా వ్యవహరిస్తోందని కలెక్టర్ తెలిపారు. చిన్న పాటి ఘటనలను సైతం ఉన్నత స్థాయిలో పరిశీలిస్తున్నారని, ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి ప్రత్యేక విభాగం రెసిడెన్షియల్ విద్యాసంస్థలను ప్రతిరోజూ పర్యవేక్షిస్తోందని పేర్కొన్నారు.

వార్డెన్ హాస్టల్‌లో ఉంటే 90 శాతం సమస్యలు పరిష్కారం :

సీనియర్ అధికారులు తరచూ హాస్టళ్లను సందర్శిస్తున్నప్పటికీ, సంబంధిత హాస్టల్ వార్డెన్లు స్థానికంగా ఉంటూ నిరంతరం పర్యవేక్షించడం అత్యంత కీలకమని కలెక్టర్ అన్నారు. వార్డెన్ హాస్టల్‌లోనే ఉండేలా చర్యలు తీసుకుంటే 90 శాతం సమస్యలు పరిష్కారమవుతాయని పేర్కొన్నారు. వచ్చే వారం నుంచి తాను రెసిడెన్షియల్ విద్యా సంస్థలను అర్ధరాత్రి, తెల్లవారుజామున వంటి అనూహ్య సమయాల్లో ఆకస్మికంగా తనిఖీ చేస్తానని తెలిపారు. ఆ సమయంలో హాస్టల్ వార్డెన్ విధుల్లో లేకపోతే వెంటనే సస్పెన్షన్‌కు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

విద్యార్థులతో పారిశుద్ధ్య పనులు చేయిస్తే కఠిన చర్యలు :

వంట సిబ్బంది, పారిశుద్ధ్య సిబ్బంది, ఇతర సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. అవుట్‌సోర్సింగ్ సిబ్బంది సక్రమంగా విధులు నిర్వహించకపోతే వారిని తొలగించేందుకు అధికారులు చర్యలు తీసుకోవచ్చని, పని చేయని సిబ్బందికి ఎలాంటి సిఫార్సులు చెల్లవని స్పష్టం చేశారు. పారిశుద్ధ్య సిబ్బందితో పారిశుద్ధ్య పనులు చేయించాలని అన్నారు. విద్యార్థులతో హాస్టల్ శుభ్రం చేయించడం వంటి ఘటనలు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు.

నెలకోసారి ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్.. పొదలు, పిచ్చి మొక్కలు పూర్తిగా తొలగించాలి :

ప్రతి నెల ఒకసారి స్థానిక సంస్థలు, గ్రామ పంచాయతీలు లేదా మున్సిపాలిటీల ఆధ్వర్యంలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందుకు అధికారులు ముందుగానే షెడ్యూల్ రూపొందించాలని, నిర్ణయించిన తేదీన ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం జరగకపోతే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. మండల పంచాయతీ అధికారులతో సమన్వయం చేసుకోవాలని తెలిపారు. ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాల్లో హాస్టల్ పరిసరాల్లోని పొదలను పూర్తిగా తొలగించి, అనవసరమైన పిచ్చి మొక్కలను తొలగించి పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. రోజువారీ పారిశుద్ధ్య పనులను మాత్రం హాస్టల్‌లోని పారిశుద్ధ్య సిబ్బందే నిర్వహించాలని స్పష్టం చేశారు.

ఫుడ్ పాయిజనింగ్‌కు మూడు కారణాలను పూర్తిగా నివారించాలి :

ఫుడ్ పాయిజనింగ్ ఘటనలకు ప్రధానంగా నాణ్యత లేని ముడి సరుకులు, వంట ప్రదేశం, పాత్రలు పరిశుభ్రంగా లేకపోవడం, ఉద్దేశపూర్వకంగా కలుషితం చేయడం వంటి కారణాలు ఉండే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. ఈ మూడు అంశాలపై పూర్తి నియంత్రణ సాధించవచ్చని అన్నారు. స్టోర్ ఇన్‌చార్జిలు సరుకులను స్వీకరించే ముందు వాటి నాణ్యతను తప్పనిసరిగా పరిశీలించాలని, నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా లేకపోతే సరుకులను తిరస్కరించాలని సూచించారు. వంట సిబ్బందికి ఆహారం కలుషితం కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శిక్షణ ఇవ్వాలని, వంటశాల, పాత్రలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ఆదేశించారు. ఫుడ్ పాయిజనింగ్ ఘటనలను ప్రభుత్వం ఏమాత్రం సహించదని స్పష్టం చేశారు.

పాము, ఎలుక కాట్లకు పూర్తిగా అడ్డుకట్ట వేయాలి:

హాస్టళ్లలో విద్యార్థులకు పాము కాటు, ఎలుక కాటు వంటి ఘటనలు జరగడం ఏమాత్రం సహించరానివని కలెక్టర్ అన్నారు. ఎలుకలు, పాములకు సంబంధించిన సమస్యలు ఉన్న చోట ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నిధులు అవసరమైతే ప్రతిపాదనలు సమర్పించాలని, ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయిస్తామని తెలిపారు. విద్యార్థులకు పాము లేదా ఎలుక కాటు ఘటనలు జరగకుండా అధికారులు పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. కాంపౌండ్ వాల్ లేని హాస్టళ్లకు ఉపాధి హామీ పనుల క్రింద ప్రతిపాదనలు : కాంపౌండ్ వాల్ లేని హాస్టళ్ల వివరాలను సంబంధిత శాఖాధిపతులకు తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. శాఖల నుంచి ప్రతిపాదనలు సమర్పిస్తే ఉపాధి హామీ పనుల క్రింద ప్రభుత్వ సంస్థల కేటగిరీలో కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులను చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. వర్షాకాలంలో గోడలను తాకినప్పుడు విద్యుత్ షాక్‌కు గురయ్యే పరిస్థితులు ఉన్న భవనాల వివరాలను వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని, అవసరమైన సాంకేతిక సవరణలు చేపట్టాలని ఆదేశించారు.

పెండింగ్ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి :

అన్ని విద్యాసంస్థల్లోని, హాస్టళ్లలో స్లాబ్ ప్లాస్టరింగ్, తదితర పెండింగ్ పనుల వివరాలను సమర్పించాలని, వాటిని త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.

లైంగిక వేధింపులపై జీరో టాలరెన్స్.. క్రిమినల్ కేసులు నమోదు :

రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో లైంగిక వేధింపులకు సంబంధించిన ఏ ఘటన జరిగినా జీరో టాలరెన్స్ విధానాన్ని పాటిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇలాంటి ఘటనలపై అత్యంత కఠినమైన చర్యలు తీసుకోవడంతో పాటు అవసరమైన సందర్భాల్లో క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఎలాంటి ఘటననూ దాచిపెట్టే ప్రయత్నం చేయవద్దని, సమస్య ఉన్న వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. విద్యార్థులతో అధికారులు, వార్డెన్లు క్రమం తప్పకుండా మాట్లాడాలని, వారి సమస్యలను తెలుసుకోవాలని సూచించారు. హాస్టళ్లలో స్పష్టమైన విజిలెన్స్ వ్యవస్థ ఉండాలని తెలిపారు.

విద్యార్థుల ఆరోగ్యం, మానసిక స్థితిపై నిరంతర పర్యవేక్షణ :

విద్యార్థుల ఆరోగ్యాన్ని క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ఏ విద్యార్థికైనా జ్వరం లేదా ఇతర ఆరోగ్య సమస్యలు ఉంటే ఏఎన్ఎం వెంటనే స్పందించి వైద్య సేవలు అందించాలని, జ్వరం తగ్గకపోతే మెరుగైన వైద్యం కోసం అవసరమైన ఏర్పాట్లు వెంటనే చేయాలని సూచించారు. ఒత్తిడికి గురవుతున్న విద్యార్థులను గుర్తించి అవసరమైన కౌన్సెలింగ్ అందించాలని, విద్యార్థులతో నిరంతరం మాట్లాడి సరైన మార్గనిర్దేశం చేయాలని సూచించారు. అప్రమత్తంగా ఉంటే అనవసర ఘటనలను పూర్తిగా నివారించవచ్చని అన్నారు.

డైట్, కాస్మోటిక్, అద్దె, విద్యుత్, సిబ్బంది జీతాల పెండింగ్ వివరాలు సమర్పించాలి :

డైట్ చార్జీలు, పెండింగ్ బిల్లులను ప్రభుత్వం నుంచి త్వరలోనే క్లియర్ చేయించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. డైట్, కాస్మోటిక్ చార్జీలు, అద్దె చార్జీలు, విద్యుత్ బిల్లులు, ఏజెన్సీల వారీగా సిబ్బంది జీతాలు, తదితర అంశాల్లో ఎంత మొత్తం పెండింగ్‌లో ఉంది, సంబంధిత టోకెన్ నంబర్లతో సహా పూర్తి వివరాలను సమర్పించాలని ఆదేశించారు. ఈ వివరాల ఆధారంగా ప్రభుత్వంతో సంప్రదించి నిధులు త్వరగా విడుదలయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. 99 రోజుల పాటు అత్యంత సమర్థవంతంగా పనిచేసి ఒక్కరోజు నిర్లక్ష్యం చేసినా అనుకోని ఘటనలు జరిగే అవకాశం ఉంటుందని, అందువల్ల ప్రతి రోజు, ప్రతి సమయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు.

యూనిఫాం సరఫరా, పెండింగ్ వివరాలు సమర్పించాలి

ప్రతి రెసిడెన్షియల్ విద్యాసంస్థలో విద్యార్థులకు అందించాల్సిన స్కూల్ యూనిఫాంలు ఎంతమేరకు సరఫరా అయ్యాయి, ఇంకా ఎంతమేర పెండింగ్‌లో ఉన్నాయి అనే పూర్తి వివరాలను సంస్థల వారీగా సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో మంజూరైన టాయిలెట్ నిర్మాణాలు, ఇతర అభివృద్ధి పనులను అత్యంత వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే మంజూరైన అభివృద్ధి పనులను ఎలాంటి ఆలస్యం లేకుండా చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.ఈ సమావేశం లో జిల్లా ఎస్సి, బిసి అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి, జిల్లా మైనారిటీ అభివృద్ధి అధికారి ముజాహిద్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఫిరంగి, ఆర్ సీవో లు, హాస్టల్ సంక్షేమ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి




# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోండి

### కరకగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్



**కరకగూడెం, లోకల్ గైడ్ న్యూస్ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండల పరిధిలో అర్హత కలిగిన ప్రతి గ్రాడ్యుయేట్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలని కరకగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ కోరారు. 2023 నవంబర్ నాటికి డిగ్రీ లేదా దానికి సమానమైన విద్యార్హత పూర్తి చేసిన అర్హులైన గ్రాడ్యుయేట్లు ఫారం--18 ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. సెప్టెంబర్ 28 నుంచి నవంబర్ 6 వరకు ఓటరు నమోదు ప్రక్రియ కొనసాగుతుందని పేర్కొన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటును నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. నమోదు కోసం ఓటర్ ఐడీ కార్డు (ఈపీఐసీ), ఆధార్ కార్డు, డిగ్రీ/గ్రాడ్యుయేషన్ సర్టిఫికేట్, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో, మొబైల్ నంబర్ తదితర వివరాలు అవసరమని తెలిపారు. ప్రజాస్వామ్య ప్రక్రియలో ప్రతి అర్హుడి భాగస్వామ్యం అవసరమని సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ పేర్కొన్నారు.

# రుద్రాక్షపల్లి గ్రామం లో అంగరంగ వైభావంగా పండుగుల కోట్ల రూపాయలు తో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన

### ....సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్



**సత్తుపల్లి , లోకల్ గైడ్ :** మండలం - రుద్రాక్షపల్లి పంచాయతీ - రుద్రాక్షపల్లి గ్రామం లో ... రుద్రాక్షపల్లి పంచాయతీ ప్రజలకు సుమారు 1200 స్మార్ట్ రేషన్ కార్డ్స్ పంపిణి చేసిన ...... సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ : రుద్రాక్షపల్లి గ్రామం, కొమ్ముగూడెం, బాసారం, తోగ్గుడెం, రంగాపురం, సత్యం పేట గ్రామం లో మొత్తం కలిపి 28 సీసీ రోడ్లు గాను 1.50 లక్షలు రూపాయలు నిధులతో నిర్మాణం పూర్తి ఐనా సందర్బంగా సీసీ రోడ్ల ప్రారంభించిన ..... డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ... రుద్రాక్షపల్లి గ్రామ పంచాయతీ లో ఇప్పటివరకు జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు 4 కోట్ల రూపాయలు తో సత్తెమ్మ గుడి రోడ్, 3 స్త్రీ శక్తి భవనాలు, నా వాటర్ ప్లాంట్, సోలార్ మోటర్స్, సోలార్ లైట్స్, ఇందిరమ్మ మొదటి విడత లో 42 ఇల్లు ఇచ్చిన సందర్భంగా ప్రజలకు అభివృద్ధి పూర్తి చేసిన సందర్భంగా వివరించారు. రాగమయి దయానంద్ అంతే కాకుండా రుద్రాక్షపల్లి గ్రామ పంచాయతీ అభివృద్ధి లో భాగం గా గ్రామం లో 10 సీసీ కెమెరా లు, ని ప్రారంభించిన....రాగమయి దయానంద్ గారు..... ముఖ్యం గా రుద్రాక్షపల్లి వైకుంఠ దామం లో దహన కార్యక్రమం కు ఉచితంగా కట్టే పుల్లలు ఇవ్వటం జరుగుతుంది అని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి చైర్మన్ దోమ ఆనంద్, , ఎంపీడీవో , రుద్రాక్షపల్లి గ్రామ సర్పంచ్ పాయం నాగేంద్ర బాబు, ఉపసర్పంచ్ భూపతి రెడ్డి,సత్తుపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి, నాయకులు భరత్ కుమార్ బత్తుల, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు దామోదర్ రావు పిన్నమనేని, ఖమ్మం జిల్లా నాయకులు హలవత్ అర్జున్,నాయకులు వసంత రావు, సారా రవి, సోయం సత్యం, తాటి నాగేష్, వార్డు నెంబర్స్, రుద్రాక్షపల్లి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,సత్తుపల్లి మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్, నాయకులు, ప్రజలు,లబ్ధిదారులు,మహిళలు పాల్గొన్నారు ....

# నల్లబెల్లి మండలంలో స్టార్ ప్రెస్ క్లబ్ ఏకగ్రీవ ఎన్నిక.

### అధ్యక్షులుగా బండారి భాస్కర్, ప్రధాన కార్యదర్శిగా జంగిలి రాజు,కోశాధికారిగా మామిండ్ల వీరారెడ్డి... ఎన్నిక




**వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి,(లోకల్ గైడ్ న్యూస్) :** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలో స్టార్ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. జర్నలిస్టుల ఐక్యత, వృత్తిపరమైన సమస్యల పరిష్కారం, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడమే లక్ష్యంగా నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. స్టార్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా బండారి భాస్కర్ (నమస్తే తెలంగాణ), ప్రధాన కార్యదర్శిగా జంగిలి రాజు (ఆదాబ్ హైదరాబాద్), కోశాధికారిగా మామిండ్ల వీరారెడ్డి (మనం), గౌరవ అధ్యక్షులుగా ఎం.డి. చాంద్ పాషా (ఆంధ్రప్రభ) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా గుండెకారి మోహన్ రావు (వి6 వెలుగు), అత్తే నవీన్ (దిశ) లతోపాటు పలువురు పత్రికా విలేకరులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు బండారి భాస్కర్ మాట్లాడుతూ.. జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తామని, ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో మీడియా పాత్రను మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. మండలంలో జర్నలిస్టుల మధ్య ఐక్యతను పెంపొందిస్తూ, వృత్తిపరమైన గౌరవాన్ని కాపాడేందుకు సమష్టిగా పనిచేస్తామని పేర్కొన్నారు.

# కాంగ్రెస్ హామీల అమలులో విఫలమైంది

### ఎస్సీ సెల్ నియోజకవర్గస్థాయి సమావేశంలో రసమయి బాలకిషన్, దాసరి మనోహార్ రెడ్డి



**పెద్దపల్లి: అక్టోబర్ :1( లోకల్ గైడ్ ) :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. పెద్దపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ ఎస్సీ సెల్ ముఖ్య నాయకుల సమావేశం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. సమావేశానికి మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, అయితే అధికారంలోకి వచ్చిన అనంతరం వాటి అమలులో జాప్యం జరుగుతోందని ఆరోపించారు. ఆరు గ్యారంటీలు, ఇతర ఎన్నికల హామీల అమలు తీరుపై ప్రజల్లో చర్చ జరుగుతోందని పేర్కొన్నారు. ఇటీవల పెద్దపల్లిలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వ హామీల అమలుపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించినట్లు వార్తలు వెలువడ్డాయి. రసమయి బాలకిషన్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించడంపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతోందని ఆయన ఇటీవల చేసిన వ్యాఖ్యలను కూడా ప్రస్తావించారు. దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రజలకు వివరించి, వాటి అమలు కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ఎస్సీ వర్గాల సమస్యలను గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు గుర్తించి, వాటి పరిష్కారానికి పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఎస్సీ సెల్ నాయకులు గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకోవాలని, సంక్షేమ పథకాల అమలు తీరును పరిశీలించాలని సమావేశంలో చర్చించినట్లు తెలిపారు. పార్టీ శ్రేణుల మధ్య సమన్వయాన్ని పెంచుకుంటూ ప్రజా సమస్యలపై నిరంతరం కార్యక్రమాలు నిర్వహించాలని నాయకులు సూచించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ ఎస్సీ సెల్ నియోజకవర్గ స్థాయి నాయకులు, ముఖ్య కార్యకర్తలు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధుల సంక్షేమం, ఆరోగ్యం హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం ప్రాధాన్యత

### అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం ప్రత్యేక కార్యక్రమం

**కామారెడ్డి జిల్లా, అక్టోబర్ 1 లోకల్ గైడ్ :** అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గురువారం వృద్ధుల సంక్షేమం, ఆరోగ్యం, న్యాయపరమైన హక్కులు మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించే ప్రత్యేక కార్యక్రమాన్ని డి ఆర్ డి ఏ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి నాగరాణి గారు ముఖ్య అతిథిగా హాజరై వృద్ధుల హక్కులు, వారికి అందుబాటులో ఉన్న న్యాయ సేవలు మరియు వృద్ధుల సంక్షేమానికి సంబంధించిన చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వృద్ధులు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని, వారికి అందుబాటులో ఉన్న న్యాయ సహాయ సేవలను అవసరమైన సందర్భాల్లో వినియోగించుకోవాలని సూచించారు. వృద్ధుల పట్ల కుటుంబ సభ్యులు, సమాజం బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరాన్ని వివరించారు.అదనపు కలెక్టర్ గిరి మాట్లాడుతూ, వృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు సేవలను వివరించారు. వృద్ధులకు ప్రభుత్వ సేవలు సులభంగా అందేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వృద్ధుల ఆరోగ్యం, భద్రత మరియు గౌరవప్రదమైన జీవనానికి ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని వివరించారు. 200 మంది వృద్ధ మహిళా సంఘాల సభ్యులకు వైద్య



సేవలుకార్యక్రమంలో భాగంగా 210 మంది వృద్ధ మహిళా సంఘాల సభ్యులకు కంటి పరీక్షలు మరియు సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. కంటి పరీక్షల అనంతరం అవసరమైన వారికి కళ్లజోళ్లు, వైద్యుల సూచన మేరకు అవసరమైన వారికి మందులు అందజేశారు. వృద్ధుల ఆరోగ్య సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన వైద్య సేవలు అందించేందుకు ఇటువంటి ఆరోగ్య శిబిరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని కార్యక్రమ నిర్వాహకులు తెలిపారు.

రాజుశ్రాూషణ విభాగం ఆధ్వర్యంలో అవగాహన

అనంతరం రాజుశ్రాూషణ విభాగం రూపొందించిన్రూ ద్వారా వృద్ధులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వృద్ధుల సంక్షేమం, వారికి అందుబాటులో ఉన్న ప్రభుత్వ సేవలు, హక్కులు మరియు సామాజిక భద్రతకు సంబంధించిన అంశాలను వివరించారు. వృద్ధులు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని, తమకు అందుబాటులో ఉన్న సేవలపై అవగాహన పెంపొందించుకోవాలని అధికారులు సూచించారు.

పలువురు అధికారులు, ప్రతినిధుల పాల్గొనడం

ఈ కార్యక్రమంలో ట్రైనీ సబ్ కలెక్టర్ శ్రీ రవితేజ గారు, జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డా. వెంకటస్వామి గారు, సఖి కోఆర్డినేటర్ శ్రీమతి కవిత గారు, చీ+నా సహారా ప్రతినిధి శ్రీ సాహిత్ గౌడ్ గారు, లీడ్ బ్యాంక్ మేనేజర్ గారు, జిల్లా సమాఖ్య ాదీలు శ్రీమతి గోదావరి, శ్రీమతి లక్ష్మి, శ్రీమతి శాంత, కంటి వైద్య నిపుణులు డా. లింబాద్రి గారు తదితరులు పాల్గొన్నారు.అలాగే ాజుశ్రా ప్రత్యేక అధికారి శ్రీ సునీల్ రెడ్డి గారు కార్యక్రమంలో పాల్గొని మార్గదర్శకత్వం అందించారు.కార్యక్రమాన్ని ఐ=ణూ తరఫున అదనపు ఐ=ఖూ శ్రీమతి విజయలక్ష్మి గారు పర్యవేక్షించారు.వృద్ధుల సంక్షేమానికి సమాజం సమష్టి బాధ్యతవృద్ధుల అనుభవం, జ్ఞానం సమాజానికి విలువైన సంపద అని, వారి గౌరవం, ఆరోగ్యం, భద్రత హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు పేర్కొన్నారు.

# ఫోన్ మోజులో వైద్యుల నిర్లక్ష్యం

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో పసిపాపల ప్రాణాలతో చెలగాటం

### పసిపాపల రోదనకంటే ఫోన్ శబ్దం వైద్యులకు ముఖ్యం




**లోకల్ గైడ్, వికారాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి :** వికారాబాద్ తెలంగాణ ముఖ్యమంత్రి సీఎం సొంత జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేద, మధ్యతరగతి ప్రజలకు వైద్యులే దేవుళ్లతో సమానం. ముఖ్యంగా శిశు వైద్య విభాగానికి వచ్చే అభం శుభం తెలియని పసిపాపల ప్రాణాలు పూర్తిగా వైద్యులు, వైద్య సహాయక సిబ్బంది చేతుల్లోనే ఉంటాయి. కానీ, ఇటీవల ప్రభుత్వ ఆసుపత్రుల్లో కొందరు సిబ్బంది విధులు నిర్వహిస్తూనే నిరంతరం సెల్ ఫోన్లలో మాట్లాడటం, సామాజిక మాధ్యమాల్లో మునిగిపోవడం చిన్నారుల ఆరోగ్యానికే కాకుండా వారి ప్రాణాలకే తీవ్ర ముప్పుగా మారుతోంది. పసిపిల్లల పట్ల నిర్లక్ష్యం తీవ్రమైన పరిణామాలు చిన్న పిల్లలు తమ బాధను మాటల్లో చెప్పలేరు. వారి శరీరంలో వచ్చే మార్పులు, శ్వాస తీసుకునే విధానం, శరీర కదలికల ఆధారంగానే వైద్యం అందించాలి. కానీ ఫోన్ సంభాషణల్లో మునిగిపోవడం వల్ల ఈ ముఖ్యమైన సూచనలను గుర్తించడంలో తీవ్ర ఆలస్యం జరుగుతోంది. అత్యవసర సమయంలో సున్నితమైన విభాగాల్లో ప్రతీ క్షణం ఎంతో విలువైనది. ఫోన్ వ్యామోహంలో పడి అత్యవసర పరిస్థితుల్లో ఉన్న బాధితులను సకాలంలో పట్టించుకోకపోవడం క్షమించరాని నేరం. చిన్న పిల్లలపై ఎందుకు అంత చిన్నచూపు ఆసుపత్రికి వచ్చే పెద్దవారు తమ బాధను బిగ్గరగా చెప్పగలరు, ప్రశ్నించగలరు. కానీ నోరు లేని పసిపాపలు తమ వేదనను కేవలం ఏడుపు ద్వారానే వ్యక్తంచేస్తారు. సమాజంలోనూ ఆసుపత్రి ఈ పసికందుల రక్షణ పట్ల కనీస జవాబుదారీతనం కొరవడటమే ఈ నిర్లక్ష్యానికి మూలకారణం. బాధితుల నుంచి తక్షణ నిరసన రాదనే ధీమాతోనే కొందరు సిబ్బంది తమ కనీస బాధ్యతలను విస్మరిస్తున్నారు. ప్రభుత్వాలు ఏం చేస్తున్నాయి? తీసుకోవాల్సిన చర్యలు ప్రభుత్వాలు ఎంతటి ఆధునిక వైద్యం అందించినా నిధులు కేటాయించినా... మానవ వనరుల పర్యవేక్షణ లేకపోతే అన్నీ బూడిదలో పోసిన పన్నీరే అవుతున్నాయి. అత్యవసర మరియు శిశు సంరక్షణ విభాగాలలో విధుల్లో ఉండే వైద్యులు,తమ వ్యక్తిగత ఫోన్లను వాడకుండా స్పష్టమైన నిషేధం విధించాలి. వైద్యవృత్తి కేవలం ఉద్యోగం మాత్రమే కాదు, అదొక పవిత్రమైన బాధ్యత. పసిపిల్లల ప్రాణాలతో చెలగాటమాడే ఈ అలవాటును సిబ్బంది ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ఎంతో నమ్మకంతో వచ్చే పేద తల్లిదండ్రుల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత వైద్య వ్యవస్థపై ఉంది. పసిపాపల రోదన కంటే ఫోన్ శబ్దం ముఖ్యం కాదని ప్రతి ఒక్కరూ గుర్తించినప్పుడే ఆసుపత్రుల్లో చిన్నారుల ప్రాణాలకు నిజమైన రక్షణ లభిస్తుంది దీనిపై అధికారులు స్పందిస్తూ నిత్యం ప్రతిరోజు వస్తున్న అవుట్ పేషెంట్స్ ప్రజలకు మంచి వైద్యం అందించాలని ప్రజలు కోరుతున్నారు.

# రేవంత్ రెడ్డికి కేటీఆర్‌ను ఓడించే దమ్ముందా?

### హామీలు అమలు చేయక..

### కక్షసాధింపు చర్యలతో రాక్షస ఆనందం

### బిఆర్‌టియు నేత 'టైగర్ కృష్ణయ్య సవాల్

**లోకల్ గైడ్, వికారాబాద్ జిల్లా బ్యూరో :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, బిఆర్టియు బి ఆర్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు టైగర్ కృష్ణయ్య విమర్శించారు. హామీలను నెరవేర్చకుండా ప్రతిపక్ష నేతలపై అక్రమ కేసులు బనాయిస్తూ, జైలుకు పంపుతూ రేవంత్ రెడ్డి, ఆయన మంత్రులు కక్షసాధింపు రాజకీయాలు చేస్తూ రాక్షస ఆనందం పొందుతున్నారని ఆయన మండిపడ్డారు.

పోలీసుల మోహరింపులు, గృహనిర్బంధాల నడుమ సిరిసిల్ల సభ

నిన్న సిరిసిల్లలో జరిగిన సీఎం సభ వేలాది మంది పోలీసుల రక్షణలో జరిగిందని, బిఆర్ఎస్ నాయకులను అక్రమంగా గృహనిర్బంధాలు చేశారని కృష్ణయ్య తెలిపారు. డ్వాక్రా మహిళలను బెదిరించి, బలవంతంగా సమీకరించి సభ నిర్వహించుకోవాల్సిన దుస్థితి కాంగ్రెస్‌కు వచ్చిందని ఎద్దేవా చేశారు. తెలంగాణ తెచ్చిన కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులను బూతులు తిట్టడానికే ఈ సభను



పరిమితం చేశారని, రాష్ట్ర అభివృద్ధిపై ప్రభుత్వానికి ఎలాంటి ఆలోచన లేదని దుయ్యబట్టారు.

ప్రజా వ్యతిరేకత.. స్తంభించిన సంక్షేమం

గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై, సీఎం రేవంత్ రెడ్డిపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందని పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను కాంగ్రెస్ నిలిపివేసిందని, కనీసం ఇచ్చిన హామీలను కూడా నెరవేర్చలేక పోతోందని విమర్శించారు. పాలన వదిలేసి సీఎం కుటుంబం, మంత్రులు, ఎమ్మెల్యేలు వేలాది ఎకరాల భూములను అక్రమంగా సంపాదించడమే ధ్యేయంగా పనిచేస్తున్నారని ఆరోపించారు.

తీవ్ర సమస్యల్లో ప్రజలు.. కాంగ్రెస్‌పై తిరుగుబాటు తప్పదు

రాష్ట్రంలో రైతులు, నిరుద్యోగులు, ఉద్యోగులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరెంట్ కోతలు, ఎరువుల కొరత, విద్యా-వైద్య రంగాల్లో సమస్యలు, జీతాల ఆలస్యంతో ప్రజలు అల్లాడుతున్నారని, త్వరలోనే కాంగ్రెస్ పాలనపై ప్రజల తిరుగుబాటు ఖాయమని స్పష్టం చేశారు.

కొడంగల్‌కే ప్రాధాన్యం.. జిల్లాను పట్టించుకోని సీఎం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికారాబాద్ జిల్లాలోని తన సొంత నియోజకవర్గమైన కొడంగల్‌ను మాత్రమే అభివృద్ధి చేసుకుంటూ, మిగతా జిల్లా మొత్తాన్ని విస్మరించారని కృష్ణయ్య విమర్శించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరించి ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలని, లేకుంటే రాబోయే ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

# జానపద కళాకారుల ఆత్మీయ సమ్మేళన మహోత్సవ



**పెద్దపల్లి జిల్లా అక్టోబర్ 01 (లోకల్ గైడ్) :** పెద్దపల్లి మండలం, దేవునిపల్లి గ్రామంలోని శ్రీ. లక్ష్మి నరసింహ స్వామి వారి ఆలయ ప్రాంగణంలో తార ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో పెద్దపల్లి, మంచిర్యాల జగిత్యాల జిల్లాల జానపద కళాకారుల ఆత్మీయ సమ్మేళన మహోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పలు గ్రామాల సర్పంచ్లు కళాకారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబాలకు ధైర్యం చెప్పిన మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్

### పలువురు నాయకుల కుటుంబాలను పరామర్శించి అండగా ఉంటామని భరోసా





**కారేపల్లి, అక్టోబర్ 1 (లోకల్ గైడ్ న్యూస్):** కారేపల్లి మండలంలో మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ గురువారం పర్యటించారు. విశ్వనాథపల్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు వల్లభనేని గురువయ్య, భాగ్యనగర్ తండాకు చెందిన సీపీఐ నాయకులు గుగులోతు ధారసింగ్ (చందా) దశదిన కర్మలకు హాజరైన ఆయన వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కష్టకాలంలో కుటుంబాలకు అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, ఇల్లందు మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్లు, సర్పంచ్ భూక్యా లక్ష్మణ్, వార్డు సభ్యులు భూక్యా కిషన్, గుగులోతు నాగేశ్వరరావు, నాయకులు అజ్మీరా వీరన్న, వాంకుడోత్ నరేష్, భూక్యా రాంకిషోర్, మాజీ ఎంపీపీ జర్పుల లక్ష్మణ్, భూక్యా రాజేష్, గుగులోతు హారు తదితరులు పాల్గొన్నారు.

# వయోవృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట: జిల్లా కలెక్టర్ రాజర్షిషా



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ అక్టోబర్ 1 :** వయోవృద్ధుల సంక్షేమం, భద్రతకు జిల్లా యంత్రాంగం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని జిల్లా కలెక్టర్ రాజర్షిషా స్పష్టం చేశారు. గురువారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో వృద్ధుల కోసం ప్రత్యేకంగా వృద్ధాశ్రమం, ప్రణాం డే కేర్ సెంటర్లను ఏర్పాటు చేసి విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. వారికి మెడికల్ హెల్ప్ క్యాంపులు, కంటి పరీక్షలు, ప్రభుత్వ పరంగా అందవలసిన పుస్తకాలు, సంక్షేమ ఫలాలను అందిస్తున్నట్లు వెల్లడించారు. ఉద్యోగులు లేదా ప్రజాప్రతినిధులు ఎవరైనా సరే తమ తల్లిదండ్రులను, వయోవృద్ధులను సరిగా చూసుకోకపోతే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. బాధ్యత విస్మరించి వృద్ధులను నిర్లక్ష్యం చేస్తే, వారి జీతం నుంచి ఆటోమేటిక్‌గా కోత విధించి నేరుగా వృద్ధులకు అందించేలా చట్టపరమైన నిర్ణయం తీసుకున్నామని, ఇది ఇప్పటికే అసెంబ్లీలో ఆమోదం పొంది అమల్లోకి వచ్చిందని తెలిపారు. అదేవిధంగా, గతంలో భావోద్వేగంతో పిల్లలకు రాసిచ్చిన భూములను.. ఆ తర్వాత వారు సరిగ్గా చూసుకోకపోతే తిరిగి వెనక్కి పొందేలా చట్టంలో వెసులుబాటు ఉందని అన్నారు. ఇలాంటి సమస్యలు ఎదురైతే వయోవృద్ధులు నేరుగా తనకు దరఖాస్తు చేసుకోవచ్చని, వెంటనే స్పందించి న్యాయం చేస్తామని భరోసానిచ్చారు. జపాన్ తరహాలో రాబోయే రోజుల్లో మన దేశంలోనూ వయోవృద్ధుల సంఖ్య పెరుగుతుందని, ఆ సమాజానికి తగినట్లుగా వారి ఆరోగ్యం, డే కేర్ కార్యకలాపాలు, రక్షణ బాధ్యతలను ప్రతి ఒక్కరూ విస్మరించకుండా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం పలువురు వయోవృద్ధులను కలెక్టర్ శాలువాతో సత్కరించి, మోమంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, ఎస్సీ కార్పొరేషన్ ఈడి మనోహర్, వయోవృద్ధుల సమైక్య ప్రతినిధులు దేవిదాస్ దేశ్పాండే, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, వయోవృద్ధులు, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక




## శేరిలింగంపల్లిలో ఈసీఐ సెక్రటరీ నవీన్ కుమార్ సమీక్ష

# - సర్-2026 ప్రగతిపై ఆరా

-వంద శాతం నోటీసుల పంపిణీ, ఇంటింటి సర్వే పూర్తి చేయాలి..అధికారులకు ఆదేశం



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 1 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) కార్యదర్శి నవీన్ కుమార్ శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాల ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (సర్–2026) ప్రగతిపై ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఈఆర్ఓ అమిత్ నారాయణ్ నియోజకవర్గంలో జరుగుతున్న ఎన్నికల విధులను వివరించారు. సమావేశంలో ఈసీఐ సెక్రటరీ ముఖ్య ఆదేశాలు జారీ చేశారు, ఓటర్లకు చేరాల్సిన నోటీసులను ఎలాంటి ఆలస్యం లేకుండా 100 శాతం పంపిణీ పూర్తి చేయాలి. "తప్పుల సవరణ: మ్యాపింగ్ లేని, తార్కిక వ్యత్యాసాలు ఉన్న కేసులపై విచారణను సకాలంలో పూర్తి చేయాలి. బీఎల్ఓల విధులు: బూత్ లెవెల్ అధికారులు ప్రతి ఇంటిని సందర్శించి పత్రాలు సేకరించి వెంటనే ఈసిఐ నెట్ లో అప్ లోడ్ చేయాలి. సహాయ కేంద్రాలు: పేదలు, నిరాశ్రయుల కోసం ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ లను మరింత బలోపేతం చేయాలి. ఈ సమావేశంలో అదనపు సీఈఓ వాసం వెంకటేశ్వర్లు, రంగారెడ్డి అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, సంగారెడ్డి అదనపు కలెక్టర్, పటాన్ చెరు ఈఆర్ఓ, ఇతర ఎన్నికల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్‌ను పరిశీలించిన జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోతు హుస్సేన్ నాయక్

డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా పార్టీలకు అతీతంగా జేఏసీగా ఐక్యంగా పోరాడాలి

ప్రజల భూములు, జీవనాధారాన్ని కాపాడేందుకు కృషి చేస్తాం

డంపింగ్ యార్డ్ రద్దు అయ్యే వరకు ప్రజలతో కలిసి పోరాడుతా: జాటోతు హుస్సేన్ నాయక్

జాటోతు హుస్సేన్ నాయక్ పర్యటనలో పాల్గొన్న అందె బాబన్న



**( లోకల్ గైడ్ షాద్ నగర్ ) :** సిద్ధాపూర్: సిద్ధాపూర్ ప్రాంతంలో ప్రతిపాదించిన డంపింగ్ యార్డ్, జీఓ 641 తో స్థానిక రైతులు, గిరిజనులు ఎదురుకోనున్న సమస్యలను నేషనల్ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోతు హుస్సేన్ నాయక్ పరిశీలించారు. సిద్ధాపూర్ పర్యటనలో భాగంగా ముందుగా కొత్తూరు అంబేద్కర్ చౌరస్తాలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జైపీ దర్గాను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అక్కడి నుంచి సిద్ధాపూర్ చేరుకుని డంపింగ్ యార్డ్ కోసం ప్రతిపాదించిన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం సిద్ధాపూర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో జాటోతు హుస్సేన్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు తమ జీవనాధారం ప్రధానంగా వ్యవసాయం, కూరగాయల సాగు, పాడి పరిశ్రమపై ఆధారపడి ఉందని వివరించారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటు వల్ల పర్యావరణంతో పాటు వ్యవసాయం, భూములు, ప్రజల జీవనాధారంపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించి, న్యాయపరంగా తగిన చర్యలు తీసుకునేలా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తామని జాటోతు హుస్సేన్ నాయక్ తెలిపారు. ప్రజల భూములు, జీవనాధారాన్ని కాపాడేందుకు అవసరమైన చర్యల కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు. డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా పార్టీలకు అతీతంగా ప్రజలంతా జేఏసీగా ఐక్యంగా ముందుకు సాగాలని జాటోతు హుస్సేన్ నాయక్ పిలుపునిచ్చారు. డంపింగ్ యార్డ్ రద్దు అయ్యే వరకు ప్రజలతో కలిసి పోరాడుతానని తెలిపారు. స్థానిక నాయకులు, జేఏసీ ప్రతినిధులు, ప్రజలు ఐక్యంగా ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, దేపల్లి అశోక్ గౌడ్, మోహన్ సింగ్, లస్కర్ నాయక్, వంశీకృష్ణ, శ్రీనివాస్ చారి, రమేష్, గణేష్, రవి నాయక్ తదితర నాయకులు, జేఏసీ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# రేడియం స్టిక్కర్ల పేరిట దోపిడీ ఆపాలి

నిర్దిష్ట డీలర్ల వద్దే కొనాలనే నిబంధన జీవోను బహిర్గతం చేయాలి

టి ఎల్ ఓ ఏ, ఐ ఎన్ టి యు సి రాష్ట్ర అధ్యక్షుడు మంచిరెడ్డి రాజేందర్ రెడ్డి డిమాండ్



**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 1 ( లోకల్ గైడ్) :** కమర్షియల్ వాహనాల ఫిట్‌నెస్ సర్టిఫికేట్ కోసం వినియోగించే రేడియం రిఫ్లెక్టర్ స్టిక్కర్ల పేరుతో వాహన యజమానుల నుంచి అడ్డగోలుగా అధిక వసూళ్లకు పాల్పడుతున్నారని తెలంగాణ లారీ ఓనర్స్ అసోసియేషన్ టి ఎల్ ఓ ఏ డ ఐ ఎన్ టి యు సి రాష్ట్ర అధ్యక్షుడు మంచిరెడ్డి రాజేందర్ రెడ్డి ఆరోపించారు. మార్కెట్‌లో సాధారణంగా ?1,000 లోపు లభించే స్టిక్కర్లకు డీలర్లు ఏకంగా ?5,000 నుంచి ?10,000 వరకు దండుకుంటున్నారని ఆయన గురువారం ఒక ప్రకటనలో మండిపడ్డారు.రెట్టింపు ధరలు.. తీవ్ర వ్యత్యాసం బహిరంగ మార్కెట్ ధరలకు, డీలర్లు వసూలు చేస్తున్న మొత్తాలకు భారీ వ్యత్యాసం ఉందని ఆయన గణాంకాలతో వివరించారు: సిటీ 20 మీటర్ మార్కెట్ ధర ?55 కాగా, డీలర్ ధర ?85 సిటీ 50 మీటర్ మార్కెట్ ధర ?100 కాగా, డీలర్ ధర ?150 సి3 జత: మార్కెట్ ధర ?1,200 కాగా, డీలర్ ధర ?2,600 సి4 జత: మార్కెట్ ధర ?1,500 కాగా, డీలర్ ధర ?2,900రిఫ్లెక్టర్స్ 40,80 మీటర్ మార్కెట్ కంటే సుమారు 40% నుండి 50% అధిక వసూళ్లు ఆధారాలు ఎక్కడ "ఒక నిర్దిష్ట డీలర్ వద్దనే రిఫ్లెక్టర్లు కొని వాహనాలకు అమర్చుకోవాలని రవాణా శాఖ ఎక్కడైనా ఉత్తర్వులు ఇచ్చిందా? ఉంటే ఆ జీవో, సర్క్యులర్ నంబర్‌ను ప్రజల ముందు ఉంచాలి" అని రాజేందర్ రెడ్డి ప్రశ్నించారు. డీలర్ల దోపిడీకి రవాణా శాఖ అనుమతి ఉందో లేదో ప్రభుత్వం స్పష్టం చేయాలన్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటించే రిఫ్లెక్టర్లను మార్కెట్‌లో కొనుగోలు చేసి అమర్చుకుంటే ఫిట్‌నెస్ ఎందుకు తిరస్కరిస్తున్నారో రాతపూర్వకంగా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రోడ్డు పన్నులు, డీజిల్, ఇన్సూరెన్స్, టోల్ ఛార్జీలతో ఇప్పటికే కుదేలైన చిన్న లారీ యజమానులపై ఈ స్టిక్కర్ల మాఫియా తీరని భారం మోపుతోందని వాపోయారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రిఫ్లెక్టర్లకు గరిష్ఠ విక్రయ ధర నిర్ణయించాలని, ఓపెన్ మార్కెట్‌లో నాణ్యమైన రిఫ్లెక్టర్లను కొనుగోలు చేసుకునే వెసులుబాటు కల్పించాలని టి ఎల్ ఓ ఏ జనరల్ సెక్రటరీ షేక్ చంద్ పాషాతో కలిసి ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## నేడు కల్వకుర్తి నియోజకవర్గంలో గౌరవ మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యే పర్యటన

ఆమనగల్లు, కల్వకుర్తిలో పలు కార్యక్రమాల్లో పాల్గొననున్న ప్రజాప్రతినిధులు




**లోకల్ గైడ్ ఆమనగల్లు, అక్టోబర్ 1 :** గాంధీ జయంతిని పురస్కరించుకుని అక్టోబర్ 2న కల్వకుర్తి నియోజకవర్గంలో పలు కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొననున్నారు. ఆమనగల్లులో ఉదయం 8:30 గంటలకు మహాత్మా గాంధీ విగ్రహం వద్ద మున్సిపల్ సిబ్బందికి దుప్పట్లు, స్వీట్ బాక్సుల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నారు. కార్యక్రమాన్ని గాంధీ జయంతి సందర్భంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.కల్వకుర్తిలో ఉదయం 9 గంటలకు మున్సిపల్ కార్యాలయం వద్ద మహాత్మా గాంధీ విగ్రహావిష్కరణ కార్యక్రమం జరగనుంది. అనంతరం నిర్వహించే కార్యక్రమాల్లో మహబూబ్‌నగర్ చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కాంస్య విగ్రహం ఏర్పాటుకు భూమిపూజ, వార్డు కార్యాలయాల ప్రారంభోత్సవం, స్థానిక డ్రైనేజీ నిర్మాణానికి భూమిపూజతో పాటు ఇతర అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు పాల్గొననున్నారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

# ప్రజలను అనునిత్యం చైతన్య పరుస్తున్న నిజామాబాద్ పోలీస్ కళాబృందం

మాదకద్రవ్యాల వైపు యువత మొగ్గుచూపకుండా చర్యలు

రోడ్డు ప్రమాదాల నివారణ, సైబర్ నేరాల పట్ల అప్రమత్తం ,

మహిళల రక్షణకోసం కొత్త చట్టాలపై అవగాహన

జనవరి నుండి సెప్టెంబర్ వరకు 106 అవగాహన కార్యక్రమాల

నిర్వాహణ నిజామాబాద్ పోలీస్ కమిషనర్ వెల్లడి





**నిజామాబాదు జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్, అక్టోబర్ 01:** నిజామాబాద్ పోలీస్ కమిషనరేటు పరిధిలోని నిజామాబాద్ , ఆర్మూర్ , బోధన్ డివిజన్ పోలీస్ స్టేషన్ల పరిధిలలో గల గ్రామాలకు పోలీస్ కళాబృందం వెళ్లి ప్రజలను చైతన్య పర్చడం జరుగుతుందని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య తెలియజేశారు. పోలీస్ సిబ్బంది ఒక కళాబృందముగా ఏర్పడి ప్రతీ పల్లెలో తీవ్రతరమైన సైబర్ నేరాలు, డ్రగ్స్ వినియోగం, మహిళల రక్షణ , మూఢనమ్మకాల పై అవగాహన కల్పిస్తూ , ప్రజలను కొంత మంది స్వార్ధ పరులు వారి యొక్క బలహీనతను సొమ్ము చేసు కుంటునారన్న సమాచారం మేరకు ప్రజల మనస్సులో ఇంకా పటిష్టంగా ఉండటాన్ని దృష్టిలో పెట్టుకుని నిజామాబాద్ జిల్లా పోలీస్ శాఖ కళాబృందం వినూత్న ప్రచార పద్ధతులను చేపట్టింది. పలెల్లల్లో , పట్టణాల్లో సాగుతున్న ఈ కార్యక్రమాల్లో కళా బృందం పాటల నాటకాల రూపంలో ప్రజలను అలరిస్తూనే , మోసపూరిత మానసిక దోపిడి నుంచి వారిని కాపాడే సందేశానీ చక్కగా విరబూస్తోంది.నిజామాబాద్ పోలీస్ వ్యవస్థ ఒక పేరు" పోలీను కళా బృందం " ఇందులో భాగంగా ప్రజల జీవితాలలో వెలుగు నింపుటకు స్వచ్ఛంద కార్యక్రమం చేపట్టింది. అట్టి స్వచ్ఛంద పోలీసు వ్యవస్థ వీరు ప్రతీ పల్లె పల్లెలు తిరిగి రాత్రి అనక, పగలు అనక ప్రజలకు పాటల రూపంలో మరియు నాటక రూపాలలో పీడిత ప్రజలను చైతన్య పరుస్తూ వారి బయందోళనలను పారద్రోలివారి యొక్క జీవితాలలో వెలుగు నింపటముతో నిజామాబాద్ పోలీస్ కళా బృందం సభ్యులు అహర్నిషలు కృషి చేస్తున్నారు. సమాజంలో తప్పులు,నేరాలు జరుగకుండా ముందస్తుగా ప్రజలలో పాటలు మరియు నాటకాల రూపంలో చైతన్యం కలిగించడం జరుగుతుంది. పోలీస్ కళాబృందం చైతన్య పరుస్తున్న అంశాలు1) కల్తీ కల్లు వద్దు జీవితం ముద్దు, కల్తీ కల్లువలన అనారోగ్యానికి గురవుతారని2)రోడ్డు భద్రతపై అవగాహన: ముఖ్యంగా ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని, రోడ్డు ప్రమాదాలకు ముఖ్య కారణం హెల్మేటు పెట్టు కోకపోవడం, సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం. అతి వేగంగా వెల్లడం, మద్యం సేవించి వాహానం నడపటం, రాంగ్ రూట్లో వెల్లడం,ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబందనలు ప్రతీ ఒక్కరు పాటించాలని రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలని, ప్రతీ ఒక్కరి ప్రధాన కర్తవ్యం 3) మహిళల రక్షణ కోసం ప్రస్తుతం కొత్త చట్టాలపై మహిళలకు అవగాహణ, వారి రక్షణే ప్రధాన ధ్యేయం 4) మహిళలు ఏవైనా అసౌకర్యానికి గుర్తైనప్పుడు షీ టీమ్ నెంబర్ 87126–59795 లేదా డయల్ 112 కు కాల్ చేసి సద్వినియోగం చేసుకోవాలని 5) మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నప్పుడు: జజు×= పోర్టల్ ద్వారా ఫోన్ రికవరీ చేయించుకోవచ్చు 6) అత్యవసర పరిస్థితుల్లో ఎమర్జెన్సీ సేవల కోసం డయల్ 112 ఉపయోగించుకోవాలని 7) ఆన్లైన్ మోసాల పై హెచ్చరిక సైబర్ మోసాల నుండి రక్షణ కోసం అప్రమత్తంగా ఉండండి. ఏదైనా మోసానికి గురైతే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు ఫోన్ చేయాలని 8) మాదకద్రవ్యాల వినియోగం నేరం చట్టపరమైన శిక్షకు లోనవుతారు. యువత మాదక ద్రవ్యాల నుంచి దూరంగా ఉండాలి. మాదక ద్రవ్యాల సంబంధించిన సమాచారం తెలిసినట్లయితే 1908 కు అందించగలరు. 9) యువత చెడు దారుల్లో వెల్లకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు 10) ప్రతీ గ్రామంలో సి.సి కెమెరాల ఏర్పాటు వాటి సంరక్షణ 11) చైన్ స్నాచర్ల గురించి తీసుకోవలసిన జాగ్రత్తలు మొదలగు వాటిపై పాటలతో, నాటకాలతో, మాటలతో ప్రజలకు అర్ధం అయ్యే విధంగా అవగాహణ కల్పించడం జరుగుతుంది. నిజామాబాద్ పోలీస్ కళా బృందం వారు జనవరి 2026 నుండి సెప్టెంబర్ 2026 వరకు 106 కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కళాబృందానికి అన్ని గ్రామాలలో ప్రదర్శన సమయంలో మంచి స్పందన వస్తుందని , ప్రజల లో చైతన్యం తీసుకొని రావడం మాత్రమే మా ప్రధాన కర్తవ్యం అని ప్రధానంగా సామాజిక అంశాలు, చట్టాలు, హక్కులపై చాలా మందికి అవగాహాన కల్పించడం జరిగిందని, నూతన పద్ధతులతో ప్రజలలో కి వెలు తున్నారని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ వెల్లడించారు. ఈ కళాబృందం పర్యటనల వలన ప్రతీ గ్రామాలలో ఎంతో మార్పురావడం జరుగుతుందనీ అన్నారు. ఆన్లైన్ మోసాల గురించి కూడా ప్రజలను చైతన్యం చేయడం జరిగింది. సైబర్ నేరగాండ్ల బారీన పడకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

# ఎస్ఐఆర్‌లో పెండింగ్ నోటీసుల జారీని రెండు రోజుల్లో పూర్తి చేయాలి

బీఎల్‌వోలు ఓటర్ల ఇళ్లకు వెళ్లి నోటీసులు అందజేయడంతో పాటు

అవసరమైన పత్రాలు సేకరించాలి

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్





**లోకల్ గైడ్ /సంగారెడ్డి :** ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా మ్యాపింగ్ కాని ఓటర్లు, అనామలీస్ జాబితాలో ఉన్న ఓటర్లలో నోటీసులు పెండింగ్‌లో ఉన్న వారందరికీ రెండు రోజుల్లోగా నోటీసులు జారీ చేసే ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు.ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా నోటీసుల జారీ, డిక్లరేషన్ ఫారాలు, ఫారం-6, ఫారం-7, ఫారం-8 దరఖాస్తుల పరిష్కారం తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) సుదర్శన్ రెడ్డి గురువారం హైదరాబాద్ నుంచి సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు.ఈ సందర్భంగా సీఈఓ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, అనామలీస్, మ్యాపింగ్ కాని ఓటర్లలో నోటీసులు పెండింగ్‌లో ఉన్న వారందరికీ త్వరితగతిన నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. ఏ ఒక్క ఓటరు కూడా కార్యాలయాలకు రావాల్సిన అవసరం లేకుండా బీఎల్‌వోలు స్వయంగా ఓటర్ల ఇళ్లకు వెళ్లి నోటీసులు అందజేయడంతో పాటు అవసరమైన పత్రాలను సేకరించాలని సూచించారు. ఇల్లు లేని వారు, అవసరమైన పత్రాలు అందుబాటులో లేని ఓటర్ల కోసం హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేసి, అవసరమైన సందర్భాల్లో పంచనామా తదితర ప్రక్రియల ద్వారా క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని తెలిపారు. అనర్హులు లేదా ఇతర ప్రాంతాలకు తరలిపోయిన ఓటర్లకు సంబంధించి ఫారం-6 ప్రక్రియలో స్పీకింగ్ ఆర్డర్ తరహాలో డిక్లరేషన్ ఫారం ఇవ్వాలని సూచించారు. ఫారం-7కు సంబంధించి బల్క్‌గా దరఖాస్తులను స్వీకరించరాదని, ప్రతి దరఖాస్తును విడివిడిగా పరిశీలించి క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించాలని ఈఆర్వోలను ఆదేశించారు. అలాగే ఈఆర్వోలు, ఏఈఆర్వోలు తమ నోటీస్ బోర్డులపై ఫారం-6, ఫారం-7, ఫారం-8 దరఖాస్తుల పరిష్కారం, అనామలీస్ మరియు మ్యాపింగ్ కాని ఓటర్లకు సంబంధించిన పరిష్కార వివరాలను ప్రతిరోజూ ప్రదర్శించాలని సూచించారు.కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సంబంధిత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ, సంగారెడ్డి జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా మొత్తం 4,60,387 నోటీసులు జనరేట్ చేయగా, ఇప్పటివరకు 4,44,175 మంది ఓటర్లకు నోటీసులు అందజేశామని తెలిపారు. 3,52,256 మంది ఓటర్లకు సంబంధించి హియరింగ్ ప్రక్రియ పూర్తయిందని వివరించారు. జిల్లాలో ఇంకా 16,212 మంది ఓటర్లకు నోటీసులు అందజేయాల్సి ఉందని, పెండింగ్‌లో ఉన్న వారందరికీ బీఎల్‌వోల ద్వారా రెండు రోజుల్లోగా నోటీసులు అందజేసి, అవసరమైన పత్రాలను సేకరించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.ఫారం-7కు సంబంధించి జిల్లాలో ఎలాంటి బల్క్ దరఖాస్తులను స్వీకరించడం లేదని సీఈఓకు వివరించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ప్రతిరోజూ పరిష్కరించిన ఫారం-6, ఫారం-7, ఫారం-8, అనామలీస్, మ్యాపింగ్ కాని ఓటర్లకు సంబంధించిన పరిష్కార వివరాలను నోటీస్ బోర్డులపై ప్రదర్శిస్తామని తెలిపారు.జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ పాండు, ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, ఎన్నికల విభాగం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రూ. 50 కోట్ల సర్కారు భూమికి ఎసరు!

తహసీల్దార్ డిజిటల్ సంతకమే ఫోర్జరీ..

ప్రైవేటు వ్యక్తి పేరిట పట్టాదారు పాస్‌బుక్

మంగళ్‌పల్లి రెవెన్యూ పరిధి బొంగ్లూర్‌లో

సర్వే నం. 96 మాయాజాలం

4.25 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాకు పక్కా స్కెచ్

ఉన్నతాధికారులకు నివేదిక..

పోలీసులకు తహసీల్దార్ ఫిర్యాదు






**ఇబ్రహీంపట్నం అక్టోబర్1( లోకల్ గైడ్ ) :** రెవెన్యూ యంత్రాంగం నిఘా కళ్లుగప్పి ఏకంగా ప్రభుత్వ అధికారి డిజిటల్ సంతకాన్నే ఫోర్జరీ చేసి రూ. 50 కోట్ల విలువైన సర్కారు భూమిని కాజేసేందుకు యత్నించిన సంచలన ఉదంతం ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో వెలుగుచూసింది. బాధ్యతాయుతమైన తహసీల్దార్ డిజిటల్ కీ దుర్వినియోగం కావడం అధికార వర్గాల్లో తీవ్ర కలకలం సృష్టిస్తోంది.

సర్వే నం. 96లో ఖేల్ ఖతం

ఆదిభట్ల సర్కిల్ పరిధిలోని మంగళ్‌పల్లి రెవెన్యూ గ్రామం బొంగ్లూర్ సమీపంలో ఉన్న సర్వే నంబర్ 96లో మొత్తం 4.36 ఎకరాల ప్రభుత్వ భూమి రికార్డుల్లో ఉంది. ప్రస్తుతం మార్కెట్‌లో అత్యంత డిమాండ్ ఉన్న ప్రాంతం కావడంతో దీని విలువ సుమారు రూ. 50 కోట్ల వరకు పలుకుతోంది. కాగా, ఈ విస్తీర్ణంలో నుంచి ఏకంగా 4.25 ఎకరాల భూమిని 'వహీదా బేగం' అనే మహిళ పేరుతో పట్టాదారు పాసుపుస్తకంగా మార్చేశారు. ధరణి పోర్టల్‌లో అధికారికంగా డిజిటల్ సంతకం కావడంతో ఆన్‌లైన్ రికార్డుల్లోనూ మార్పులు జరిగిపోయాయి.

డిజిటల్ సంతకం ఫోర్జరీతోనే దందా

ఈ అక్రమ వ్యవహారంపై ఇబ్రహీంపట్నం తహసీల్దార్ సునీతారెడ్డి వివరణ ఇస్తూ.. తన ప్రమేయం లేకుండానే అధికారిక డిజిటల్ సంతకాన్ని గుర్తుతెలియని వ్యక్తులు ఫోర్జరీ చేసి పట్టాదారు పాస్‌బుక్ జారీ చేయించుకున్నారని వెల్లడించారు. వారం రోజుల క్రితమే ఈ బాగోతం వెలుగులోకి రావడంతో ఉన్నతాధికారులను అప్రమత్తం చేసినట్లు చెప్పారు.

పాస్‌బుక్ రద్దుకు నివేదిక.. పోలీసులకు ఫిర్యాదులి

ఫోర్జరీ ద్వారా పొందిన పట్టాదారు పాసుపుస్తకాన్ని తక్షణమే రద్దు చేయడంతో పాటు ధరణి ఆన్‌లైన్ రికార్డుల నుంచి వివరాలు తొలగించాలని కలెక్టర్‌తో పాటు ఉన్నతాధికారులకు అత్యవసర సమగ్ర నివేదిక సమర్పించినట్లు తహసీల్దార్ పేర్కొన్నారు. డిజిటల్ సంతకం ఫోర్జరీపై ఆదిభట్ల పోలీస్ స్టేషన్‌లో అధికారికంగా ఫిర్యాదు చేశామన్నారు. ప్రభుత్వ ఆస్తిని పరిరక్షించే చర్యల్లో భాగంగా సదరు 4.36 ఎకరాల భూమి వద్ద "ఇది ప్రభుత్వ ఆస్తి – అక్రమ ప్రవేశం నిషేధం" అంటూ హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఒక అధికారి డిజిటల్ కీ దుర్వినియోగం వెనుక శాఖాపరమైన సిబ్బంది సహకారం ఉందా లేక సైబర్ నేరగాళ్ల పనా అన్న కోణంలో విచారణ సాగుతోంది.

## విద్యార్థుల ఆధార్ నమోదు, బయోమెట్రిక్ అప్‌డేట్‌లను వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ రాజర్షిషా



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ అక్టోబర్ 1 :** పాఠశాల విద్యార్థుల ఆధార్ నమోదు తప్పనిసరి అని, బయోమెట్రిక్ అప్‌డేట్ ప్రక్రియను శరవేగంగా పూర్తి చేయాలనీ జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో విద్యార్థుల ఆధార్ అప్‌డేట్‌ల పురోగతిపై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఇప్పటివరకు పూర్తయిన బయోమెట్రిక్ అప్‌డేట్‌ల వివరాలను పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పాఠశాల వయస్సు కలిగిన విద్యార్థులందరికీ ఆధార్ నమోదు తప్పనిసరి అని, బయోమెట్రిక్ అప్‌డేట్‌లు ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని సూచించారు. ఇప్పటివరకు ఎలాంటి ఆధార్ కార్డు లేని విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే నమోదు ప్రక్రియ చేపట్టాలన్నారు. విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా దసరా సెలవుల అనంతరం ప్రతి మండల స్థాయిలో ప్రత్యేక ఆధార్ నమోదు శిబిరాలను ఏర్పాటు ఆదేశించారు. ఈ శిబిరాల ద్వారా అర్హులైన విద్యార్థులకు అవసరమైన ధృవీకరణ పత్రాలను ముందుగానే సమకూర్చి, ప్రక్రియను మరింత సులభతరం చేయాలన్నారు. విద్యార్థుల ఆధార్ నమోదు, బయోమెట్రిక్ అప్‌డేట్‌లలో గరిష్ట పురోగతి సాధించి నూటికి నూరు శాతం లక్ష్యాన్ని చేరుకోవాలని స్పష్టం చేశారు. ఇందుకోసం విద్యాశాఖ అధికారులు, ఆధార్ మాన్‌పవర్ ఏజెన్సీ ప్రతినిధులు క్షేత్రస్థాయిలో పూర్తి సమన్వయంతో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలో విద్యాశాఖ అధికారి మాధవి, పాఠశాల విద్యాశాఖ రాష్ట్ర ఆధార్ కన్సల్టెంట్ ప్రవీణ్ కుమార్, ఆధార్ మాన్‌పవర్ ఏజెన్సీ డైరెక్టర్ విలాసిత, ప్రాజెక్ట్ మేనేజర్ లక్ష్మణ్, జిల్లా కోఆర్డినేటర్ నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

## కిక్ బాక్సింగ్ విజేతలకు అందించే బహుమతులు, మెడల్స్ ను ఆవిష్కరించిన జగ్గారెడ్డి

సంగారెడ్డిలో నేడు ఫ్రీడమ్ ఫైటర్స్ మెమోరియల్ కిక్ బాక్సింగ్ చాంపియన్‌షిప్



**లోకల్ గైడ్ / సంగారెడ్డి:** సంగారెడ్డి పట్టణంలోని చౌహాన్ ఫంక్షన్ హాల్‌లో అక్టోబర్ 2న నిర్వహించనున్న ఫ్రీడమ్ ఫైటర్స్ మెమోరియల్ కిక్ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌కు సంబంధించిన ఏర్పాట్లు పూర్తవుతున్నాయి. ఈ పోటీల్లో విజేతలకు అందజేయనున్న మెడల్స్, బహుమతులను గురువారం నిర్వాహకులు ఖాజజ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. క్రీడాకారుల్లో ప్రతిభను వెలికితీయడంతో పాటు యువతను క్రీడల వైపు ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ కిక్ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌ను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొననున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రాండ్ మాస్టర్ ఎండీ సాజిద్, నాయకులు బొంగుల రవి, కూన సంతోష్, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ హాఫీజ్, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక



## శబ్ద కాలుష్యానికి కారణమయ్యే మార్పు చేసిన సైలెన్సర్లను

రోడ్డు రోలర్‌తో ధ్వంసం చేసిన ట్రాఫిక్ పోలీసులు









**వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి, అక్టోబర్01(లోకల్ గైడ్ న్యూస్) :** వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ ఆదేశాల మేరకు, ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ రాయల ప్రభాకర రావు ఆధ్వర్యంలో ట్రాఫిక్ ఏసీపీ టి. సత్యనారాయణ ,ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది గురువారం వరంగల్ నగరంలోని పోచమ్మ మైదాన్ సర్కిల్ వద్ద ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. వాహనాలకు కంపెనీ నిబంధనలకు విరుద్ధంగా మార్పులు చేసి అమర్చిన, అధిక శబ్దాన్ని వెలువరించే సైలెన్సర్లను ట్రాఫిక్ పోలీసులు తనిఖీల సందర్భంగా తొలగించి స్వాధీనం చేసుకున్నారు. ఈ విధంగా స్వాధీనం చేసుకున్న సుమారు 350 మార్పు చేసిన సైలెన్సర్లను రోడ్డు రోలర్ సహాయంతో ధ్వంసం చేశారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ రాయల ప్రభాకర్ రావు మాట్లాడుతూ, వాహనాల సైలెన్సర్లను మార్పు చేసి అధిక శబ్దం వచ్చే విధంగా వినియోగించడం వల్ల శబ్ద కాలుష్యం పెరగడంతో పాటు ప్రజలకు అసౌకర్యం కలుగుతుందని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు, వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారు తీవ్ర ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉందన్నారు. వాహనదారులు తమ వాహనాల్లో కంపెనీ అమర్చిన ఒరిజినల్ సైలెన్సర్లనే ఉపయోగించాలని, నిబంధనలకు విరుద్ధంగా సైలెన్సర్లను మార్చి అధిక శబ్దం వచ్చేలా చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ రాయల ప్రభాకర్ రావు, ట్రాఫిక్ ఏసిపి టి.సత్యనారాయణ, ఇన్స్పెక్టర్లు సుజాత, ఇతర ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## అనధికార నిర్మాణాలపై సీఎంసీ ఎన్ ఫోర్స్ మెంట్ చర్యలు ముమ్మరం

-మూడు జోన్లలో 10 కూల్చివేతలు-4 నోటీసులు జారీ







**సైబరాబాద్, అక్టోబర్ 1 (లోకల్ గైడ్ (ప్రతినిధి కృష్ణ):** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) పరిధిలో అనధికార నిర్మాణాలపై మూడు జోన్లలో సీఎంసీ బృందాలు క్షేత్రస్థాయి తనిఖీలు, ఎన్ ఫోర్స్ మెంట్ చర్యలను కొనసాగించాయి. గురువారం ఎన్ ఫోర్స్ మెంట్ డ్రైవ్ లో భాగంగా 10 అనధికార నిర్మాణాలను గుర్తించి, 10 కూల్చివేతలు చేపట్టారు. నలుగురికి నోటీసులు జారీ చేశారు. గుర్తించిన ఉల్లంఘనలపై నిర్దేశిత విధానం, అమల్లో ఉన్న భవన నిర్మాణ నిబంధనల ప్రకారం చర్యలు చేపడుతున్నారు. ప్రతి కేసుపై నిరంతర క్షేత్రస్థాయి పర్యవేక్షణ కొనసాగిస్తూ సకాలంలో తదుపరి చర్యలు చేపట్టాలని సీఎంసీ కమిషనర్ సంబంధిత బృందాలను ఆదేశించారు. సీఎంసీ పరిధిలో తనిఖీలు, ఎన్ ఫోర్స్ మెంట్ చర్యలు కొనసాగనున్నాయి.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజా దర్బార్

నియోజకవర్గ నలుమూలనుండి తరలివచ్చిన ప్రజలు

తమ సమస్యలపై కంది శ్రీనివాస రెడ్డికి వినతులు

ఓపికగా ప్రజల దరఖాస్తులు స్వీకరించిన కంది శ్రీనివాస రెడ్డి

పరిష్కారానికి కృషి చేస్తానని వెల్లడి



ఆదిలాబాద్ : ఆదిలాబాద్ పట్టణం లోని కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయంలో గురువారం నిర్వహించిన ప్రజా దర్బార్ కు విశేష స్పందన కనిపించింది. అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ దర్బార్ లో నియోజకవర్గంలోని నలు మూలల నుండి ప్రజలు పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ప్రజలు పార్టీ శ్రేణులు తమ సమస్యల పై కంది శ్రీనివాస రెడ్డి కి వినతి పత్రాలు అందించారు.ఇందిరమ్మ ఇండ్లు, సీయంఆర్ఎఫ్, పెన్షన్లు ,భూములకు సంబంధించిన విషయాలపై ఆయనను తమ సమస్యలు చెప్పుకొని దరఖాస్తులు అందించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ఆయన ఓపికగా అందరి సమస్యలు విని వినతులు స్వీకరించారు. వాటిపై సానుకూలంగా స్పందిస్తూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.వెంట వెంటనే దరఖాస్తులను క్యాంపు కార్యాలయ సిబ్బంది కంప్యూటర్ లో అప్లోడ్ చేసారు. ప్రజల సమస్యలపై అందిన దరఖాస్తులను కంప్యూటరీకరించేందుకు తన కార్యాలయంలోనే ఒక సాంకేతిక వ్యవస్థను ఏర్పాటు చేసినట్టు ఆయ తెలిపారు. దీని ద్వారా పరిష్కార అప్డేట్స్ వెనువెంటనే తెలుసుకునే అవకాశముంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ పట్టణ కాంగ్రెస్ నాయకులతో పాటు బేల, భోరజ్, జైనథ్, మావల ఆదిలాబాద్ రూరల్ సాత్నాల మండల నాయకులు కార్యకర్తలు ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కొడుకునని నమ్మించి రూ.40 లక్షలకు ఎసరు

24 ఏళ్ల తర్వాత వచ్చిన వ్యక్తిపై తండ్రికి అనుమానం.. పోలీసులకు ఫిర్యాదు



**ఇబ్రహీంపట్నం అక్టోబర్1 ( లోకల్ గైడ్ ) :** 24 ఏళ్ల క్రితం తప్పిపోయిన కుమారుడినంటూ వచ్చి, ఆస్తిపై కన్నేసిన ఓ వ్యక్తిపై తండ్రి పోలీసులను ఆశ్రయించిన ఘటన రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ సీతారాంపేట్‌లో చోటుచేసుకుంది. స్థానికుడు పిసాటి లక్ష్మయ్య కుమారుడు శ్రీనివాస్‌రెడ్డి 24 ఏళ్ల క్రితం ఇంటి నుంచి వెళ్లిపోయాడు. ఇటీవల నల్లగొండ జిల్లా నకిరేకల్‌కు చెందిన యాదయ్య అనే వ్యక్తి లక్ష్మయ్య వద్దకు వచ్చి, తానే మీ కుమారుడు శ్రీనివాస్‌రెడ్డినని నమ్మబలికాడు. అనంతరం కుటుంబానికి చెందిన సుమారు రూ.40 లక్షల నగదు, ఆస్తిని తన పేరిట మార్చాలని ఒత్తిడి చేయడం మొదలుపెట్టాడు.. అతడి ప్రవర్తన, మాటతీరుపై అనుమానం వచ్చిన లక్ష్మయ్య.. అతడు తన కొడుకు కాదని నిర్ధారించుకుని ఇబ్రహీంపట్నం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. నిందితుడు నిజంగానే కొడుకా లేక ఆస్తి కోసమే మోసానికి పాల్పడ్డాడా అనే కోణంలో విచారణ జరుపుతున్నారు. అవసరమైతే శాస్త్రీయ పద్ధతుల డీఎన్ఏ పరీక్షల ద్వారా గుర్తింపును నిర్ధారిస్తామని పోలీసులు తెలిపారు.

## సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా మొక్కలు నాటిన ఎంపీ గోడం నగేష్



**అదిలాబాద్ లోకల్ గైడ్ అక్టోబర్ 1 (నిర్మల్) :** బీజేపీ నిర్మల్ జిల్లా కార్యాలయంలో గౌరవ భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ జన్మదినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకుని "సేవా సంకల్ప అభియాన్" కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ ఎంపీ శ్రీ గోడం నగేష్ పాల్గొని స్వయంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ... "పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత పచ్చదనం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి మొక్క నాటుదాం -- పర్యావరణాన్ని కాపాడుదాం" అని ఎంపీ నగేష్ పిలుపునిచ్చారు. హాజరైన ముఖ్య నాయకులు: ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు రావుల రాంనాథ్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి యాతాళం చిన్నారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సత్యం చంద్ర కాంత్, జిల్లా కార్యదర్శి పుస్పూర్ నర్సారెడ్డి, కౌన్సిలర్లు ఓడిసేలా అర్జున్, సూరజ్ నాయక్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు నిరంజన్ రెడ్డి, ఎండోమెంట్ సెల్ జిల్లా అధ్యక్షులు కందుల హరీష్, బీజేవైఎం రాష్ట్ర నాయకులు కుమ్మరి వెంకటేష్, బీజేపీ సీనియర్ నాయకులు పూదరి రంజిత్ మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎస్ఐఆర్-2026 ప్రక్రియ చేపట్టాలి

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి




**ఆదిలాబాద్ లోకల్ గైడ్ అక్టోబర్ 1 :** భారత ఎన్నికల సంఘం తాజా మార్గదర్శకాలకు అనుగుణంగా ఎస్ఐఆర్-2026 ప్రక్రియను ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పారదర్శకంగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. గురువారం ఎస్ఐఆర్-2026, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో సీఈఓ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఆదిలాబాద్ జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ రాజర్షి షా వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఓటర్లను నోటీసులు స్వీకరించేందుకు లేదా అవసరమైన పత్రాలు సమర్పించేందుకు కార్యాలయాలకు పిలవరాదని సీఈఓ స్పష్టం చేశారు. బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌ఓలు) ఓటర్ల ఇళ్లకు వెళ్లి నోటీసులు అందజేయడంతో పాటు, అవసరమైన పత్రాలను ఇంటి వద్దే స్వీకరించాలి అని సూచించారు. సాధారణంగా ఓటర్లను విచారణ (హియరింగ్) కోసం కార్యాలయాలకు పిలవరాదని, తప్పనిసరి పరిస్థితుల్లో విచారణ నిర్వహించాల్సి వస్తే ఆన్‌లైన్ విధానాన్ని వినియోగించాలని తెలిపారు. ఈ ప్రక్రియలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొత్త ఓటరు నమోదు కోసం ఫారం-6 సమర్పించే సమయంలో డిక్లరేషన్ తప్పనిసరిగా తీసుకోవాలని సీఈఓ తెలిపారు. ఎస్ఐఆర్ నిర్వహించని రాష్ట్రాల్లో డిక్లరేషన్ అవసరం లేకపోయినప్పటికీ, తెలంగాణలో కొత్త ఓటర్ల నమోదు సందర్భంగా డిక్లరేషన్ తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు. ఈఆర్ఓ కార్యాలయాల నోటీసు బోర్డులపై ఫారం-6, ఫారం-7కు సంబంధించిన పెండింగ్ దరఖాస్తుల సంఖ్య, పరిష్కరించిన దరఖాస్తుల వివరాలను ప్రదర్శించాలని సూచించారు. ఓటర్లకు జారీ చేయాల్సిన పెండింగ్ నోటీసులపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు.అలాగే ఫారం-6, పెండింగ్ నోటీసులు, ఫారం-7, ఫారం-8కు సంబంధించిన వివరాలను అన్ని స్థాయిల్లోని రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఎప్పటికప్పుడు అందించాలని సీఈఓ సూచించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదును భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహించాలని సీఈఓ సూచించారు. సంబంధిత గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గానికి చెందిన అర్హత కలిగిన వ్యక్తులు 31.10.2023 నాటికి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి ఉంటే ఓటరుగా నమోదు చేసుకునే అర్హత కలిగి ఉంటారని తెలిపారు.అయితే ప్రస్తుత గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియకు 01.11.2026ను అర్హత తేదీగా పరిగణించాలని సీఈఓ స్పష్టం చేశారు. గతంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటరుగా నమోదైన వారు కూడా ప్రస్తుత నమోదు ప్రక్రియలో మరోసారి తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటరు నమోదుకు సమర్పించే మార్కుల మెమో జిరాక్స్ ప్రతిని గెజిటెడ్ అధికారి ద్వారా ధ్రువీకరించి సమర్పించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎస్ఐఆర్-2026 ప్రక్రియలో భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలను క్షేత్రస్థాయిలో కచ్చితంగా అమలు చేయాలని సీఈఓ సూచించారు. ప్రతి దశలో పారదర్శకత పాటిస్తూ, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ ఆర్.ఎస్. చిత్రు, ఆర్డీఓ జగదీశ్వర్ రావు, పర్యవేక్షకురాలు నలంద ప్రియ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## క్రిటికల్ కేర్ సెంటర్‌పై విష ప్రచారం మానుకోవాలి..

చేతనైతే క్రిటికల్ కేర్ కేర్ సెంటర్‌ను పూర్తి చేయాలి: బీజేపీ

వ్యక్తిగత విమర్శలు చేస్తే ఇంద్రకరణ్ రెడ్డికి ఇదే ఆసుపత్రిలో

మానసిక చికిత్స ఇప్పిస్తాం: బీజేపీ

నేతల ఘాటు వ్యాఖ్యలు



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ అక్టోబర్ 1 :** నిర్మల్‌లో కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మించిన క్రిటికల్ కేర్ సెంటర్‌పై మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి (×ఖ=) చేస్తున్న ఆరోపణలు, విష ప్రచారాన్ని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని బీజేపీ నాయకులు స్పష్టం చేశారు. పదేళ్లు మంత్రిగా పనిచేసిన ఇంద్రకరణ్ రెడ్డి, నిర్మల్‌లో ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక అసత్య ప్రచారానికి దిగుతున్నారని మండిపడ్డారు.కేంద్ర ప్రభుత్వం సుమారు ?23.74 కోట్ల భారీ నిధులతో నిర్మల్‌కు ఈ అత్యాధునిక క్రిటికల్ కేర్ సెంటర్‌ను మంజూరు చేసింది. బీజేపీ శాసనసభాపక్ష నేత (దీజీగా వాఝుఎవతీ), స్థానిక శాసనసభ్యులు శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే ప్రత్యేక చొరవ తీసుకుని ఈ భవన నిర్మాణ పనులను వేగవంతం చేయించారు. అలాగే, ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేసిన ఘనత కూడా ఆయనదే. ఆసుపత్రిని పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే. సుమారు ?10 కోట్ల విలువైన వైద్య పరికరాలు, ఫర్నిచర్, ఇతర సదుపాయాలను సమకూర్చాల్సి ఉండగా, ఇప్పటివరకు ఒక్క పరికరాన్ని కూడా అందుబాటులోకి తీసుకురాలేదు. వెంటిలేటర్లు, అల్ట్రాసౌండ్ యంత్రాలు, మానిటర్లు, హారిజాంటల్ ఆటోక్లేవ్‌లు, డీఫిబ్రిలేటర్లు, మెకనైజ్డ్ లాండ్రీ, డైట్‌రీ సేవలు, పారామానిటర్లు, జూ×గా రీడర్-వాషర్ వంటి కీలక సదుపాయాలు ఇప్పటికీ లేవు. పల్స్ ఆక్సీమీటర్లు, ఆక్సిజన్ పైప్‌లైన్లు కూడా ఏర్పాటు చేయలేదు. ల్యాబ్, ఎక్స్‌రే, ఫోలీ క్యాథెటర్ టెక్నీషియన్లను సైతం నియమించలేదు. కనీస వైద్య పరికరాలు, సదుపాయాలు లేకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడటం రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం. ఈ లోపాలన్నింటినీ వెంటనే సరిచేసి క్రిటికల్ కేర్ సెంటర్‌ను పూర్తి చేయాలి. ఆసుపత్రి ప్రారంభమైన వెంటనే ప్రజలకు పూర్తి స్థాయి వైద్య సేవలు అందాలన్నదే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారి లక్ష్యం. అందుకే అవసరమైన పరికరాలు, సిబ్బందిని కేటాయించాలని ఆయన పదేపదే ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ప్రారంభోత్సవ తేదీని నిర్ణయించే అధికారం, అధికార యంత్రాంగం మొత్తం రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోనే ఉన్నాయి.కేంద్రం మంజూరు చేసిన నిధులను సద్వినియోగం చేసి మిగిలిన పనులు పూర్తి చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదే.ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారి జన్మదిన వేడుకలను చూసి తల తిరుగుతోందని, ×జఖలో చేరాల్సి వస్తుందని ఇటీవల ఇంద్రకరణ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీజేపీ నాయకులు తీవ్రంగా స్పందించారు.ఇలాగే వ్యక్తిగత విమర్శలు కొనసాగిస్తే, ఇంద్రకరణ్ రెడ్డికి ఇదే ఆసుపత్రిలో మానసిక చికిత్స ఇప్పించే బాధ్యత కూడా తామే తీసుకుంటామని ఘాటుగా హెచ్చరించారు.నిర్మల్ ప్రజలు ఇప్పటికే ఇంద్రకరణ్ రెడ్డిని రాజకీయంగా తిరస్కరించారని, మరోసారి ప్రజల్లోకి వచ్చినా ఆయనకు ఆదరణ లభించదని బీజేపీ నాయకులు వ్యాఖ్యానించారు.నలుగురిని వెంటబెట్టుకుని అసత్య ప్రచారం చేయడం మానుకుని, చేతనైతే క్రిటికల్ కేర్ సెంటర్‌ను పూర్తిస్థాయిలో ప్రారంభించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరికరాలు, ఫర్నిచర్, సిబ్బందిని సమకూర్చి ఆసుపత్రిని యుద్ధప్రాతిపదికన ఫంక్షనింగ్‌లోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో నిర్మల్ ప్రజల పక్షాన పెద్ద ఎత్తున ప్రజా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, మేడిసెమ్మె రాజు, సాదం అరవింద్, జిల్లా ఉపాధ్యక్షులు సత్యం చంద్రకాంత్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు నిరంజన్ రెడ్డి, కౌన్సిలర్లు గంజి రాజు, నరేష్, విఠల్, జింక సురేందర్, సూరజ్ నాయక్, కూన శశాంక్, అర్జున్, ఈశ్వర్, మండల అధ్యక్షుడు మార గంగారెడ్డి, సర్పంచులు గంగారెడ్డి, సాహెబ్ రావు తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువత భవిష్యత్‌కు పోలీస్ శాఖ చేయూత

-- ఉద్యోగ లక్ష్యానికి ఉచిత శిక్షణ

కలెక్టర్ భవేష్ మిశ్రా, ×గూ సహకారంతో.. జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ×గూ ఆధ్వర్యంలో ప్రీ-రిక్రూట్‌మెంట్ శిక్షణ ప్రారంభం

నిర్మల్ పోలీస్...మీ పోలీస్...






**అదిలాబాదు లోకల్ గైడ్ అక్టోబర్ 1 :** నిర్మల్ జిల్లాలోని నిరుద్యోగ యువతకు పోలీస్ ఉద్యోగాల సాధనలో మార్గదర్శకత్వం అందించేందుకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 300 మంది విద్యార్థులకు ఈరోజు నుండి ఉచిత ప్రీ-రిక్రూట్‌మెంట్ శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, ×గూ సహకారంతో, జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ×గూ ఆధ్వర్యంలో నిర్మల్ పోలీస్ బ్రీఫింగ్ హాల్‌లో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పోలీస్ ఉద్యోగాల రాత పరీక్షకు సంబంధించిన సిలబస్, పరీక్ష విధానం, ముఖ్యమైన అంశాలు, పరీక్షలకు ప్రణాళికాబద్ధంగా సిద్ధమయ్యే విధానంపై నిపుణులైన ఫ్యాకల్టీ సత్య ఎర్రగడిన్ల, గంగాధర్, శ్రీకాంత్, కలీం, ×గూ సంజీవ్, ×గూ రవి తదితరులు శిక్షణ అందించనున్నారు. ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు తరగతులు నిర్వహించడంతో పాటు, శిక్షణార్థులకు మధ్యాహ్న భోజనం, టీ ఉచితంగా అందించనున్నారు. ఈ సందర్భంగా జిల్లా జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ×గూ మాట్లాడుతూ..నిరుద్యోగ యువతకు పోలీస్ ఉద్యోగాల సాధనలో సరైన మార్గదర్శకత్వం అందించాలనే ఉద్దేశంతో ఈ ఉచిత ప్రీ-రిక్రూట్‌మెంట్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. పోలీస్ ఉద్యోగం కేవలం ఒక ఉద్యోగం మాత్రమే కాదని, సమాజానికి సేవ చేసే గొప్ప బాధ్యత అని అన్నారు. అభ్యర్థులు క్రమశిక్షణ, సమయపాలన, శారీరక దృఢత్వంతో పాటు రాత పరీక్షకు కూడా ప్రణాళికాబద్ధంగా సిద్ధం కావాలని సూచించారు. ప్రతిరోజూ తరగతులకు క్రమం తప్పకుండా హాజరవుతూ, ఫ్యాకల్టీ అందించే మార్గదర్శకత్వాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. 300 మంది విద్యార్థులకు అందిస్తున్న ఈ ఉచిత శిక్షణ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని, స్పష్టమైన లక్ష్యంతో ప్రతిరోజూ కష్టపడి చదవాలని ఎస్పీ సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రోత్సహించాలని, అభ్యర్థులు ఎలాంటి నిరుత్సాహానికి లోనుకాకుండా పట్టుదలతో ముందుకు సాగాలని అన్నారు. నిర్మల్ జిల్లాకి మంచి పేరు తీసుకు రావాలని ఆకాంక్షించారు. సరైన ప్రణాళిక, క్రమశిక్షణ, నిరంతర కృషితో ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించవచ్చని, పోలీస్ ఉద్యోగాల లక్ష్యంతో ఉన్న యువతకు జిల్లా పోలీస్ శాఖ తరపున అవసరమైన మార్గదర్శకత్వం అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో భైంసా ×గూ సాయి కిరణ్, ×గూ, నిర్మల్ ×గూ శ్రీనివాస్, జ×లు కృష్ణ, సమ్మయ్య, =× (×గూఎఆఅ) రామ్ నిరంజన్, ×లు, పోలీస్ సిబ్బంది, ఫ్యాకల్టీ సభ్యులు, 300 మంది శిక్షణార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

తరగతుల సమయం: ఉదయం 10:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు

స్థలం: నిర్మల్ పోలీస్ బ్రీఫింగ్ హాల్

(నిర్మల్ రూరల్ పోలీస్ స్టేషన్ పక్కన)

నిర్మల్ పోలీస్...మీ పోలీస్...

## అభివృద్ధిలోనే కాదు...అపదలో కూడా ముందు.

రాష్ట్రంలోనే వనపర్తి సీఎం సహాయ నిధిలో రెండవ స్థానం.

34 నెలల్లో 7,872 మంది కి రూ.20 కోట్ల సీఎంఆర్ఎఫ్,

469 మందికి రూ: 9,18, కోట్లకు పైగా ఎల్ ఓసీల చెక్కుల పంపిణీ.

వనపర్తిలో పార్టీలకు అతీతంగా మేఘన్న సేవలు..



**వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి అక్టోబర్ 1 :** వనపర్తి నియోజకవర్గం అభివృద్ధితో పాటు ఆపదలో ఆదుకోవడంలో ఎమ్మెల్యే ముందు వరసలో ఉన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఎమ్మెల్యే నిరంతర శ్రామికునిలా వనపర్తి సెగ్మెంట్ అభివృద్ధి కోసం పని చేస్తున్నారు. వనపర్తి తాలూకా అనారోగ్యం బారిన పడిన వారికి, ప్రమాదాల్లో గాయపడిన వారికి, క్షతగాత్రులైన వారికి పెద్ద అన్న గా అండగా ఉంటున్నారు. ఒక పేద కుటుంబంలో అనారోగ్యం అంటే.. కేవలం ఒక మనిషి ఆరోగ్య సమస్య కాదు. ఆ కుటుంబం మొత్తం ఆర్థికంగా కుంగిపోయే పరిస్థితి. ఆసుపత్రి ఖర్చులు ఎలా భరించాలో తెలియక, వైద్యం ఎక్కడ చేయించాలో అర్థంకాక, చివరకు ఎవరి సాయం కోరాలో తెలియని కుటుంబాలకు అండగా నిలుస్తున్నారు. ఆపద సమయంలో "అన్నా" అని పిలిస్తే.. "నేనున్నా" అంటూ ముందుకు వస్తున్నారు.ముఖ్యమంత్రి సహాయ నిధి ( సీ ఎంఆర్ ఎఫ్ ), లెటర్ ఆఫ్ క్రెడిట్ ( ఎల్ ఓసీ) ద్వారా నియోజకవర్గంలోని నిరుపేదలకు వైద్యపరమైన సహాయం అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. అనారోగ్యంతో కుటుంబం ఆర్థికంగా ఇబ్బందుల్లో పడకుండా, అర్హులైన వారికి ప్రభుత్వ సహాయం సకాలంలో అందేలా ఎమ్మెల్యే కార్యాలయం ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసి నిరంతరం సేవలందిస్తూ వస్తున్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి..

ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఇప్పటివరకు 7,872 మంది లబ్ధిదారులకు రూ.19,98 కోట్ల వరకు అంటే దాదాపు రూ.20 కోట్ల మేర ఆర్థిక సహాయం అందింది. పేద కుటుంబాల్లో తీవ్రమైన అనారోగ్యానికి గురైన వారికి వైద్య ఖర్చుల భారాన్ని కొంతమేర తగ్గిస్తూ ఈ సహాయం అండగా నిలుస్తోంది. 2026 అక్టోబర్ 2 నాటికి వనపర్తి నియోజకవర్గంలో సీ ఎంఆర్ ఎఫ్ కింద 7,872 మందికి రూ. 20 కోట్ల సాయం నేరుగా లబ్ధిదారులకు అందించారు. సీ ఎంఆర్ ఎఫ్ తో పాటు అత్యవసరంగా, ఖరీదైన వైద్యం అవసరమైన వారికి ఎల్ ఓసీ ద్వారా కూడా మేఘారెడ్డి ప్రత్యేక చొరవ చూపుతున్నారు. ఇప్పటివరకు 469 మందికి రూ.9,18,కోట్ల విలువైన ఎల్ ఓసీ సహాయం అందించారు.అందుకే ప్రతి దరఖాస్తును కేవలం ఒక ఫైల్‌గా కాకుండా, ఒక కుటుంబ సమస్యగా చూడాలన్న దృక్పథంతో ఎమ్మెల్యే కార్యాలయం వ్యవహరిస్తోంది. ప్రభుత్వ సహాయం కోసం ప్రజలు వనపర్తి నుంచి హైదరాబాద్ వరకు తిరుగుతూ ఇబ్బందులు పడకుండా వనపర్తి, హైదరాబాద్‌లో ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసి వ్యవహారాలను పర్యవేక్షిస్తున్నారు. బాధితులు ఇంటి వద్ద బయలుదేరినప్పటి నుంచి వాళ్లకు చికిత్స జరిగి తిరిగి ఇంటికి చేరుకునేంతవరకు ఎమ్మెల్యే పర్యవేక్షణలోనే సిబ్బంది ఎటువంటి ఇబ్బందు లు లేకుండా బాధితులను ఆదుకుంటున్నారు. వనపర్తి నియోజకవర్గంలోని నిరుపేద కుటుంబాలకు ఒక భరోసాగ నిలవడం గర్వకారణం అని చెప్పవచ్చు. భవిష్యత్ లో ఎమ్మెల్యే మరిన్ని సేవలతే ప్రజలకు చేరువకావాలని కోరుకుంటున్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక


## వ్యక్తిత్వ వికాసమే అన్ని రంగాల అభివృద్ధికి మూలం

వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత... వెల్లడి






**హనుమకొండ టౌన్ శ్రీనివాస్, అక్టోబర్01(లోకల్ గైడ్ న్యూస్) :** విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ, సేవాభావం, నాయకత్వ లక్షణాలు, సానుకూల ఆలోచనా విధానాన్ని అలవర్చుకోవడం ద్వారా మంచి వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవచ్చని, వ్యక్తిత్వ వికాసమే విద్య, ఉద్యోగం, సామాజిక సేవతో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధికి పునాది అని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ తెలిపారు.గురువారం పింగిలి ప్రభుత్వ మహిళా కళాశాలలో నిర్వహించిన నేషనల్ సర్వీస్ స్కీమ్ (ఎన్ ఎస్ ఎస్) దిశానిర్దేశక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కమిషనర్ మాట్లాడుతూ, ఎన్ ఎస్ ఎస్ ద్వారా విద్యార్థుల్లో సామాజిక బాధ్యత, సేవాభావం, నాయకత్వ లక్షణాలు, సమాజం పట్ల బాధ్యతాయుతమైన దృక్పథం పెంపొందుతాయని అన్నారు.విద్యార్థులు తమ ప్రతిభను సద్వినియోగం చేసుకుంటూ, సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ అధికారులు, కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఈసం నారాయణ, కళాశాల అధ్యాపకులు, విద్యార్థినులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## కమ్యూనిస్టు ఉద్యమానికి చందా నాయక్ సేవలు చిరస్మరణీయం

సీపీఐ బలోపేతానికి నిబద్ధతతో పనిచేశారు: భాగం హేమంత్‌రావు



కారేపల్లి, అక్టోబర్ 1,(లోకల్ గైడ్ న్యూస్ ) : భాగ్యనగర్ తండాకు చెందిన సీపీఐ నాయకులు గుగులోత్ చందా నాయక్ మృతి కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని సీపీఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంత్‌రావు, జిల్లా కార్యదర్శి దండి సురేష్ అన్నారు. గురువారం భాగ్యనగర్ తండాలో నిర్వహించిన చందా నాయక్ సంస్మరణ సభలో వారు పాల్గొని నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చందా నాయక్ నిబద్ధత, క్రమశిక్షణతో పార్టీ బలోపేతానికి కృషి చేసిన కార్యకర్త అని పేర్కొన్నారు. గ్రామ శాఖలో కీలక పాత్ర పోషిస్తూ ప్రజా సమస్యలపై పోరాటాల్లో చురుకుగా పాల్గొన్నారని తెలిపారు. ఆయన కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.చందా నాయక్ ఆశయాలను కొనసాగిస్తూ పీడిత, తాడిత ప్రజల సమస్యలపై పోరాటాలు, ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. వ్యక్తి భౌతికంగా దూరమైనా ఆయన ఆలోచనలు, ఆశయాలు ప్రజా ఉద్యమాల్లో కొనసాగుతాయని అన్నారు.సంస్మరణ సభలో సీపీఐ వైరా నియోజకవర్గ ఇన్‌చార్జి ఎర్రబాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి లతాదేవి, పోటు కళావతి, తాటి నిర్మల, చిన్నంశెట్టి భూషయ్య, పుచ్చకాయల శ్రీనివాస్, దళ్‌సింగ్, రాయల రామారావు, అమీర్‌జానీ, భాగ్యనగర్ తండా శాఖ కార్యదర్శి బావుసింగ్, కౌలియా హరిసింగ్, రవి తదితరులు పాల్గొన్నారు.

## పెద్దగోపతి 220/132 కేవీ సబ్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన టీజీఎన్‌పీడీసీఎల్ డైరెక్టర్ మధుసూదన్...



**కొణిజర్ల: అక్టోబర్ 1: లోకల్ గైడ్ :** టీజీఎన్‌పీడీసీఎల్ గౌరవనీయ డైరెక్టర్ మధుసూదన్ గురువారం పెద్దగోపతిలోని 220/132 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా 220 కేవీ పెద్దగోపతి సబ్‌స్టేషన్ పరిధిలోని విద్యుత్ సరఫరా తీరును ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిరంతరాయంగా, నాణ్యమైన విద్యుత్ సరఫరాను అందించాలని ఈ సందర్భంగా ఆయన అధికారులను, అక్కడి సిబ్బందిని ఆదేశించారు. సాంకేతిక సమస్యలు తలెత్తకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ ఆకస్మిక తనిఖీ కార్యక్రమంలో ఖమ్మం ఎస్‌ఈ () ఎస్ సి ఓ పి ఖమ్మం, వైరా డీఈ (డి ఈ ఓ పి వైరా,రమేష్, ట్రాన్స్‌కో ఏడీఈ (ఏడిఈ ట్రాన్స్కో), ట్రాన్స్‌కో ఏఈ (ఏఈ ట్రాన్స్కో, పెద్దగోపతి ఏఈ (ఏఈ పెద్దగోపతి) భరత్ మరియు విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛతా కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం కీలకం








**రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ):** పరిశుభ్రత పట్ల ప్రజల్లో అవగాహన ఎంతో అవసరమని రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ కిర్మయి అన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా "ఏక్ దిన్, ఏక్ గంట, ఏక్ సాత్" కార్యక్రమాన్ని గురువారం రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం గుమ్మనవెల్లి గ్రామ పంచాయతీలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీలత, జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్, సి ఈ ఓ కృష్ణారెడ్డితో పాటు జిల్లా, మండల స్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది, గ్రామస్థులతో కలిసి శ్రమదానం నిర్వహించి గ్రామంలోని పరిసరాలను శుభ్రపరిచారు. పరిశుభ్రత పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందించడంతో పాటు, స్వచ్ఛత కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించారు. ప్రజల్లో స్వచ్ఛతపై అవగాహన కల్పించేందుకు సెల్ఫీ పాయింట్ ఏర్పాటు చేయడంతో పాటు సిగ్నేచర్ క్యాంపెయిన్ నిర్వహించారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛత కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలనే సందేశాన్ని ప్రజలకు అందించారు. "ఏక్ పేడ్ మా కే నామ్" కార్యక్రమంలో భాగంగా గ్రామంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత కల్పించారు. మొక్కల సంరక్షణ బాధ్యతను ప్రజలు తీసుకోవాలని అధికారులు సూచించారు. అలాగే నాలుగు రకాల వ్యర్థాల ఏర్పాటుపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. వ్యర్థాలను మూలంలోనే వేరు చేసి సరైన విధంగా నిర్వహించడం ద్వారా గ్రామాలను పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దవచ్చని వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు చురుకుగా పాల్గొని స్వచ్ఛత కార్యక్రమాలకు తమ సహకారాన్ని అందించారు. పరిశుభ్రమైన, పచ్చదనం నిండిన, ఆరోగ్యకరమైన గ్రామాల నిర్మాణానికి ప్రజల భాగస్వామ్యం మరింత పెరగాలని అధికారులు పిలుపునిచ్చారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి

ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలి

-- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి







**రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ):** ఎస్ఐఆర్ ప్రక్రియను భారత ఎన్నికల సంఘం తాజా మార్గదర్శకాలకు అనుగుణంగా ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. గురువారం ఎస్ఐఆర్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సంబంధిత అధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సంబంధిత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఈఓ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఓటర్లను నోటీసులు స్వీకరించేందుకు లేదా అవసరమైన పత్రాలు సమర్పించేందుకు కార్యాలయాలకు పిలవరాదని స్పష్టం చేశారు. బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) ఓటర్ల ఇళ్లకు వెళ్లి నోటీసులు అందజేయడంతో పాటు, అవసరమైన పత్రాలను వారి ఇళ్ల వద్దే స్వీకరించాలని సూచించారు. సాధారణంగా ఓటర్లను విచారణ కోసం కార్యాలయాలకు పిలవకుండా చర్యలు తీసుకోవాలని, తప్పనిసరి పరిస్థితుల్లో విచారణ నిర్వహించాల్సి వస్తే ఆన్‌లైన్ విధానంలో నిర్వహించాలని ఆదేశించారు. కొత్త ఓటరు నమోదుకు ఫారం-6 సమర్పించే సమయంలో డిక్లరేషన్ తప్పనిసరిగా ఉండేలా చూడాలని సీఈఓ సూచించారు. ఈఆర్ఓ కార్యాలయాల నోటీసు బోర్డులపై ఫారం-6, ఫారం-7కు సంబంధించిన పెండింగ్ దరఖాస్తుల సంఖ్య, పరిష్కరించిన దరఖాస్తుల వివరాలను ప్రదర్శించాలని తెలిపారు. ఓటర్లకు జారీ చేయాల్సిన పెండింగ్ నోటీసులపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు. ఫారం-6, పెండింగ్ నోటీసులు, ఫారం-7, ఫారం-8కు సంబంధించిన వివరాలను అన్ని స్థాయిల్లోని రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఎప్పటికప్పుడు అందించాలని సూచించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదును కూడా భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా చేపట్టాలని సీఈఓ తెలిపారు. 2023 అక్టోబర్ 31వ తేదీ నాటికి నాటికి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి సంబంధిత గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గానికి చెందిన అర్హులైన వ్యక్తులు రానున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఓటరుగా నమోదు చేసుకోవచ్చని వివరించారు. గతంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటరుగా నమోదైన వారు కూడా ప్రస్తుత నమోదు ప్రక్రియలో మరోసారి తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటరు నమోదుకు సమర్పించే మార్కుల మెమో జిరాక్స్ ప్రతిని గెజిటెడ్ అధికారి ద్వారా ధృవీకరించి సమర్పించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి మాట్లాడుతూ, ఎస్ఐఆర్--2026 ప్రక్రియలో నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత గడువులో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నోటీసుల జారీ, విచారణ, దరఖాస్తుల పరిష్కారం తదితర ప్రతి దశను ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహిస్తున్నట్లు వివరించారు. బీఎల్ఓలు ఓటర్ల ఇళ్లకు వెళ్లి నోటీసులు అందజేయడంతో పాటు, అవసరమైన పత్రాలను వారి ఇళ్ల వద్దే స్వీకరించే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా రెవెన్యూ అధికారి శారదా దేవి, ఎన్నికల విభాగం అధికారి రవీంద్ర గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

## పేట రెడ్ క్రాస్ సొసైటీని ఆదర్శంగా తీర్చిదిద్దాలి

సేవా కార్యక్రమాల విస్తరణకు వార్షిక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి.

జిల్లా కలెక్టర్ ప్రియాంక.




నారాయణపేట అక్టోబర్ 1:నారాయణపేట జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ నూతనంగా ఎన్నికైన మేనేజింగ్ కమిటీ సభ్యులు ప్రజలకు మరింత విస్తృతంగా సేవలందిం చేలా కార్యాచరణ రూపొందించుకోనీ ఆదర్శంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ప్రెసిడెంట్ ప్రియాంక సూచించారు. గురువారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జరిగిన జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ మేనేజింగ్ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్ర మంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన చైర్మన్ హరినారా యణ బట్టాడ్, వైస్ చైర్మన్ మదన్మోహన్ రెడ్డి, ట్రెజరర్ అనిల్ కుమార్, ఎస్ఎంసీ సభ్యుడు సుదర్శన్ రెడ్డితో పాటు మేనేజింగ్ కమిటీ సభ్యులందరికీ అభినంద నలు తెలిపారు. మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, రెడ్ క్రాస్ సొసైటీ ప్యాట్రన్స్, సభ్యులు, విద్యార్థులకు కూడా శు భాకాంక్షలు తెలి యజేశారు.ప్రజలకు అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయం అందించ డంలో రెడ్ క్రాస్ సొసైటీ వంటి స్వచ్ఛంద సంస్థల పాత్ర ఎంతో కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. నారాయణపేట జిల్లాలో ఇటీవల చోటుచేసుకున్న ఒక అనుకోని ఘటన సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీని సంప్రదించగా, వెంటనే స్పందించి అవస రమైన సహాయాన్ని అందిం చిందని ఆమె గుర్తు చేశారు. ప్రభుత్వానికి నిర్దిష్ట విధానా లు, ప్రక్రియలు ఉన్నప్పటికీ, స్వచ్ఛంద సంస్థలు సమ యానుకూలంగా స్పందించ డం ద్వారా బాధితులకు భరోసా కల్పించగలవని అన్నారు.రాబోయే రోజుల్లో రెడ్ క్రాస్ సొసైటీ చేపట్టాల్సిన కార్యక్రమాలపై సమ గ్రంగా చర్చించి వార్షిక కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని నూతన కమిటీకి సూచించా రు. యువత, విద్యార్థులు, పిల్లలు, ఆరోగ్యం, రక్తదాన కార్యక్రమాలు తదితర రంగాల్లో విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ప్రభుత్వ పరంగా సాధ్యమైనంత సహకారం అందించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉంటుందని స్పష్టం చేశారు.రెడ్ క్రాస్ సొసైటీకి అవస రమైన భూమి, నిధులు తదితర అంశాలపై నూతన కమిటీతో చర్చించి, భవిష్య త్ కార్యాచరణను రూపొం దించేందుకు సహకరి స్తామని కలెక్టర్ తెలిపారు. సొసైటీ అభివృద్ధికి తన పరిధిలో చేయగలిగిన ప్రతి సహాయాన్ని అందిస్తానని పేర్కొన్నారు.

### రక్త బ్యాంకు ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి

జిల్లాలో రక్త బ్యాంకు కార్యకలాపాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని కలెక్టర్ ప్రియాంక అన్నారు. జీజీహెచ్‌తో సమన్వయం చేసుకుంటూ రక్త నిల్వ, రక్త సేకరణ, నిర్వహణ తదితర అంశాలపై సమగ్రంగా చర్చించాలని సూచించారు. ఒక సంవత్సరంలో ఎంత మొత్తంలో రక్తాన్ని సేకరించాలి, ఏఏ రోజుల్లో రక్తదాన శిబిరాలు నిర్వహించాలి, రక్త నిల్వ మరియు ఇతర అవసరాలను ఎలా నిర్వహించాలి అనే అంశాలపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. ఆసుపత్రి అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక రక్త బ్యాంకు ఏర్పాటు లేదా అందుబాటులో ఉన్న సదుపాయాలను మరింత సమర్థవంతంగా వినియోగించే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. అదేవిధంగా రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత్వాన్ని పెంచేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ కోరారు. మరింత మంది యువత, విద్యార్థులు, ప్రజలు సొసైటీలో సభ్యులుగా చేరి సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేలా అవగాహన కల్పించాలని అన్నారు. నూతనంగా ఎన్నికైన మేనేజింగ్ కమిటీ సభ్యులందరికీ మరోసారి అభినందనలు తెలిపిన జిల్లా కలెక్టర్, రాబోయే రోజుల్లో కమిటీతో సమావేశాలు నిర్వహించి కార్యాచరణపై చర్చిస్తామని తెలిపారు. అందరి సహకారంతో నారాయణపేట జిల్లా రెడ్ క్రాస్ సొసైటీని యువత, పిల్లలు, ఆరోగ్యం, రక్తదానం తదితర అన్ని రంగాల్లో చురుకుగా పనిచేసే సేవా సంస్థగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేతా సత్య యాదవ్, వైస్ చైర్ పర్సన్ మంజుల, సీనియర్ ప్యాట్రన్ కుంభం శివ కుమార్ రెడ్డి, జిల్లా కో ఆపరేటివ్/ ఎన్నికల అధికారి ప్రసాద్ రావు, సేవా భారతి సభ్యులు రాందేవ్ రెడ్డి,రెడ్ క్రాస్ సొసైటీ నూతన సభ్యులు, పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## కులాంతర వివాహం జంటలకు ప్రోత్సాహక బహుమతులను అందజేసిన గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

అర్హులైన జంటలు ప్రభుత్వ ప్రోత్సాహక పథకాలను సద్వినియోగం చేసుకోవాలి





**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) అక్టోబర్ 01 :** ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు కలెక్టర్ ఛాంబర్‌లో ఎస్సీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కులాంతర వివాహం చేసుకున్న జంటలకు ప్రభుత్వం మంజూరు చేసిన ప్రోత్సాహక మొత్తానికి సంబంధించిన గద్వాల నియోజకవర్గానికి చెందిన 8 మందికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ చేతుల మీదుగా ఒక్కొక్కరికి రూ. 2.50 లక్షల రూపాయలు చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.

జిల్లా కలెక్టర్ గారు మాట్లాడుతూ....

జిల్లాలో ప్రభుత్వం అమలు చేస్తున్న కులాంతర వివాహ ప్రోత్సాహక పథకం కింద గద్వాల నియోజకవర్గానికి చెందిన 8 మంది,అలంపూర్ నియోజకవర్గానికి చెందిన 5 మంది --- మొత్తం 13 కులాంతర వివాహ జంటలకు ప్రోత్సాహక బహుమతులు మంజూరు చేసినట్లు తెలిపారు.ఒక్కో జంటకు రూ. 2.50 లక్షల చొప్పున మొత్తం 13 మందికి రూ. 32.50 లక్షలు మంజూరు చేసినట్లు వివరించారు. మంజూరైన ప్రోత్సాహక మొత్తాన్ని ఎస్సీ అభివృద్ధి శాఖ ద్వారా సంబంధిత జంటల పేర్లపై ఫిక్స్‌డ్ డిపాజిట్ రూపంలో బాండ్లుగా అందజేసినట్లు కలెక్టర్ తెలిపారు. కులాంతర వివాహాల ద్వారా కుల,సామాజిక భేదాలను అధిగమించి సమానత్వ భావన పెంపొందుతుందని తెలిపారు.

గద్వాల ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ....

కులాంతర వివాహాలను ప్రోత్సహించడం ద్వారా సామాజిక సామరస్యం మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. అర్హులైన కులాంతర వివాహ జంటలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు వారి భవిష్యత్ జీవితానికి ఉపయోగపడేలా ఉంటాయని,అర్హత కలిగిన ప్రతి జంట ప్రభుత్వ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు ఎస్సీ సంక్షేమ శాఖ శాఖల అధికారులు, మాజీ ఎంపీపీ విజయ్, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు రాజశేఖర్, అధికారులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సర్కార్ దావాఖానాలో ఫోన్ ముచ్చట్లు

రోగుల ప్రాణాలతో చెలగాటం !




**వికారాబాద్ జిల్లా, లోకల్ గైడ్ బ్యూరో :** వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రుల్లో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లాలోని రోగుల బాధ్యతను పక్కనబెట్టి, డ్యూటీ సమయంలో స్మార్ట్‌ఫోన్లకే పరిమితమవుతున్న ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది తీరుపై జనం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అత్యవసర వైద్యం అందక రోగులు అల్లాడుతున్నా, కొంతమంది వైద్యులు, పారామెడికల్ సిబ్బంది గంటల తరబడి ఫోన్ ముచ్చట్లలో మునిగిపోతుండటం తీవ్ర కలకలం రేపుతోంది. రోగుల అవస్థలు -- పట్టించుకోని వైనం దూరప్రాంతాల నుంచి ఎన్నో ఆశలతో ప్రభుత్వ దావాఖానాకు వచ్చే పేద రోగులకు వైద్యుల నిర్లక్ష్యం శాపంగా మారుతోంది. ఐపీడీ , ఓపీడీ వార్డుల్లో ఓవైపు రోగులు నొప్పితో విలవిలలాడుతుంటే, మరోవైపు సిబ్బంది సోషల్ మీడియా రీల్స్, వ్యక్తిగత ఫోన్ కాల్స్‌లో బిజీగా ఉంటున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.పర్యవేక్షణ కరవు?ఆసుపత్రి సూపరింటెండెంట్, ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపించడంతోనే కిందిస్థాయి సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. అత్యవసర సమయాల్లో వైద్య సహాయం కోసం పిలిచినా స్పందించకపోవడంపై మండిపడుతున్నారు.కఠిన చర్యలకు డిమాండ్‌వైద్యరంగం లాంటి అత్యవసర సేవా విభాగంలో పనిచేస్తూ బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్న వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని రోగుల బంధువులు కోరుతున్నారు. డ్యూటీ వేళల్లో ఫోన్ వాడకంపై స్పష్టమైన మార్గదర్శకాలు అమలు చేయాలని, నిర్లక్ష్యం వహించే వారిపై సస్పెన్షన్ వేటు వేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. వికారాబాద్ గవర్నమెంట్ హాస్పిటల్ సూపర్డెంట్ సుభోత్ కుమార్ వివరణ కోరగా.... మీటింగ్ గురించి ఇద్దరు డాక్టర్లు మాట్లాడుతున్నారని అన్నారు.

## ఇబ్రహీంపట్నంలో అనుమానాస్పద స్థితిలో కౌలు రైతు మృతి



**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 1 (లోకల్ గైడ్ ) :** ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇబ్రహీంపట్నం భరత్ గార్డెన్ వెనుక గల వ్యవసాయ పొలంలో ఓ కౌలు రైతు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన అదటి కిరణ్ అనే వ్యక్తి భరత్ గార్డెన్ వెనుక ఉన్న వ్యవసాయ భూమిని కౌలుకు తీసుకొని సాగు చేస్తున్నాడు. గురువారం ఉదయం సుమారు 8:30 గంటల ప్రాంతంలో గేదెలను మేత కోసం పొలానికి తోలుకెళ్లాడు. మధ్యాహ్నం 12:00 గంటల సమయంలో అదే పొలంలో పనిచేస్తున్న పద్మమ్మ అనే మహిళ, కిరణ్ అచేతనంగా పడి ఉండటాన్ని గమనించి స్థానికులకు తెలిపింది. వారు వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.కుటుంబ సభ్యులు ఘటనా స్థలానికి చేరుకుని ఆర్ఎంపీ వైద్యుడిని పిలిపించగా, అప్పటికే కిరణ్ మృతి చెందినట్లు వైద్యుడు ధ్రువీకరించారు. మృతుడి నుదురు, కుడి కన్ను, గొంతు మరియు కుడి చేతిపై గాయాలు ఉండటంతో స్థానికంగా కలకలం రేగింది. కిరణ్‌కు గతంలో ఎలాంటి అనారోగ్య సమస్యలు గానీ, ఫిట్స్ వంటి లక్షణాలు గానీ లేవని బంధువులు పేర్కొన్నారు. సమాచారం అందుకున్న ఇబ్రహీంపట్నం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మరణానికి గల ఖచ్చితమైన కారణాలు పోస్టుమార్టం నివేదిక వచ్చిన తర్వాతే స్పష్టమవుతాయని పోలీసులు తెలిపారు.

## బహుజ న సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ ఎ ఎన్నిక



**లోకల్ గైడ్ అక్టోబర్ 1 కామారెడ్డి ప్రతినిధి :** కామారెడ్డిలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన ఎర్ర శివరాజ్ రాష్ట్ర అధ్యక్షులు కామారెడ్డి లో రాష్ట్ర కమిటీ నూతనంగా ఎన్నుకున్నారు కమిటీకి సైనికుల ప్రజల్లో చైతన్యం చేయాలని ప్రజలకు అందుబాటులో ఉండాలని కమిటీకి సూచించారు అనంతరం రాష్ట్ర కమిటీ ఎన్నుకున్నారు ఉపాధ్యక్షులు బందెల సంతోష్ ప్రధాన కార్యదర్శి కుష్కర్ గంటి రమేష్ రాష్ట్ర సలహాదారులు గురజాల గంగారాం అదేవిధంగా కామారెడ్డి జిల్లా కమిటీ ఎన్నుకున్నారు జిల్లా అధ్యక్షులు వై ప్రదీప్ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ చిన్న లింగం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ శివప్రసాద్ గౌరవ అధ్యక్షులు పి రాజేశ్వర్


Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.local-guidenews.com,contact:8977761499\\\